Pubilshed from Ananthapuramu
PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 Vol.No : 03 | సంచిక : 40 Issue No : 40 | మంగళవారం Tuesday | మార్చి 24, 2026 24 MARCH 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## కెన్యాలో వర్షాలు వరదల వల్ల
# 80 మందికిపైగా మృతి

నైరోబి : కెన్యాలో వర్షం బీభత్సం సృష్టించింది. వర్షాలు వరదల వల్ల 81 మంది మృతి చెందారని కెన్యా నేషనల్ పోలీస్ సర్వీస్ (ఎన్‌పిఎస్) ఆదివారం వెల్లడించింది. ఈ వర్షాలకు అత్యధికంగా దేశ రాజధాని నైరోబి తీవ్ర ప్రభావితమైంది. నైరోబిలో అత్యధిక ప్రాణ నష్టం జరిగింది. ఈ వర్షాలకు నైరోబిలో 37 మంది చనిపోయారు. ఇక తూర్పు ప్రాంతంలో 21, తీర ప్రాంతంలో 5, న్యాంజా ప్రాంతంలో 7, రిఫ్ట్ వ్యాలీలో 8, కెన్యాలోని మధ్య ప్రాంతంలో 3 మరణాలు సంభవించాయని ఎన్‌పిఎస్ ప్రకటన పేర్కొంది. కాగా, వరదల వల్ల పలు ప్రాంతాల్లో రోడ్లు, మార్కెట్లు, రహదారులు, నీరు, విద్యుత్ మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. 2,690 కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాబోయే 48 గంటల్లో కూడా నైరోబి, కెన్యా మధ్య, తూర్పు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కెన్యా వాతావరణ శాఖ (కెఎండి) హెచ్చరించింది.

## చంద్రబాబు అనే నేను చెబుతన్నా..
## దేశంలో పరిశ్రమలకు
# ఏపీనే బెస్ట్ ప్లేస్



- స్టీల్ ప్లాంట్‌కు ఫౌండేషన్ కాదు... స్టీల్ సిటీకి శంకుస్థాపన చేసుకున్నాం
- దేశ ఉక్కు అవసరాలు తీర్చేలా ఏపీ అభివృద్ధి సాధిస్తోంది
- ఉత్తరాంధ్రకు ఊపు తెచ్చే ప్రాజెక్ట్...రాష్ట్రాన్ని ప్రగతి బాట పట్టించే ప్రాజెక్ట్
- రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడి... 1లక్షకుపైగా ఉద్యోగాలు
- రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు
- AM-NS ఇండియా ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు




ప్రజాభూమి ప్రతినిధి,అనకాపల్లి/పాయకరావుపేట: అనకాపల్లిలో జరిగిన శంకుస్థాపన స్టీల్ ప్లాంట్‌కు మాత్రమే కాదని... స్టీల్ సిటీ నిర్మాణం కోసమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఏపీకి రావడం చాలా మంచి పరిణామమని.. అనకాపల్లి, ఉత్తరాంధ్ర ప్రాంతంతో పాటు రాష్ట్రం ప్రగతి వైపు పరుగులు పెట్టడానికి ఈ స్టీల్ ప్లాంట్ ఉపకరిస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. చంద్రబాబు నాయుడు అనే నేను చెబుతున్నా... పరిశ్రమలకు ఏపీనే బెస్ట్ ప్లేస్ అంటూ సీఎం ప్రకటించారు. సోమవారం అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నక్కపల్లిలో ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ ఇండియా ప్లాంట్‌కు శంకుస్థాపన ఘనంగా జరిగింది. కేంద్రమంత్రి హెచ్‌డి కుమార స్వామి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ ప్లాంట్ సంస్థకు చెందిన ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి శంకుపస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."20 నెలల్లోనే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ పరిశ్రమ ఏర్పాటును శంకుస్థాపన చేసుకున్నాం. ఈ భారీ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షమంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. ఈ ప్రాజెక్టు రావడానికి కృషి చేసిన ఆదిత్య మిట్టల్, మంత్రి నారా లోకేష్‌ను అభినందిస్తున్నా. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం భూమిని ఇచ్చిన రైతులందరికీ ధన్యవాదాలు.

2 పేజీలో..

## హైదరాబాద్‌ను మూడు ప్రత్యేక జోన్లుగా
# విభజిస్తున్నాం

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ : పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీకి అనుగుణంగా హైదరాబాద్ నగరాన్ని అద్భుత నగరంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. శాసనమండలిలో అభివృద్ధిపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, భవిష్యత్ అవసరాల దృష్ట్యా నగరాన్ని మూడు ప్రత్యేక జోన్లుగా విభజిస్తున్నట్లు వెల్లడించారు.

క్యూర్, ప్యూర్, రేర్ విభాగాలుగా ఈ ప్రణాళిక సాగనుంది. నగరంలోని కాలుష్యాన్ని తగ్గించేందుకు ఓఆర్ఆర్ లోపల ఉన్న పరిశ్రమలన్నింటినీ వెలుపలికి తరలిస్తామని ఆయన స్పష్టం చేశారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించడమే లక్ష్యంగా అండర్‌పాస్‌లు, సర్ఫేస్ రోడ్లు మరియు భారీ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు సీఎం తెలిపారు. ముఖ్యంగా శామీర్‌పేట, మేడ్చల్ వైపు వెళ్లే ప్రయాణికుల కోసం ప్రత్యేక కారిడార్లు నిర్మిస్తామని, దీని కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థలతో మాట్లాడి భూసేకరణ చేస్తున్నామని పేర్కొన్నారు.

2 పేజీలో..

## ఇరాన్‌పై అమెరికా- ఇజ్రాయిల్ దాడులను
# ఖండించని మోడీ

**జైరాం రమేశ్**



న్యూఢిల్లీ : నేడు పార్లమెంటులో పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని మోడీ లోక్‌సభలో మాట్లాడారు. మోడీ సభలో యుద్ధ ప్రభావం దీర్ఘకాలికంగా ఉంటుందని, ఇది కోవిడ్ సంక్షోభం లాంటిదని, అందరూ మరోసారి ఈ సంక్షోభాన్ని ఐక్యంగా ఎదుర్కోవాలని అన్నారు. మోడీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ స్పందించారు. ప్రధాని లోక్‌సభలోఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ దాడులను ఖండించలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. స్వీయ గొప్పలు చెప్పుకోవడంలో, నాటకీయ డైలాగ్‌లు చెప్పడంలో మోడీ మాస్టర్ క్లాస్ అని అభివర్ణించారు.ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

కాగా, 'లోక్‌సభలో ఈరోజు ప్రధాని తన స్వభావానికి విరుద్ధంగా చాలా క్లుప్తంగా ప్రసగించారు. ఆ ప్రసంగం స్వీయగొప్పలు, పిరికితనం, పక్షపాతపూరిత వాదోపవాదాలకు నిదర్శనం. ఇరాన్‌పై అమెరికా -- ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న వైమానిక దాడులను ఖండిస్తూ ఒక్క మాట కూడా పలకలేదు అని జైరాం రమేశ్ ఎక్స్ పోస్టులో తీవ్రంగా విమర్శించారు. గల్ఫ్ దేశాలపై, హార్ముజ్ జలసంధిపై ఇరాన్ దాడి ఆమోదయోగ్యం కాదు. కానీ పాలనపార్టు, రాజ్య పతనం అనే

- మిగతా 2లో..



## ఎల్పీజీ నుంచి పీఎన్జీకి మారేలా
# యాక్షన్ ప్లాన్

- శ్రీకాకుళం-కాకినాడ పైప్ లైన్ పునరుద్ధరణకు చర్యలు
- ఈ నెల 26వ తేదీ కల్లా పంట నష్టంపై నివేదిక ఇవ్వండి
- ఏఐ ఇంటిగ్రేషన్‌తో మెరుగైన ప్రజా సేవలకు ఆస్కారం
- ఆర్టీజీఎస్ సమీక్షలో అధికారులతో సీఎం చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ప్రస్తుతం ఎల్పీజీ గ్యాస్ సరఫరా సమస్యను ఎదుర్కోవడానికి ప్రత్యామ్నాయ ఇంధనాల వైపు మళ్లడమే సరైన పరిష్కారమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దీనికి పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ), విద్యుత్ పరికరాల వినియోగం పెరిగేలా చూడాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో ప్రతీ ఇంటికీ పీఎన్జీ కనెక్షన్లు ఇచ్చేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. ఎల్పీజీ సరఫరా, అకాల వర్షాలతో తలెత్తిన పంట నష్టంపై సోమవారం క్యాంపు కార్యాలయంలో అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

2 పేజీలో..

## ఏపీపై నమ్మకం ఉంచినందుకు
# ధన్యవాదాలు..

**ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనలో పవన్**



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలో ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంస్థ ఏర్పాటు చేయనున్న భారీ ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన జరిగింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద రాజయ్యపేటలో జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్రానికి భారీ పెట్టుబడులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో, లక్ష మందికి ఉపాధి కల్పించే ఈ ప్రాజెక్టును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంయుక్త భాగస్వామ్యంతో దేశంలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది.

2 పేజీలో..



## నారా లోకేశ్ తండ్రికి తగ్గ తనయుడు
# అనిపించుకున్నారు

**కేంద్రమంత్రి కుమారస్వామి**

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టానికి తెరలేచింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం వద్ద ప్రపంచ ప్రఖ్యాత ఉక్కు దిగ్గజం ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ (ఏఎంఎన్ఎస్) ఏర్పాటు చేయనున్న భారీ సమీకృత ఉక్కు కర్మాగారానికి సోమవారం ఘనంగా శంకుస్థాపన జరిగింది.

2 పేజీలో..

## క్యూనెట్ కేసులో
# 32 మంది అరెస్టు..

**ఎక్కువమంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే: సజ్జనార్**

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ : క్యూనెట్ సంస్థ మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట కోట్లాది రూపాయల మోసానికి పాల్పడింది. ఈ కేసులో సీసీఎస్ పోలీసులు 32 మంది నిందితులను అరెస్టు చేశారు. క్యూనెట్ కేసుకు సంబంధించి హైదరాబాద్ సీపీ సజ్జనార్ మీడియాతో మాట్లాడుతూ, మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట క్యూనెట్ మోసం చేస్తోందని, మూడు రాష్ట్రాల్లో సోదాలు నిర్వహించామని ఆయన తెలిపారు. అరెస్టైన 32 మందిలో 11 మంది మహిళలు ఉన్నట్లు వెల్లడించారు. అరెస్టై నిందితుల నుంచి భారీగా ఒప్పంద పత్రాలు, లాప్‌టాప్‌లు, వస్తువులు స్వాధీనం చేసుకున్నామని అన్నారు.

- మిగతా 2లో..



ప్రజాభూమి
మంగళవారం, మార్చి 24, 2026


# సంపాదకీయం

## నీటి గండం!



మానవాళి మనుగడకు నీరే ప్రాణాధారం. జల భద్రతతోనే భవిత సురక్షితం. నీరు లేకుండా జీవం లేదు. నీటి లభ్యత వున్న నదీ పరివాహక ప్రాంతాలు, తీరప్రాంతాల్లోనే ప్రాచీన నాగరికతలు, ఆధునిక సమాజాలు అభివృద్ధి చెందాయి. ఇది మానవ ఆవాసాల స్థిరత్వానికి మూలాధారం. 'నీటి పేరు వింటేనే నిలువునా తడిసిపోతాం/ నీరంటేనే జలజలలాడిపోతాం/ నీటితనంతో ప్రాణులం/ నిత్యజీవన తేజో విరాజితులమౌతాం' అంటారు డాక్టర్ ఎన్.గోపి 'జలగీతం' దీర్ఘకవితలో. నీరు వున్నా...శుద్ధంగా లేకపోతే జీవితం లేదు. అత్యంత విలువైన ప్రకృతి వనరులలో నీరు ఒకటి. అత్యంత అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వాడే వనరులలో ప్రధానమైనదీ నీరే. 'జలమే జీవం' అని పెద్దలు చెప్పిన మాట... ఇప్పుడో హెచ్చరిక. జనాభా పెరుగుదల కారణంగా నీటి లభ్యత లేని ప్రాంతాల్లో సమాజం తీవ్రమైన నీటి ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ఇది సామాజిక, ఆర్థిక అభివృద్ధిని ప్రభావితం చేస్తున్నది. ప్రపంచంలో నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పురుడు పోసుకున్నాక నీటి ఆవశ్యకతపై చర్చ మొదలైంది. భవిష్యత్తరాలకు సురక్షిత నీటిని అందించాలన్న లక్ష్యం మొలకెత్తింది. నీటిని సంరక్షించుకోకపోతే, భవిష్యత్ అంధకారమౌతుందని, జీవకోటి మనుగడ ప్రశ్నార్థకమౌతుందని భయాందోళనలు అలముకున్నాయి. భవిష్యత్‌లో ఎదురయ్యే నీటి సంక్షోభాలను అధిగమించేందుకు, ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ప్రతి యేటా మార్చి 22న 'ప్రపంచ జల దినోత్సవం' నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది 'నీరు-జెండర్' అనే థీమ్‌ను ఐరాస రూపొందించింది. 'నీరు ప్రవహించే చోట, సమానత్వం పెరుగుతుంది' అనే నినాదంతో నీటి చైతన్యం పెంపొందించే ప్రయత్నం చేస్తోంది. ఈ సందర్భంగా... సమస్యకు మూలమెక్కడీ కారకులెవరు? లబ్ధి పొందుతున్నదెవరు? బాధితులెవరు? అన్న సత్యాన్ని విస్మరించకూడదు. ఐరాస అంచనా ప్రకారం... నేటికీ ప్రపంచ వ్యాప్తంగా 200 కోట్ల మందికి పైగా ప్రజలకు రక్షిత తాగునీరు అందుబాటులో లేదు. ఈ సంఖ్య వెనుక అత్యంత బాధితులుగా వుండేది మహిళలే. ఐరాస, డబ్లుహెచ్ఓ, యునెస్కో, యూఎన్ ఉమెన్, భారత జలశక్తి మంత్రిత్వ శాఖ గణాంకాల సహితంగా నమోదైన వాస్తవం ఇది. ప్రపంచవ్యాప్తంగా మహిళలు, బాలికలు ప్రతిరోజూ నీటి సేకరణకు 25 కోట్ల గంటలు వెచ్చిస్తున్నారు. ఇది పురుషులు, బాలుర కంటే మూడురెట్లు ఎక్కువ. ప్రతిరోజూ 20కోట్ల మంది భారతీయులు సుదూరాలు నడిచివెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు. వీరిలో అత్యధికులు మహిళలు, బాలికలే. ఐదేళ్లలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ కొళాయి ద్వారా రక్షిత మంచినీరు అందిస్తామని 2019లో ఆర్భాటంగా 'జల్ జీవన్ మిషన్' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం 2024 నాటికి పూర్తికావాల్సి వుండగా, చాలా రాష్ట్రాల్లో అసలు అమలుకే నోచుకోలేదు. దీంతో ఈ పథకం కాలపరిమితిని 2028 వరకూ పొడిగించడంతో పాటు, కేటాయింపులను కూడా రూ.8.69 లక్షల కోట్లకు పెంచుతూ ఇటీవల ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే వేసవి మొదలు కావడంతో దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో తాగునీటి కొరత తీవ్రమైంది. 2030 నాటికి దేశంలోని 21 ప్రధాన నగరాల్లో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటే ప్రమాదం వుందని గణాంకాలు చెబుతున్నాయి. పర్యావరణ విధ్వంసం కూడా దీనికి ప్రధాన కారణం. జల నాణ్యత సూచీలో 122 దేశాలలో భారత్ 120వ స్థానంలో వుంది. మనం భూగర్భ జలాలను, నీటి వనరులను కోల్పోవడమే కాదు, ఉన్న నీటిని కూడా విషపూరితం చేస్తున్నామని అనేక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. స్వచ్ఛమైన నీరు అందించడం ప్రభుత్వాల బాధ్యత. ప్రజల ప్రాథమిక హక్కులను కూడా కాపాడలేని పరిస్థితిలో ప్రభుత్వాలున్నాయి. దేశంలో ఏటా 3.77 కోట్ల మంది కలుషిత నీటి వల్ల వ్యాధుల బారిన పడుతున్నారు. డయేరియా వంటి వ్యాధులతో ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ ఏడాది మొదట్లోనే ఇండోర్‌లో కలుషిత నీటితో 15 మంది మరణించిన సంగతి తెలిసిందే. లక్ష్యాలు గొప్ప వుంటే సరిపోదు, వాటి అమలు కూడా అంతే గొప్పగా వుండాలి. కాగితాలపై కనిపించే ప్రణాళికలు ఆచరణలో అమలుకు నోచుకోవాలి. పారదర్శకత లేని వ్యవస్థలో ప్రజా ప్రయోజనం కనిపించదనేది నిజమని ఎప్పటికప్పుడు రుజువౌతూనే వుంది. 'చిన్న ఝరం గిరులు దూకి జీవనదిగ మారినట్లు/ ...చుక్క ఎదిగి ఎదిగి పూర్ణ సుధాంశునిగ మారినట్లు/ ...సరసి మహాతపమొనర్చి సంద్రంగా మారినట్లు' అంటారు సినారె. ఇదేవిధంగా, జల్ జీవన్ మిషన్ సహా ప్రభుత్వ నీటి పథకాలన్నిటినీ చిత్తశుద్ధితో అమలు చేస్తే, బొట్టు బొట్టు భద్రం చేస్తే.. ప్రజలు నీటి గండం నుంచి గట్టెక్కుతారు.

# చంద్రబాబు అనే నేను చెబుతున్నా...
# దేశంలో పరిశ్రమలకు ఏపీనే బెస్ట్ ప్లేస్

రెండు దశల్లో నిర్మితమయ్యే ఈ ఉక్కు పరిశ్రమ ద్వారా 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి అవుతుంది. రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ సంస్థకు జాతీయ స్థాయిలోనే కాదు... ప్రపంచ వ్యాప్తంగా చాలా మంచి పేరుంది. ఇలాంటి సంస్థ ఏపీకి రావడం చాలా మంచి పరిణామం. అందుకే చెబుతున్నాను... ఇవాళ జరిగిన శంకుస్థాపన స్టీల్ ప్లాంట్ కోసం మాత్రమే కాదు... స్టీల్ సిటీకి జరిగిన శంకుస్థాపన. ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో పాటు రూ.11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్టు కూడా నిర్మాణం జరుగుతుంది. 2028 నాటికి ప్లాంట్‌లో మొదటి దశ ఉత్పత్తి చేసేలా కార్యాచరణ రూపొందించారు. 2030 జూన్ నాటికి మొదటి బ్లాస్టర్ ఫర్నేస్, డిసెంబరు నాటికి రెండో బ్లాస్ట్ ఫర్నేస్ నిర్మాణం పూర్తి చేస్తారు. అలాగే జాతీయ రహదారిని అనుసంధానిస్తూ 4 లేన్ల రహదారి కూడా పూర్తి అవుతుంది. పరిశ్రమకు ముడి ఇనుము సరఫరా కోసం పైప్ లైన్ కూడా వేయబోతున్నారు. ఈ ప్లాంట్ కోసం పైప్ లైన్ వేయాలని ప్రధానిని కోరితే వెంటనే అంగీకరించారు. ఉక్కు ఉత్పత్తి ఒక్కటే కాదు ఆర్థిక లావాదేవీలతో విద్య, వైద్యం, ఉద్యోగాలతో ఈ ప్రాంత రూపు రేఖలు మారతాయి" అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**అనుమతులు వేగంగా ఇస్తాం... అదే వేగంతో అభివృద్ధి చేయండి**

"ఈ పరిశ్రమకు ఇంత వేగంగా భూసేకరణ, అనుమతులను ఒక్క ఏపీలోనే ఇచ్చాం. చంద్రబాబు అను నేను చెబుతున్నాను... దేశంలో పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన ప్రాంతం ఆంధ్రప్రదేశ్. పారిశ్రామిక అనుకూల ప్రభుత్వం, రాష్ట్రం ఉంది. నిపుణులు, మానవ వనరులు ఏపీకి మాత్రమే సొంతం. టూరిజం నుంచి డేటా సెంటర్ వరకూ, ఫుడ్ ప్రాసెసింగ్ నుంచి తయారీ రంగం వరకూ అన్నింటికీ ఏపీలో మెండైన అవకాశాలు ఉన్నాయి. కొత్త ఆలోచనలతో వచ్చి అవకాశాలను అందిపుచ్చుకోవాలి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ అనే నినాదాన్ని విజయవంతం చేస్తాం. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోంది. 15 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి రావటం దేశంలో ఇదే తొలిసారి. బీపీసీఎల్ సహా పెద్ద పెద్ద పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయి. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలల్లోనే రాష్ట్రానికి 20.35 లక్షల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. విశాఖ ఎకనామిక్ రీజియన్ నాలెడ్జి ఎకానమీ, పోర్టులు, స్టీల్, డేటా సెంటర్లు, ఐటీ సెంటర్లు ఇలా కీలకమైన కేంద్రంగా విశాఖ మారుతోంది. టీసీఎస్, కాగ్నిజెంట్, రిలయన్స్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు పెట్టుబడి పెడుతున్నాయి. రేర్ ఎర్త్ మినరల్ హబ్‌గా ఉత్తరాంధ్ర మారుతుంది. పరిశ్రమలకు అవసరమైన నీటిని పోలవరం ద్వారా అందిస్తాం. కొత్తగా పోర్టులు, ఎయిర్ పోర్టులు వస్తున్నాయి. ఉత్తరాంధ్రలో మూలపేట పోర్టు, జూలైలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభిస్తాం. ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ ప్రాజెక్టుగా భావించి వేగంగా నిర్మాణం పూర్తి చేసుకునేందుకు సహకారం ఇస్తాం. ఈ పరిశ్రమ నిర్మాణంలో రైతులు తమ భూములను త్యాగం చేశారు. వారికి సహకారం అందించాలి. ఉక్కు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి, సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్‌ను ఏర్పాటు చేస్తున్నందుకు ధన్యవాదాలు. మొదటిగా అనకాపల్లి జిల్లా యువతకు ఈ పరిశ్రమలో ఉద్యోగాలు కల్పించాలి. ఆవిష్కరణల కోసం మెటలర్జీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తున్నందుకు అభినందనలు" అని ముఖ్యమంత్రి అన్నారు.

**అభివృద్ధి చేస్తామని చెప్పాం... చేసి చూపిస్తున్నాం**

"ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లే ఈ ప్రాజెక్టు సాకారమైంది. రాష్ట్రంపై ప్రధాని చూపిస్తున్న అభిమానానికి ఈ వేదిక పైనుంచి మరోసారి కృతజ్ఞతలు చెబుతున్నా. ప్రధాని మోదీ చెప్పిన జప్త్రఅజూ ్శీ రాష్ట్రఅజూ తయారీ విధానానికి ఏపీ తిరుగులేని వేదిక. ప్రధాని మోదీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలతో నేడు ఈ పరిశ్రమ రాష్ట్రానికి వచ్చింది. డబుల్ ఇంజన్ సర్కార్ విజయం ఇది. రాష్ట్రాన్ని పునర్ నిర్మాణం చేస్తామని... నేను, పవన్ కళ్యాణ్ చెప్పాం. అభివృద్ధి-సంక్షేమం-సుపరిపాలన చేసి చూపిస్తున్నాం. ఏ పని తలపెట్టినా సంపూర్ణ మద్దతు ఇస్తున్న పవన్ కళ్యాణ్‌ను అభినందిస్తున్నా. మంత్రి లోకేష్ పరిశ్రమలు తెచ్చేందుకు కృషి చేస్తున్నారు."అని సీఎం చెప్పారు.

**నైపుణ్యాభివృద్ధి, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఒప్పందం**

యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పన, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వంతో రెండు వేర్వేరు ఒప్పందాలను ఆర్సెలార్ మిట్టల్- నిప్పన్ స్టీల్ సంస్థ చేసుకున్నాయి. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా స్థానిక యువతకు నైపుణ్యాలు కల్పించేలా ఒక ఒప్పందం, ఆధునిక ఉత్పత్తి సామర్థ్యాలపై సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుకు మరో ఒప్పందం కుదుర్చుకున్నాయి. అత్యాధునిక మెటలర్జికల్ ఇనిస్టిట్యూట్ ద్వారా యువతకు మెరుగైన నైపుణ్యం, తయారీ సామర్థ్యాలను కల్పిస్తామని ఆర్సెలార్ మిట్టల్ - నిప్పన్ స్టీల్ ఇండియా చైర్మన్ ఆదిత్య మిట్టల్ ప్రకటించారు.

**ఎక్స్ పీరియన్స్ జోన్ సందర్శన**

శంకుస్థాపన కార్యక్రమానికి ముందు అదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎక్స్ పీరియన్స్ జోన్‌ను ముఖ్యమంత్రి సందర్శించారు. సీఎంతోపాటు కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాస వర్మ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎక్స్ పీరియన్స్ జోన్ ను సందర్శించారు. ాావీ-చీా ఇండియా ప్లాంట్ కు సంబంధించిన వివరాలు, ఉక్కు రంగంలో ాావీ-చీా ఇండియా సంస్థ ప్రగతి వంటి అంశాలపై ప్రదర్శించిన వీడియోలను తిలకించారు. దశల వారీగా ఏర్పాటు చేయబోయే స్టీల్ ప్లాంట్ మినియేచర్ ను సీఎం, కేంద్ర మంత్రులు, డిప్యూటీ సీఎం, మంత్రులు తిలకించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, టీజీ భరత్, అచ్చెన్నాయుడు, గుమ్మిడి సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ సీఎం రమేష్, అనకాపల్లి జిల్లా ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఆర్సెలార్ మిట్టర్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఆర్సెలార్ మిట్టల్ సీఈఓ ఆదిత్య మిట్టల్, నిప్పన్ స్టీల్ ప్రతినిధులు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్పీజీ నుంచి పీఎన్జీకి మారేలా యాక్షన్ ప్లాన్




ప్రస్తుతం రాష్ట్రంలో పీఎన్జీ విస్తరణ కోసం 2.34 లక్షల కనెక్షన్లు అందుబాటులో ఉన్నప్పటికీ 60 వేల మంది వినియోగదారులు మాత్రమే కనెక్షన్లు పొందారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అయితే దీనిని 100 శాతం వినియోగించుకునేలా చూడటంతో పాటు, జిల్లాకు కనీసం 10 వేలకు తగ్గకుండా నూతన కనెక్షన్లు ఇవ్వాలంటూ సీఎం లక్ష్యాన్ని నిర్దేశించారు. శ్రీకాకుళం - కాకినాడ పైప్ లైన్ పునరుద్ధరణపై కేంద్ర మంత్రికి లేఖ రాయాలని చెప్పారు. ఏపీ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్‌కు వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. వచ్చే కేబినెట్ సమావేశానికి 'నేచురల్ గ్యాస్ పాలసీ ఫర్ ప్రమోషన్ ఇన్ కమర్షియల్ సెక్టార్' విధానాన్ని తీసుకురావాలని చెప్పారు. గ్యాస్ సంక్షోభం విద్యుత్ రంగానికి ఒక అవకాశమని, ఇండక్షన్ స్టవ్‌లు, ఎలక్ట్రిక్ కుక్కర్లు వంటివి ప్రత్యామ్నాయ వనరుగా వినియోగించేలా చూడాలన్నారు. విద్యా సంస్థలకు, ఆస్పత్రులు, అంగన్వాడీలు, అన్న క్యాంటీన్లు, హోటళ్లకు ప్రాధాన్యతా క్రమంలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరిగేలా చూడాలన్నారు. మరోవైపు గత ఐదు రోజులుగా గృహావసరాల కోసం రోజుకు సగటున 1.80 లక్షల సిలిండర్లు పంపిణీ చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. మరో 14,444 మెట్రిక్ టన్నుల గ్యాస్ నిల్వలు ఉన్నాయని చెప్పారు. అటు అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో సంభవించిన పంట నష్టం ప్రాథమిక వివరాలపైనా ముఖ్యమంత్రి అధికారులతో చర్చించారు. ఈ నెల 26వ తేదీ కల్లా పంట నష్టం అంచనా వేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. వ్యవసాయంలో జీఎస్డీపీ 40 శాతం, ఉత్పాదన 71 శాతం పెరగడంతో పంటల నిర్వహణ, పంటల మార్పిడిపై దృష్టి పెట్టాలన్నారు.

**ఏఐ సాయంతో తిరుమలలో పెరిగిన దర్శనాలు**

టెక్నాలజీ వినియోగించడంతో అన్నింటా మంచి ఫలితాలు వస్తున్నాయని... దీనికి తిరుమలలో పెరిగిన దర్శనాల సంఖ్యనే నిదర్శనమని అధికారులతో ముఖ్యమంత్రి అన్నారు. ఏఐ సాయంతో తిరుమలలో క్యూలైన్లు, భక్తుల రద్దీ... నిర్వహణ వల్ల నిరీక్షణ సమయం తగ్గిందని, దీంతో 20 శాతం వరకు భక్తులు అదనంగా దర్శనాలు చేసుకునే అవకాశం లభించిందన్నారు. ఇప్పుడు కొండపై ప్రసాదం బావుంది, దర్శనం బావుంది, శ్రీవారి సేవకులు, భక్తుల్లో సంతృప్తి పెరిగిందని అన్నారు. అత్యాధునిక ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ద్వారా తిరుమల ప్రసాదాల్లో న్యూట్రిషనల్ విలువలు, పదార్థాల క్వాలిటీ చెక్ చేస్తున్నామని, దీంతో భవిష్యత్‌లో కల్తీకి ఆస్కారం ఉండదని సీఎం అన్నారు. ఇదే తరహాలో మిగిలిన శాఖలు మెరుగైన ప్రజా సేవలకు ఏఐ ఇంటిగ్రేషన్‌పై దృష్టి పెట్టాలన్నారు. ఐఓటీ పరికరాలు, సెన్సార్లు, సీసీ టీవీ లాంటి వివరాలతో త్వరితగతిన నిర్ణయాలు తీసుకుని క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. డ్రోన్ల వినియోగం ద్వారా సాగు వ్యయం తగ్గించి, ఉత్పత్తి పెరిగేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. పొరుగు రాష్ట్రాల్లో డ్రోన్ల వినియోగంపైనా అధ్యయనం జరపాలన్నారు. రాష్ట్రంలో బ్యాండ్ విడ్త్ పెంచేలా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ శాఖలు అవేర్, డేటా వినియోగం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించేలా చూడటం కీలకమన్నారు. ఈ సమావేశానికి మంత్రులు కొలుసు పార్థ సారథి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు.

## నారా లోకేశ్ తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నారు

ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సుమారు రూ.1.35 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో, దేశంలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుగా ఇది రూపుదిద్దుకోనుంది. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఆర్సెలర్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ నివాస్ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా చైర్మన్ ఆదిత్య మిట్టల్, పలువురు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

**చంద్రబాబు పాలన అద్వితీయం :** ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై ప్రశంసల వర్షం కురిపించారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపు, అపారమైన పరిపాలనా అనుభవం, పారిశ్రామిక అభివృద్ధి పట్ల ఆయనకున్న నిబద్ధత వల్లే ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యంత ప్రగతిశీల, పెట్టుబడులకు అనువైన రాష్ట్రంగా నిలిచింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో కలిసి వారి నాయకత్వం అద్వితీయంగా రాణిస్తోంది. తండ్రికి తగ్గ తనయుడిగా నారా లోకేశ్ కూడా నిరూపించుకుంటున్నారు.ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చడంలో లోకేశ్ కీలక పాత్ర పోషించారు" అని అన్నారు. ఈ భారీ ప్రాజెక్టు కోసం అనకాపల్లిని ఎంచుకోవడం రాష్ట్ర ప్రభుత్వ వ్యూహాత్మక దార్శనికతకు నిదర్శనమని కొనియాడారు.

**దేశ ప్రగతిలో భాగస్వామ్యం :**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో భారత్ పారిశ్రామిక పునరుజ్జీవనంలో కొత్త శకంలోకి ప్రవేశించిందని కుమారస్వామి పేర్కొన్నారు. "ప్రధాని మోదీ రూపకల్పన చేసిన 'వికసిత్ భారత్ 2047', 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాల్లో భాగంగా దేశీయ ఉత్పాదన గణనీయంగా పెరగాలి. జాతీయ ఉక్కు వినియోగ విధానాన్ని అనుసరించి దేశవ్యాప్తంగా ఉక్కు ఉత్పాదనను పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ పరిశ్రమ ఏపీకి రావడంతో ఈ ప్రాంతంలో స్టీల్ ఎకోసిస్టమ్ సాకారమైంది" అని వివరించారు. ఈ ప్రాజెక్టు ఉక్కు ఉత్పాదనకు, ఎంఎస్ఎంఈలకు, ఉద్యోగ కల్పనకు ఒక చోదక శక్తిగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**విశాఖ ఉక్కుపై స్పష్టమైన హామీ :** ఇదే వేదికపై నుంచి విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ (=×చీా) పునరుద్ధరణపై కేంద్ర మంత్రి కుమారస్వామి స్పష్టమైన హామీ ఇచ్చారు. "వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను స్థిరీకరించి, గాడిలో పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.11,440 కోట్లకు పైగా ఆర్థిక సహాయాన్ని అందించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ఆర్ఐఎన్ఎల్‌ను బలోపేతం చేయడానికి, ఉక్కు రంగంలో దాని పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి కేంద్రం కట్టుబడి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమష్టి కృషితో ఆ సంస్థను తిరిగి వృద్ధి పథంలో నిలుపుతాం" అని ఆయన స్పష్టం చేశారు.

**లక్ష మందికి ఉపాధి.. ప్రాంతీయ అభివృద్ధి :** ఈ ప్రాజెక్టును 5,400 ఎకరాల విస్తీర్ణంలో రెండు దశల్లో అభివృద్ధి చేయనున్నారు. పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే 17.8 మిలియన్ టన్నుల వార్షిక ఉత్పాదక సామర్థ్యంతో పనిచేస్తుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా. ఈ ప్రాజెక్టుకు అనుబంధంగా రూ.11,000 కోట్లకు పైగా పెట్టుబడితో 50 మిలియన్ టన్నుల సామర్థ్యంతో క్యాప్టివ్ పోర్టును కూడా నిర్మించనున్నారు. ఇది మరో 6,000 మందికి ఉపాధి కల్పిస్తుంది. ఈ ప్లాంట్ స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా, అనుబంధ పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలను బలోపేతం చేసి ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందని కుమారస్వామి విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసి ఉత్పాదన ప్రారంభించాలని ఆకాంక్షిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

## ఇరాన్‌పై అమెరికా- ఇజ్రాయిల్ దాడులను ఖండించని మోడీ

లక్ష్యంతో ఇరాన్‌పై నిరంతరాయంగా బాంబుల వర్షం కురిపించడం కూడా అంతే ఆమోదయోగ్యం కాదు. యుద్ధం సమయంలో భారతదేశ ఆర్థికవృద్ధి పతనమైంది. అయినప్పటికీ భారతదేశ ఆర్థిక వృద్ధి రికార్డుపై ప్రధాని తన గొప్పలు చెప్పుకోడం కొనసాగిస్తూనే ఉన్నారు. కొన్ని రోజుల క్రితం ఆయన సొంత మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు.. మోడీ పదవీకాలంలో దేశ ఆర్థిక వృద్ధిని గణనీయంగా అతిగా అంచనా వేశామని, ఇది చాలా ప్రమాదమని బహిరంగంగా హెచ్చరించారు. ఇలాంటి అత్యంత విశ్వసనీయమైన, ఆందోళనకరమైన నివేదికపై దృష్టి సారించకపోతే.. దాన్ని మాయం చేయాలని ప్రధాని భావిస్తున్నట్లు కనిపిస్తోంది అని రమేశ్ ఆరోపించారు. కోవిడ్ సమయంలో మనం ఇలాంటి సవాళ్లను ఐక్యంగా ఎదుర్కొన్నాము. ఇప్పుడు మనమందరం ఐక్యంగా ఇలా సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి అన్న మోడీ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖలపై జైరాం రమేశ్ స్పందించారు. ప్రధాని కోవిడ్ మహమ్మారిని ప్రస్తావించడం ఆందోళన కలిగిస్తోంది. లక్షలాది వలస కార్మికులు చెప్పులు లేకుండా తమ ఇళ్లకు నడిచి వెళ్లడం, ఆక్సిజన్ కొరతతో వేలాది మంది మరణించడం, కోట్లాది మంది నిరుద్యోగులుగా మిగిలిపోవడం వంటివి అప్పట్లో సర్వసాధారణమైపోయిన తీవ్ర విషాద దృశ్యాలను దేశం మరచిపోలేదు.అయితే పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్రం మరింత సన్నద్ధతతో ఉంటుందని మాత్రమే మనం ఆశించగలంఅని జైరాం రమేశ్ ఎక్స్‌లో పోస్టు చేశారు.

## ఏపీపై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు..

దీని ద్వారా ఏటా 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి అవుతుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి లభించడం అనేది ఈ ప్రాంత యువతకు గొప్ప వరం. ఆంధ్రప్రదేశ్‌పై, మా ఎన్డీయే ప్రభుత్వంపై నమ్మకం ఉంచి ఇంత భారీ పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చినందుకు ఆర్సెలర్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా చైర్మన్ ఆదిత్య మిట్టల్, సీఈఓ దిలీప్ ఉమెన్‌లకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని అన్నారు.పర్యావరణ శాఖ మంత్రి హోదాలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. "ఆధునిక సాంకేతికతను ఉపయోగించి కర్బన ఉద్గారాలను (కార్బన్ ఫుట్‌ప్రింట్) పరిమితం చేసేలా ఈ ప్లాంట్‌ను నిర్మిస్తున్నారని తెలుసుకోవడం నాకు చాలా ఆనందంగా ఉంది. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్న సంస్థలను మేం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తాం" అని వివరించారు. ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని, అవసరమైన అన్ని సహకారాలు అందిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ, ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, హోం మంత్రి అనిత, ఇతర మంత్రులు, ఎంపీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌ను మూడు ప్రత్యేక జోన్లుగా విభజిస్తున్నాం



మెట్రో రైలు విస్తరణకు ఎల్ అండ్ టీ సంస్థ ముందుకు రాకపోవడంతో కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వమే రూ.15 వేల కోట్లు కేటాయించి మెట్రోను స్వాధీనం చేసుకుందని, త్వరలోనే మరో 76 కిలోమీటర్ల మేర మెట్రోను విస్తరిస్తామని భరోసా ఇచ్చారు.నగర సుందరీకరణలో భాగంగా మూసీ నది పునరుజ్జీవనంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, డ్రైనేజీ వ్యవస్థను ఆధునికీకరిస్తే మూసీ సుందరీకరణ వేగంగా పూర్తవుతుందని రేవంత్ రెడ్డి వివరించారు. అలాగే 30 వేల ఎకరాల్లో అత్యాధునిక 'ఫ్యూచర్ సిటీ'ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావులేదని, గతంలో గుజరాత్ అభివృద్ధి కోసం అన్ని పార్టీలు ఎలాగైతే కలిశాయో, హైదరాబాద్ అభివృద్ధి కోసం కూడా ప్రతిపక్షాలు కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.



## క్యూనెట్ కేసులో 32 మంది అరెస్టు..

హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు ముప్పై బృందాలుగా విడిపోయి ఆపరేషన్ నిర్వహించినట్లు వెల్లడించారు. క్యూనెట్ నిర్వాహకులు 1998 నుంచి వివిధ రకాల పేర్లతో మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. హైదరాబాద్ నగరంలో 22 మంది బాధితులు తెలిపిన వివరాల మేరకు కేసులు నమోదు చేశామని అన్నారు.క్యూనెట్ కీలక ఆధారాల కోసం 30 టీమ్‌లతో ఈ కేసును ఛేదించినట్లు తెలిపారు. సిద్దిపేటకు చెందిన హరికృష్ణ రూ.5 లక్షల మేర మోసపోయారని, ఆయన ఫిర్యాదుతో ఈ సంస్థ కార్యకలాపాలపై దృష్టి సారించినట్లు వెల్లడించారు. వెల్‌నెస్ ప్రొడక్ట్స్, బిస్కట్లు, హెల్త్ ఫుడ్స్ పేరిట ప్రజల్లోకి వెళుతూ మోసం చేస్తున్నట్లు గుర్తించామని అన్నారు. ఇష్టపూర్వకంగానే సంస్థలో చేరుతున్నట్లు ముందుగానే బాండ్‌పేపర్‌పై రాయించుకుని క్యూనెట్‌లోకి తీసుకుంటున్నారని తెలిపారు.అరెస్టైన వారిలో ఎక్కువమంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఉన్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు నమోదైన 4 కేసుల్లో 11 మంది బాధితులకు దాదాపు రూ.75 లక్షల నష్టం జరిగినట్లు గుర్తించామని అన్నారు. మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నామని తెలిపారు. ఇలాంటి పథకాల్లో చేరడం, చేర్పించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఇంకా బాధితులు ఉంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. నెల రోజులుగా క్యూనెట్ సంస్థపై దర్యాప్తు చేసి, పూర్తిస్థాయిలో ఆధారాలు సేకరించి నిందితులను అరెస్టు చేసినట్లు సజ్జనార్ వెల్లడించారు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని అన్నారు.



## సజావుగా పదో తరగతి పరీక్షలు

**- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

జిల్లాలో పదో తరగతి పరీక్షలు సజావుగా జరుగుతున్నాయి. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమన్వయ శాఖల అధి కా రులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం నగరంలోని బోయపాటి శివరామ కృష్ణయ్య మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్, కర్నాటి రాంమోహనరావు మునిసిపల్ హైస్కూల్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. వేసవి నేపథ్యంలో చేసిన తాగునీటి ఏర్పాట్లు, నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, వైద్య శిబిరం వంటి సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండ కూడదని అధికారులు, సిబ్బందికి స్పష్టం చేశారు. మొత్తం 27,360 మంది విద్యార్థులకు 149 పరీక్షా కేంద్రాలను ఏర్పా టుచేసి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చూస్తు న్నట్లు తెలిపారు.

ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యార్థులు సజావుగా పరీక్షలు రాసేందుకు సౌకర్యాలు కల్పించామన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పటిష్ట బందోబస్తును కూడా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్ చూపించి ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం పొందేలా చూస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి పరీక్షలను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని కలెక్టర్ లక్ష్మీశ చెప్పారు.



# ప్రతి అర్జీకీ నాణ్యమైన పరిష్కారం చూపాలి

- నిర్దిష్ట గడువులోపు సమస్య పరిష్కారానికి కృషిచేయాలి
- జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 112 అర్జీలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చే ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని.. అర్జీదారులు సంతృప్తి చెందేలా నిర్దిష్ట గడువులోగా సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ.. జేసీ ఇలక్కియ, అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 112 అర్జీలు వచ్చాయి. వీటిలో రెవెన్యూకు 31, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు 24, పోలీసు శాఖకు 14, పంచాయతీరాజ్‌కు 9 అర్జీలు వచ్చాయి. విద్యుత్ 4, ఆరోగ్యం 4, విభిన్న ప్రతిభావంతుల శాఖ 3, ఇరిగేషన్‌కు 3 అర్జీలు వచ్చాయి. ఇదేవిధంగా డీఆర్‌డీఏ, విద్య, దేవా దాయ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖలకు రెండు చొప్పున అర్జీలు వచ్చాయి. వ్యవసాయం, పశు సంవర్ధక, జెడ్పీ సీఈవో, పౌరసరఫరాలు, సహకార, అడవులు, గృహనిర్మాణం, కార్మికశాఖ, మార్క్‌ఫెడ్, మార్కె టింగ్, రహదారులు-భవనాలు, గ్రామీణ నీటి సరఫరాకు ఒక్కో అర్జీ వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్ కు అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. ఈ కార్యక్రమం ద్వారా ప్రజా సమ స్యలు సత్వరం పరిష్కారం కావాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి అధికారులతో నిరంతర సమన్వ యంతో అర్జీల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. సమస్యల పరిష్కారంలో పారదర్శకత, బాధ్యతాయుత విధానం పాటించాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం. లక్ష్మీనరసిహం, పీజీఆర్ఎస్ కోఆర్డినేటర్ జ్యోతి, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ముందస్తు జాగ్రత్తలే వడదెబ్బ నుంచి రక్షణ

- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బ (హీట్ స్ట్రోక్) బారిన పడకుండా ప్రజలు తప్పనిసరిగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. ఈ జాగ్రత్తలే మనకు వడదెబ్బ నుంచి రక్షణగా నిలుస్తాయని పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి వడదెబ్బ నివారణకు సంబంధించిన జాగ్రత్తలతో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే కార్మికులు వడదెబ్బకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. మధ్యాహ్నం వేళల్లో అవసరమైతే తప్ప బయటకు వెళ్లకుండా ఉండాలని, బయటకు వెళ్లినప్పుడు తలపై రక్షణ కోసం టోపీ లేదా గొడుగు వంటివి ఉపయోగించాలని సూచించారు. అదేవిధంగా తగినంతగా నీరు, ఓఆర్ఎస్ ద్రావణం, కొబ్బరి నీరు వంటి ద్రవాలు తరచుగా తీసుకోవాలని.. వదులుగా ఉండే లేతరంగు కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రజా ప్రదేశాల్లో ఈ పోస్టర్లను ప్రదర్శించి విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు. గ్రామ స్థాయిలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఎం.సుహాసిని, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాలలో మెరుగైన పారిశుధ్యం నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**




మచిలీపట్నం ప్రజాభూమి

జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో పరిశుభ్రత, పారిశుధ్యం పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో విద్య, స్త్రీ శిశు సంక్షేమం, గ్రామీణ నీటి సరఫరా విభాగం, డ్వామా, గిరిజన, సాంఘిక, వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఏపీ రెసిడెన్షియల్, జిల్లా పంచాయతీ తదితర శాఖల అధికారులతో ప్రభుత్వ వసతి గృహాల్లో పారిశుధ్య నిర్వ హణపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించాలని చెప్పారు. విద్యార్థులు ఆరోగ్యకరమైన వాతావరణంలో చదువుకునేలా, వారి బాగోగుల కోసం, క్షేత్రస్థా యిలో సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో పరిశుభ్రత, నీటి సంరక్షణ కోసం ఇంకుడు గుంతల ఏర్పా టును ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, ఉపాధి హామీ పథకం ద్వారా నూరు శాతం అన్నిచోట్ల ఏర్పా టు చేయాలని చెప్పారు. ఇంకుడు గుంతల ఏర్పాటు వల్ల వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపజేసి, భూగర్భ జలాలను పెంచడంలో సహాయపడుతుందని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. అదేవిధంగా తడి చెత్త వ్యర్థాలను సేంద్రియ ఎరువుగా మార్చేందుకు కంపోస్ట్ పిట్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో డిఆర్ఓ కే చంద్రశేఖరరావు, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు షేక్ షాహిద్ బాబు, ఫణి ధూర్జటి, డ్వామా, ఐసిడిఎస్ పీడీలు ఎన్ శివ ప్రసాద్ యాదవ్, ఎంఎన్ రాణి, డిపిఓ జె అరుణ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ బాలాజీని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన కూటమి నాయకులు



మచిలీపట్నం ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి

ఆంధ్రాబ్యాంక్ వ్యవస్థాపకుడు, స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చొరవ తీసుకుని మచిలీపట్నం నగర పాలక సంస్థకు ప్రత్యేక అధికారిగా చార్జి తీసుకున్న వెంటనే అనుమతులు ఇచ్చినందున సోమవారం జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్,పి. వి. ఫణి కుమార్, బ్రాహ్మణ సంఘం నాయకులు, మోపర్తి సుబ్రహ్మణ్యం, దిట్టకవి వెంకటేశ్వరరావు, పి ఎస్ ఎస్ ఆర్ శర్మ, వడ్లమన్నాటి మారుతి దివాకర్ తదితరులు కలెక్టర్ డీకే బాలాజీ పట్టాభి స్మారక భవన నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసినందుకు జిల్లా కలెక్టర్ ను అభినందించి, ఘనంగా సత్కరించారు.గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూమెజార్టీ ప్రజల అభిప్రా యాల మేరకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చక్కటి నిర్ణయం తీసుకుని ప్రజలకు ఉపయోగపడే విధంగా పట్టాభి స్మారక భవనానికి అనుమతులు ఇవ్వడం పట్ల జిల్లాలోని ప్రజలందరూ హర్షం వ్యక్తం చేసి, కలెక్టర్ డీకే బాలాజీని, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్, సిహెచ్ వివిఎస్ బాపిరాజును అభినందిస్తున్నారన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరిల సారధ్యంలో కూటమి ప్రభుత్వం పట్టాభి స్మారక భవనాన్ని నిర్మించి, ఆ భవనం ద్వారా వివిధ రకాల నైపుణ్య శిక్షణలు ఇచ్చే విధంగా ఏర్పాటు చేసి, ఆ భవనం పేద ప్రజలకు అండగా ఉండే విధంగా తీర్చిదిద్దడమే మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి, కూటమి నేతల చిరకాల వాంఛ అన్నారు.

# మచిలీపట్నం జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు.. హై అలర్ట్




**న్యాయమూర్తి గోపికి మెయిల్ ద్వారా బెదిరింపు సందేశం**
**కోర్టు ప్రాంగణాన్ని ఖాళీ చేయించిన పోలీసులు**
**రంగంలోకి డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్..**
**విస్తృతంగా తనిఖీలు**

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోని జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు రావడం సోమవారం తీవ్ర కలకలం రేపింది. గుర్తుతెలియని వ్యక్తులు జిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీ గోపి గారికి ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపు సందేశం పంపారు. కోర్టు ప్రాంగ ణంలో బాంబులు ఉన్నాయని, అందరూ బయటకు వెళ్లిపోవాలంటూ ఆ సందేశంలో హెచ్చరించినట్లు సమాచారం.



**వెంటనే రంగంలోకి పోలీస్ యంత్రాంగం:** న్యాయమూర్తి ఫిర్యాదుతో తక్షణమే స్పందించిన జిల్లా పోలీస్ యంత్రాంగం కోర్టును తమ ఆధీనంలోకి తీసుకుంది. కోర్టు లోపల ఉన్న న్యాయ మూ ర్తులు, సిబ్బంది, న్యాయవాదులు మరియు కక్షిదారులను వెంటనే బయటకు రావాలని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. దీంతో అందరూ ప్రాంగణం వెలుపలకు పరుగులు తీయడంతో అక్కడ యుద్ధ వాతావరణం నెలకొంది.



**అణువణువూ తనిఖీ:** సమాచారం అందుకున్న వెంటనే బాంబు స్క్వాడ్ మరియు డాగ్ స్క్వాడ్ సిబ్బంది కోర్టుకు చేరుకున్నారు. కోర్టు గదులు, పరిపాలనా విభాగాలు, పార్కింగ్ స్థలాలు మరియు పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తు న్నారు. ఎక్కడా ఎటువంటి అనుమానాస్పద వస్తువులు దొరకకుండా ప్రతి మూలనూ పోలీసులు జల్లెడ పడుతున్నారు. భయాందోళనలో కక్షిదారులు, న్యాయవాదులుసాధారణంగా సోమవారం కోర్టు కార్యకలాపాలతో రద్దీగా ఉండే సమయంలో ఈ బెదిరింపు రావడం అందరినీ భయాందోళనకు గురిచేసింది. కక్షిదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కోర్టు వెలుపల వేచి చూస్తున్నారు. ఈ మెయిల్ ఎక్కడి నుండి వచ్చింది? ఎవరు పంపారు? అనే కోణంలో సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో



మచిలీపట్నం ప్రజా భూమి జిల్లా బ్యూరో

సోమవారం నిర్వహించిన పదవ తరగతి గణిత పరీక్షా కేంద్రాలను కృష్ణా జిల్లా విద్యాశాఖ అధికారి యు. వి. సుబ్బారావు ఆకస్మిక తనిఖీ చేశారు.ఆయన బంటుమిల్లి మండలం జడ్పీహె చ్ఎస్ ఆర్తమూరు, సిపిఎంహై స్కూల్, చిలకలపూడి (మచిలీపట్నం), సెయింట్ జాన్స్ హై స్కూల్, మచిలీపట్నం, నిర్మల హై స్కూల్, మచిలీపట్నం, కేకేఆర్ గౌతమ్ హై స్కూల్, మచిలీపట్నం, హైని హైస్కూల్, మచిలీపట్నం పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.అదేవిధంగా నిర్మలా హై స్కూల్, మచిలీపట్నం లో నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్ పరీక్షా కేంద్రాన్ని కూడా పరిశీలించారు. మొత్తం 7 ఎస్ ఎస్ సి పరీక్షా కేంద్రాలను సందర్శించిన అనంతరం పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేసి అవసరమైన సూచనలు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్తమూరు లో డ్యూటీలో ఉన్న ఏఎన్ఎం అక్కడ కల్పించిన వైద్య సదుపాయాలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా డిఈఓ మీడియాతో మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని తెలిపారు.



**బీసీల డిమాండ్లు నెరవేర్చకుంటే**

# ఆమరణ నిరాహార దీక్ష

**BCY పార్టీ హెచ్చరిక**
**కృష్ణా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ**
**మార్చి 31లోగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్**




మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

వెనుకబడిన తరగతుల (బీసీల) హక్కుల సాధన కోసం మరియు వారి సర్వతోముఖాభివృద్ధి కోసం భారత చైతన్య యువజన పార్టీ (BCY పార్టీ) పోరాటాన్ని ఉధృతం చేసింది. సోమవారం (నేడు) మచిలీపట్నంలోని కలెక్టరేట్‌లో కృష్ణా జిల్లా కలెక్టర్‌కు పార్టీ ప్రతినిధులు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లవుతున్నా బీసీలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఇంకా వెనుకబడే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల నిర్వహించిన 'బీసీ సింహ గర్జన' సభలో బీసీల అభ్యున్నతి కోసం తీసుకున్న 5 కీలక డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.

**ప్రధాన డిమాండ్లు ఇవే:**

**బీసీ రక్షణ చట్టం:** బీసీలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు తక్షణమే ప్రత్యేక రక్షణ చట్టాన్ని అమలు చేయాలి.అమరావతిలో రాష్ట్ర రాజధాని అమరావతి ప్రాంతంలో బీసీల సామాజిక అవసరాల కోసం 1000 ఎకరాల భూమిని కేటాయించాలి.

**సమగ్ర కుల గణన:** రాష్ట్రవ్యాప్తంగా శాస్త్రీయ పద్ధతిలో బీసీ కుల గణనను వెంటనే చేపట్టాలి.

**44 శాతం రిజర్వేషన్లు:** విద్యా, ఉద్యోగ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు వారి జనాభా ప్రాతిపదికన 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలి.

**కార్పొరేషన్లకు నిధులు:** నిధులు లేక నిర్వీర్యమైన బీసీ కార్పొరేషన్లకు వెంటనే నిధులు విడుదల చేసి, పెండింగ్ పథకాలను అమలు చేయాలి.

**ఏప్రిల్ 11 నుండి ఆమరణ దీక్ష:** ఈ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించడానికి మార్చి 31 వరకు గడువు ఇస్తున్నట్లు పార్టీ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఒకవేళ ప్రభుత్వం మొండివైఖరి ప్రదర్శిస్తే, పార్టీ అధినేత శ్రీ బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 11 నుండి శాంతియుత మార్గంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు హెచ్చరించారు. బీసీల ఆకాంక్షలను గుర్తించి ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోబిసివై పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షులు కోన నాగార్జున, అవనిగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు బొల్లా ఫణి బాబు, రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు అనగాని రాంప్రసాద్, గుడివాడ నియోజకవర్గం యూత్ కన్వీనర్ బోయిన బిక్షం యాదవ్, కృష్ణాజిల్లా యూత్ కో కన్వీనర్ దన్నే రవిశంకర్ యాదవ్,గుడివాడ సెట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కూచిపూడి వాసుదేవరావు గారు తదితరులు పాల్గొన్నారు.

# యనమలకుదురు శివాలయంలో ఇంటి దొంగలు

విజయవాడ సెంట్రల్ ప్రజాభూమి ప్రతినిధి

పక్కా ప్లాన్‌తో హుండీకి కన్నమేసిన EO భవాని అండ్ బ్యాచ్ హుండీ తాళాలకు డూప్లికేట్ తాళాల తయారు చేసి, రెండేళ్లలో రూ.10 లక్షల విలువైన కానుకలు చోరీ సీసీ కెమెరాలు ఆఫ్ చేసి కానుకలను మాయం చేసిన వైనం ఈ వ్యవహారంలో ప్రధాన పూజారి సాగర్, సహాయకులు పూర్ణ, రోశయ్యలను అరెస్టు చేసిన పోలీసులు ఈవో భవానిపై శాఖాపరమైన చర్యలకు ఉపక్రమించిన దేవాదాయ శాఖ గతంలో పనిచేసిన గంగాధర్ అక్రమాలపైనా విచారణ చేపట్టారు.

# విస్తరణ పనుల్లో 'విచక్షణ' కరువు

**తాళ్లపాలెం-కానూరు రోడ్డులో రాళ్లమయమైన రస్తా.. ప్రయాణికుల ఆవేదన**




**నరకప్రాయంగా మంగినపూడి, కానూరు రోడ్లుకంకర తేలిన రహదారులు.. పంచర్లతో వాహన దారుల అవస్థలు**
**నిబంధనలు గాలికొదిలేసిన కాంట్రాక్టర్**
**మచిలీపట్నం రూరల్‌లో అస్తవ్యస్తంగా రోడ్డు పనులు**
**నీళ్లు చల్లడం మర్చిపోయారా? దుమ్ము, రాళ్లతో ప్రయాణికుల నరకయాతన.**
**అధికారులారా.. వెంటనే స్పందించండి!**

ప్రజాభూమి, మచిలీపట్నం రూరల్:

కృష్ణా జిల్లా మచిలీపట్నం రూరల్ పరిధిలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన మంగినపూడి బీచ్ రోడ్డుతో పాటు, తాళ్లపాలెం - కానూరు మెయిన్ రోడ్డుపై ప్రయాణం ఇప్పుడు ప్రాణసంకటంగా మారింది. ప్రస్తుతం ఈ మార్గాల్లో జరుగుతున్న రోడ్డు విస్తరణ, ప్యాచ్ వర్క్ పనులు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నాయి.నిబంధనలు తుంగలో తొక్కిన కాంట్రాక్టర్:రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రహదారిపై వేసిన కంకర్లు (రాళ్లు) ప్రయాణికుల పాలిట శాపంగా మారాయి. సాధారణంగా రోడ్డు పనులు చేసేటప్పుడు దుమ్ము లేవకుండా, రాళ్లు సరిగ్గా అణిగి ఉండేలా నిరంతరం నీటిని చల్లాల్సి ఉంటుంది అయితే, కాంట్రాక్టర్ కనీస మెయింటెనెన్స్ పాటించకపోవడంతో ఆ రాళ్లు చెల్లాచెదురుగా పడి ఉంటున్నాయి.

**పంచర్ల మోత.. ప్రయాణికుల ఆవేదన:** రోడ్డుపై పరిచిన పదునైన రాళ్లు టైర్లకు గుచ్చుకోవడంతో ద్విచక్ర వాహ నాలు, ఆటోలు వరుసగా పంచర్లు పడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ రాళ్లపై బండి నడపలేక ప్రయాణి కులు కింద పడి గాయపడుతున్నారు. అటు దుమ్ము ధూళితో శ్వాసకోశ ఇబ్బందులు, ఇటు వాహనాల మర మ్మతులతో ఆర్థిక భారంతో ప్రజలు అల్లాడిపోతున్నారు.



**అధికారులు స్పందించాలి:** వ్యాపార, పర్యాటక పరంగా కీలకమైన ఈ రోడ్ల విషయంలో అధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుని, ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా రోడ్లపై నీళ్లు చల్లించి, పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని కోరుతున్నారు.

## వ్యవసాయమే రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి బలమైన పునాది

-ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు.



ప్రజాభూమి ప్రతినిధి- బుట్టాయగూడెం

రాష్ట్రంలో వ్యవసాయంతో రైతన్నలు పండించే పంటలే రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి బలమైన పునాదులు అని రాష్ట్ర చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. మండలంలోని నూతిరామన్న పాలెంలో సోమవారం రైతన్నా! మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రతి ఎకరం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పునాది అన్నారు. రైతులు పండించే ప్రతి పంట ఈ రాష్ట్రానికి బలమని, అందుకే రైతు సంక్షేమం, రైతు గౌరవం, రైతు కుటుంబ భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు, ఏఎంసి డైరెక్టర్ జారం చాందిని, స్టేట్ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సున్నం. నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ పూనెం బోడయ్య, మడి సోమరాజు, మండల వ్యవసాయాధికారి పసుపులేటి బాలాజీ, వి ఏ ఏ లు ఎం.సురేష్, కె.పుష్ప లత, స్టాఫ్ డి.ప్రసన్న, ఎస్.శ్రావణి, ఎం పద్మ,, జి.బేబీ, రైతులు పూనెం పెద్ద వెంకటేశ్వరావు, కూరం పెంటయ్య, తామా దుర్గారావు, వెట్టి దుర్గారావు, కూరం వీరాస్వామి, కూరం చిన్న వీరాస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.


## స్వాతంత్ర సమరయోధుల 95 వ వర్ధంతి



ప్రజాభూమి ప్రతినిధి- బుట్టాయగూడెం

స్థానిక ఆదివాసి విజ్ఞాన కేంద్రం వద్ద స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల 95వ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించబడింది. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని వీర విప్లవ వీరుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయాలు యువతకు మార్గదర్శకమని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన దారిలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఫ్రాన్సిస్ మాట్లాడుతూ భగత్ సింగ్ ఆలోచనలు ఇప్పటికీ సమకాలీనమని, వాటిని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ గిరిజనుల హక్కుల కోసం పోరాటం కొనసాగించడమే నిజమైన నివాళి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, చంద్రు బుల్లమ్మ బన్నీ పండు. అన్నపూర్ణ. మడకపాటి అనూష. అన్యక రాజేష్ . తాటి ఈశ్వర్. నరేష్ మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ విగ్రహం రైలింగ్ మరమ్మత్తులకు అనుమతి కోరుతూ వినతిపత్రం



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద ఉన్న వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహం చుట్టూ ఉన్న రైలింగ్ దెబ్బతిన్న నేపథ్యంలో వాటిని మరమ్మత్తు చేయడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి మామిళ్ళపల్లి జయప్రకాష్ (జ్రీ)ఆధ్వర్యంలో సోమవారం నాడు ఏలూరు కలెక్టర్ కార్యాలయం లోని పీజీఆర్ ఎస్ విభాగంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.విగ్రహం చుట్టూ ఉన్న రైలింగ్ పాడై ఉండటంతో భద్రతా పరంగా సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, ప్రజలు, అభిమానులు సౌకర్యంగా నివాళులు అర్పించేందుకు వీలుగా తమ సొంత ఖర్చులతోనే మరమ్మత్తులు చేయాలని వారు తెలిపారు.ఈ పనులు చేపట్టేందుకు అవసరమైన అధికారిక అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో నగరానికి చెందిన పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చాట్రాయిలో అనుదీప్ మృతి ఘటన - ఎస్పీని కలిసిన కుటుంబ సభ్యులు



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

చాట్రాయి గ్రామానికి చెందిన 17 ఏళ్ల అంబటి అనుదీప్ అనుమానాస్పద మృతి ఘటనపై కుటుంబ సభ్యులు, నాయకులు ఏలూరు జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ ఘటనపై అనేక అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ, అనుదీప్ మృతి వెనుక ప్రేమ వ్యవహారం కారణమై ఉండొచ్చని అనుమానాలు ఉన్నాయని చెప్పారు.నిజాన్ని వెలికి తీసి హత్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై స్పందించిన జిల్లా ఎస్పీ ప్రతాప్ కిషోర్ ప్రత్యేక అధికారితో విచారణ జరిపించి నిజాన్ని బయటపెడతామని హామీ ఇచ్చారు. అలాగే సీసీటీవీ ఫుటేజ్ సహా అన్ని కోణాల్లో విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని తెలిపారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యత

## ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన, పారదర్శకమైన పద్ధతి పరిష్కరించాలని ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ అన్నారు. ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమములో ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, స్వయంగా బాధితుల నుండి అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రక్రియ అంతా పేపర్ లెస్ పద్ధతిలో పూర్తి పారదర్శకమైన ఆన్‌లైన్ విధానంలో కొనసాగించారు. అందిన ఫిర్యాదులలో అధికంగా భూ వివాదాలు, కుటుంబ కలహాలు,ఆర్థిక మోసాలకు సంబంధించినవి ఉన్నాయి. మొత్తం పిర్యాదులు 43 వీటిపై చట్ట ప్రకారం తక్షణమే విచారణ చేపట్టి, నివేదికలు సమర్పించాలని సంబంధిత పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ వీడియో కాన్ఫరెన్స్ ఆదేశాలు జారీ చేశారు.ప్రజలు తమ సమస్యల కోసం జిల్లా కార్యాల యం వరకు వచ్చి సమయం, డబ్బు వృథా చేసుకోకుండా ఈ క్రింది మార్గాలను ఉపయోగించుకోవాలని ఎస్పీ సూచించారు. స్థానిక కార్యాలయాలు సబ్-డివిజన్, లేదా సర్కిల్ కార్యా లయాల్లో నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. లేదా ఆన్‌లైన్ ఫిర్యాదులను వెబ్‌సైట్ ద్వారా నమోదు చేయవచ్చునని సూచించారు.ఫిర్యాదుల స్థితిగతులను తెలుసుకోవడానికి 1100 టోల్-ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయవచ్చు తెలియజేశారు. దూర ప్రాంతాల నుండి ఫిర్యాదుల కోసం పోలీస్ కార్యాలయానికి వచ్చిన సామాన్య ప్రజల సౌకర్యార్థం శ్రీ సత్యసాయి బాబా ట్రస్ట్ వారు ఉచిత భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి అడ్మిన్ ఎన్.సూర్యచంద్రరావు ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.

## పోలవరం రైట్ మెయిన్ కెనాల్ ద్వారా 365 రోజులు సాగునీరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు

దెందులూరు నియోజకవర్గ రైతులకు ఏడాది పొడవునా సాగునీరు అందించడమే తన లక్ష్యమని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. పోలవరం రైట్ మెయిన్ కెనాల్ ద్వారా పలు గ్రామాలకు సాగునీరు, త్రాగునీరు అందించేందుకు సుమారు రూ.280 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు.ఈ విషయంపై త్వరలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లతో చర్చించి ప్రాజెక్టును పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పెదవేగి మండలం లోని దెబ్బగూడెం, లక్ష్మీపురం, న్యాయంపల్లి, మొందూరు గ్రామాల్లో పోలవరం రైట్ మెయిన్ కెనాల్ పరిధిలో చేపట్టనున్న పనులను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నీటిపారుదల, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ ప్రాంతాల్లో బ్రిడ్జి నిర్మాణం మరియు ఇతర పనులు గతంలో ప్రారంభమైనప్పటికీ మధ్యలో నిలిచిపోయాయని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మళ్లీ వాటిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే ఈ వేసవిలోనే బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసి త్వరలో పూర్తిచేసి గ్రామానికి అంకితం చేస్తామని చెప్పారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు రైతులు పాల్గొన్నారు.

# పాలకొల్లు ఏరియా హాస్పిటల్‌లో మెరుగైన సేవలు అందిస్తున్నాం

## డాక్టర్ ఎర్రా మాధురి స్పష్టీకరణ

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు ఏరియా హాస్పిటల్‌లో గతం కంటే ఇప్పుడు పేషెంట్లకు మెరుగైన సేవలు అందిస్తున్నామని ఆ హాస్పిటల్ చీఫ్ సూపరిన్టెండెంట్ డాక్టర్ ఎర్రా మాధురి స్పష్టం చేశారు. సోమవారం డాక్టర్ మాధురి హాస్పిటల్ లోని అమిత్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రి నిమ్మల రామానాయుడు హాస్పిటల్ కు మంచి పేరు వచ్చే విధంగా సేవలందించాలని చెప్పిన ఆదేశాల మేరకు తనతో పాటు సిబ్బంది అందరూ కూడా మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. గతంలో 200 ఉండే ఔట్ పేషెంట్స్ ఇప్పుడు రోజుకు 350 మందికి పెరిగిందని, ఇన్ పేషెంట్స్ 20 నుంచి 50 మందికి పెరిగిందని, ఆరోగ్య శ్రీ కేసులు 60 నుంచి 120 కి పెరిగాయని, డయాలసిస్ పేషెంట్లు 78 మంది చికిత్స పొందుతున్నారని, రోజు 1000 నుంచి 1200 ల్యాబ్ టెస్టులు జరుగుతున్నాయని తెలిపారు. రూ. 35 లక్షలు విలువైన ల్యాబ్ పరికరాలు వచ్చాయని వీటిని కొత్త హాస్పిటల్ లో అమర్చిన తర్వాత బయటకు వెళ్లాల్సిన పని ఉండదు అని తెలిపారు. ఆర్తో ఈఎన్టి పేషంట్ల ఎక్విప్మెంట్ కోసం ఒక కోటి 13 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని డాక్టర్ మాధురి తెలిపారు. త్వరలోనే మరిన్ని పరీక్షలు కోసం కొత్త హాస్పిటల్ భవనంలో మంత్రి నిమ్మల నేతృత్వంలో పరీక్ష పరికరాలు అమర్చడం జరుగుతుందని తెలిపారు. 25 మంది డాక్టర్లు, 24 మంది స్టాఫ్ నర్స్, నలుగురు హెడ్ నర్సులు, నలుగురు సూపరింటెండెంట్ నర్సులు విధులు నిర్వహిస్తున్నారని డాక్టర్ మాధురి తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ జనార్దన్ బాబు, హాస్పటల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ చిన్నమిల్లి గణపతి తదితరులు పాల్గొన్నారు.

# యస్ డి పి లైఫ్ సేవర్స్ దాతల ద్వారా 30వేల నాలుగు వందలు ఆర్థిక సాయం

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



పాలకొల్లు యస్ డి పి-లైఫ్ సేవర్స్ బ్లడ్ ఫుడ్ సర్వీస్ గ్రూప్ వారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఈ రోజు యమ్. ఆదినారాయణ కుమారుడు చిన్నారి గీతక్ తల సేమియా బోన్ మీరో ఆపరేషన్ కొరకు 30,400/- అందించడం జరిగింది. యస్ డి పి లైఫ్ సేవర్స్ దాతల ద్వారా 30వేల నాలుగు వందలు ఆర్థిక సాయం. పాలకొల్లు యస్ డి పి-లైఫ్ సేవర్స్ బ్లడ్ ఫుడ్ సర్వీస్ గ్రూప్ వారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఈ రోజు యమ్. ఆదినారాయణ కుమారుడు చిన్నారి గీతక్ తల సేమియా బోన్ మీరో ఆపరేషన్ కొరకు 30,400/- అందించడం జరిగింది. ఎస్ డి పి -లైఫ్ సేవర్స్ బ్లడ్‌ఫుడ్ సర్వీస్ గ్రూప్ వ్యవస్థాపక అధ్యక్షులు తోట దుర్గ ప్రసాద్ గారు మాట్లాడుతూ తలసేమియా బోన్ మీరో ఆపరేషన్ కు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకుని దాతల సహకారంతో ఈరోజు డబ్బులు అందించడం జరిగింది ప్రోత్సాహులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మానవతావాది, పర్యావరణ అవార్డు గ్రహీత రాయపూడి భవానీ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ ఈరోజుల్లో యువకులు ఇటువంటి మంచి పనులు చేస్తున్న పాలకొల్లు యస్ డి పి-లైఫ్ సేవర్స్ బ్లడ్ ఫుడ్ సర్వీస్ గ్రూప్ సభ్యులందరినీ అభినందించారు. యస్ డి పి సభ్యులు అనంతపల్లి సతీష్,పోతురాజు కిషోర్,సుదీర్,కాయల జయసూర్య మొదలైనవారు పాల్గొన్నారుఎస్ డి పి -లైఫ్ సేవర్స్ బ్లడ్‌ఫుడ్ సర్వీస్ గ్రూప్ వ్యవస్థాపక అధ్యక్షులు తోట దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ తలసేమియా బోన్ మీరో ఆపరేషన్‌కు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకుని దాతల సహకారంతో ఈరోజు డబ్బులు అందించడం జరిగింది ప్రోత్సాహులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మానవతావాది, పర్యావరణ అవార్డు గ్రహీత రాయపూడి భవానీ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ ఈరోజుల్లో యువకులు ఇటువంటి మంచి పనులు చేస్తున్న పాలకొల్లు యస్ డి పి-లైఫ్ సేవర్స్ బ్లడ్‌ఫుడ్ సర్వీస్ గ్రూప్ సభ్యులందరినీ అభినందించారు. యస్ డి పి సభ్యులు అనంతపల్లి సతీష్,పోతురాజు కిషోర్,సుదీర్,కాయల జయసూర్య మొదలైనవారు పాల్గొన్నారు.

# గొప్ప సంఘసంస్కర్త... దొమ్మేటి వెంకటరెడ్డి

- ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం సముచితం
- మంత్రి నిమ్మల రామానాయుడు
- పాలకొల్లులో ఘనంగా జయంతి వేడుకలు.

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ సంఘ సంస్కర్త దొమ్మేటి వెంకటరెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం సముచిత గౌరవం ఇచ్చిందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం సరైన నిర్ణయమని పేర్కొన్నారు. పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ బొమ్మల సెంటర్లో వెంకటరెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఇతర నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిరుపేద మహిళలకు చీరలు, వృద్ధులకు దుప్పట్లు అందజేశారు. మంత్రి రామానాయుడు మాట్లాడుతూ స్వాతంత్ర్య సముపార్జన కోసం, భారతదేశాన్ని దాస్య శృంఖలాల నుండి విముక్తి చేయడానికి పోరాడిన మహనీయులలో దొమ్మేటి వెంకటరెడ్డి ఒకరని కొనియాడారు. అస్పృశ్యత నిర్మూలన, సమానత్వం కోసం మహాత్మా గాంధీ కంటే ముందే ఉద్యమించిన దూరదృష్టి కలిగిన నాయకుడని తెలిపారు. కోనసీమలోని బోడసకుర్రులో జన్మించిన వెంకటరెడ్డి బర్మాలో వ్యాపారాలు చేసి సంపన్నుడిగా ఎదిగినా, సమాజంలో ఉన్న అసమానతలను చూసి సేవా మార్గాన్ని ఎంచుకున్నారని వివరించారు. విద్యాభివృద్ధి కోసం 1905లోనే "శెట్టిబలిజ సంక్షేమ సంఘం" స్థాపించి, పాఠశాలలు, గ్రంథాలయాలు, రాత్రి పాఠశాలలు ప్రారంభించి వయోజన విద్యకు ప్రాధాన్యం ఇచ్చారని గుర్తుచేశారు.బ్రిటిష్ పాలనలో ఉన్న సమయంలో స్వాతంత్ర్య ఉద్యమానికి తన వంతు కృషి చేసి అరెస్టు కూడా ఎదుర్కొన్నారని మంత్రి తెలిపారు. సమాజ చైతన్యానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.గౌరవ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు దొమ్మేటి వెంకటరెడ్డి సేవలకు గుర్తింపునిస్తూ జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం హర్షణీయమని మంత్రి అన్నారు.సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్న తెలుగుదేశం పార్టీ, సమర్థులకు సరైన గౌరవం ఇవ్వడం తన సంప్రదాయమని తెలిపారు. బీసీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ శెట్టిబలిజ సామాజిక వర్గానికి దైవం వెంకటరెడ్డి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ్ సారథి, నాయకులు పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, పెచ్చేట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు,మామిడి శెట్టి పెద్దిరాజు, కడలి గోపాలరావు, కర్నేన గౌరు నాయుడు, రుద్రరాజు సత్యనారాయణ రాజు,అంగర చిన్నా,పీతల శ్రీనివాస్, చినిమిల్లి గణపతి, మీసాల రాము, ఇంటి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు కలెక్టరేట్ లో ప్రముఖ సంఘ సంస్కర్త దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు.

### దొమ్మేటి వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



ప్రముఖ సంఘ సంస్కర్త దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు సోమవారం ఏలూరు జిల్లా కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలను జిల్లా కలెక్ట ర్ కె. వెట్రిసెల్వి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా దొమ్మేటి వెంకటరెడ్డి చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ దొమ్మేటి వెంకటరెడ్డి గొప్ప సంఘ సంస్కర్త ని, స్వాతంత్ర్య సం గ్రామంలో జాతీయోద్ధరణకు కృషి చేశారన్నారు. ముఖ్యంగా సమాజంలో విద్య ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసి, ప్రజలను విద్యావంతులను చేసేందుకు ఎంతో కృషి చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారిక కార్యక్రమంగా నిర్వహించాలని ఆదేశించిందన్నారు.కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ, ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి భాస్కర్, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, సర్వే శాఖ ఏడి అన్సారీ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి ఆర్.వి. నాగరాణి, బిసి కార్పొరేషన్ ఈడి పుష్పలత, శెట్టిబలిజ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఇళ్ల వరప్రసాద్, ఉపాధ్యక్షులు ఇళ్ల శ్రీనివాస్, జుత్తిగ శ్రీనివాస్, పంపన వెంకటరమణ, వర్కింగ్ ప్రెసిడెంట్ వాసది శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు వనము నరసింహారావు, ట్రెజరర్ గుబ్బల దుర్గ రావు, సభ్యులు దంపబోయిన రఘు, బండి కైలాసపతి, ప్రభృతులు పాల్గొన్నారు.

## ది క్రౌన్ ఆఫ్ ఏలూరు 2026 జిల్లా, రాష్ట్ర స్థాయి అందాల పోటీలు

### నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన ఏపీఎస్ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



ది క్రౌన్ ఆఫ్ ఏలూరు 2026 రాష్ట్ర స్థాయి అందాల పోటీలు (ట్రేడీషనల్ ఫ్యాషన్ షోను) సోమ వారం ఏలూరులోని కొత్త బస్టాండ్ ప్రాంగణంలో ఉల్లాసభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ ఈవెంట్ కు స్పాన్సర్లుగా ఎస్.ఆర్.కే బైక్స్ వారు వ్యవహరిస్తున్నారు. ముఖ్య అతిథిగా ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు హాజరయ్యారు. తొలుత వారికి ఘన స్వాగతం లభించింది. అనంతరం 2026 ట్రేడీషనల్ ఫ్యాషన్ షో అందాల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ ఇప్పటివరకు ఎవరు కూడా ఇటువంటి కార్యక్రమాన్ని ఏలూరులో చేయలేదని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా ఆహ్లాద భరితమైన వాతావరణంలో నిర్వహిస్తున్న ఆర్గనైజర్ ఎండానా ప్రియా కి, డైరెక్టర్ సతీష్ అడ్డాల గారికి అభినందనలు తెలిపారు. ఈ ఫ్యాషన్ షో ద్వారా ప్రతిభావంతులైన యువతీ యువకులు పాల్గొని వారికి తమ టాలెంట్ను ప్రదర్శించుకునే మంచి వేదికను అందించడమే ఈ ట్రేడీషనల్ ఫ్యాషన్ షో వారి లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. నిర్వాహకులు ఎండానా ప్రియా, అడ్డాల సతీష్ మాట్లాడుతూ మా ఆహ్వానాన్ని మన్నించి ఈ ఈవెంట్ కు ముఖ్య అతిథిగా హాజరైన రెడ్డి అప్పల నాయుడు కి ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు. ఈ ఈవెంట్ ను విజయవంతం చేయడానికి మా టీం మొత్తం కృషి చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, కో డైరెక్టర్లు, క్రౌన్ ఆఫ్ ఏలూరు టీమ్ సభ్యులు, పలువురు విశిష్ట అతిథులు, నగర ప్రముఖులు, ప్రధాన స్పాన్సర్లు పాల్గొన్నారు.

# పశు సంరక్షణతో రైతు కుటుంబానికి ఆర్థిక బలం

- రైతు- పశుసంపద అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం
- రైతు సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి







ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

పశు సంరక్షణతోనే రైతుల కుటుంబాలకు ఆర్థిక బలం చేకూరుతుందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. వెల్ల గ్రామంలో మార్కెట్ కమిటీ ద్రాక్షారామ ద్వారా జరిగిన ఉచిత పశువైద్య శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అలాగే మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గం రైతు సంఘం అధ్యక్షుడు బలుసు శివప్రసాద్,వెల్ల గ్రామం ప్రెసిడెంట్, ఎంపీటీసీ, కూటమి పార్టీ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. రైతులకు ఉచితంగా మినరల్ మిక్చర్, డి వార్మింగ్, లివర్ టానిక్స్, ముఖ్య అతిథులు చేతుల మీదుగా పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ వెల్ల గ్రామానికి మార్కెట్ కమిటీ ద్వారా సమకూర్చే 15 వేల రూపాయల మందులు వెల్ల గ్రామానికి కేటాయించడం జరిగిందన్నారు. ఇక్కడ పశు సంపద ఎక్కువగా ఉన్నందువలన రైతులు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకొని, పాడి పరిశ్రమ అభివృద్ధి చేయడానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మార్కెట్ కమిటీ ద్వారా ఏర్పాటు చేసిన ఈ ఉచిత ఫెర్టిలిటీ అండ్ హెల్త్ క్యాంపు రైతులందరూ ఉపయోగించుకోవాలన్నారు. పశు ఆరోగ్య సమస్యలు ఈ క్యాంపు ద్వారా ఉపయోగించుకొని రైతులు అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ వెల్ల చాలా పెద్ద గ్రామం, అలాగే రైతులు కూడా ఇక్కడ ఎక్కువమంది ఉన్నారు కాబట్టి ఈ క్యాంపు ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు , సెక్రటరీ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి నేత వీర్రాజు చౌదరి తనయుడు శ్రీహరి చౌదరి జన్మదిన వేడుకలు!





ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నేత రాష్ట్ర నారా లోకేష్ యువజన ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు డా.చంద్రు వీర్రాజు చౌదరి తనయుడు చంద్రు శ్రీహరి చౌదరి పుట్టినరోజు రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈమేరకు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు ,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొట్లూరి సత్యవతి ,ఫౌండేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చంద్రు వీర్రాజు చౌదరిలు హాజరై తొలుత వీర్రాజు చౌదరి కేక్ కట్ చేసి స్థానిక వినాయక గుడి వద్ద శ్రీహరి చౌదరి పుట్టినరోజు పురస్కరించుకుని అభిషేకాలు చేయించారు. ఈసందర్భంగా అన్నా ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజీ ద్వారా పేదలకు టిఫిన్లు మధ్యాహ్నం భోజనం సాయంత్రం టిఫిన్లు ఏర్పాటు చేశారు. అదేవిధంగా పేదలకు చీరలు దుప్పట్లు ఐదు కేజీల రైస్ బస్తాలు పంపిణీ చేశారు. పలు చోట్ల ఫ్రూట్, రొట్టెలు పంపిణీ చేశారు.ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు మాట్లాడుతూ చంద్రు వీర్రాజు చౌదరి, భాగ్యలక్ష్మి దంపతుల కుమారుడు చంద్రు శ్రీహరి చౌదరికి రాష్ట్ర కమిటీ తరపున తన తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీహరి చౌదరి పుట్టినరోజు సందర్భంగా హంగు, ఆర్భాటాలకు పోకుండా ప్రతి పేదవారికి అండగా ఉండాలని, అదేవిధంగా రామచంద్రపురంలో చంద్రు వీర్రాజు అనేక సేవా కార్యక్రమాలతో గత ఐదు సంవత్సరాలు నుంచి పేదలకు అండగా ఉంటూ తెలుగుదేశం పార్టీని, నారా లోకేష్ యువజన ఫౌండేషన్ని ముందుకు తీసుకు వెళుతున్న తీరు అమోఘమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో కాలాడి వెంకటేష్ ,పేర్ల సత్తిబాబు, పేర్ల సంతోష్ కుమార్, ఫౌండేషన్ సభ్యులు వీర్రాజు చౌదరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సావిలి శివప్రసాద్ కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా పత్రాన్ని అందజేసిన టిడిపి అధ్యక్షుడు అశోక్

ప్రజాభూమిప్రతినిధి-వేలేరుపాడు

మండలంలోని రుద్రంకోట గ్రామానికి చెందిన సావిలి శివప్రసాద్ గత సంవత్సరం రహదారి ప్రమాదంలో మృతి చెందగా, అతని కుటుంబీకులకు సోమవారం టిడిపి కార్యకర్తల సంక్షేమ నిధి నుండి మంజూరైన ఐదు లక్షల ప్రమాద బీమా ధ్రువ పత్రాన్ని వారి తల్లిదండ్రులైన ప్రభాకర్, రమాదేవి దంపతులకు సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు అమరవరపి అశోక్ అందించారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులైన శివప్రసాద్ గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంగతి విధితమే పార్టీ సభ్యత్వం కలిగి ఉన్న శివప్రసాద్ విషయం జాతీయ కార్యాలయంలో తెలిపి మరణ ధ్రువీకరి పత్రాలు సమర్పించడం జరిగింది. దీనితో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి నుండి ప్రమాద బీమా నగదు, ఐదు లక్షల రూపాయలు నామిని అయిన శివప్రసాద్ తల్లి సావిలి రమాదేవి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని అధ్యక్షుడు అశోక్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కృషితో మంజూరైన ఇన్సూరెన్స్ క్లైమ్ లెటర్ ను తనకు పంపడం జరిగిందని . క్లెయిమ్ లెటర్ ను వారికి అందించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా శివప్రసాద్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి రుణపడి ఉంటామని, చంద్రబాబు నాయుడు కి లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు, సభ్యులు, కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.

# తెదేపా నియోజకవర్గ బీసీ విభాగం అధ్యక్షులు ముత్యాల సిద్ధార్థ మృతి తీరనిలోటు

- సిద్ధార్థ పార్థివ దేహంపై పుష్ప మాల వేసి నివాళులు అర్పించినఎమ్మెల్యే శిరీషాదేవి, ప్రముఖులు
- సిద్ధార్థ కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటాం



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ బీసీ విభాగం అధ్యక్షులు ముత్యాల సిద్ధార్థ అకాలమరణం పార్టీకి తీరని లోటని రంప చోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. వర రామ చంద్ర పురం మాజీ జడ్పీటీసీ సీనియర్ నాయకులు ముత్యాల రామారావు కుమారుడు నియోజకవర్గ బీసీ విభాగం అధ్యక్షులు ముత్యాల సిద్ధార్థ శనివారం మరణించారు. ఈ సందర్భంగా ఆమె ఆదివారం ఆయన భౌతిక కాయంపై మండల పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్ సౌజన్యంలో పుష్పమాల ఉంచి సంతాపం వ్యక్తం చేశారు. వారి కితాబిచ్చారు సభ్యులను ఓదార్చారు. కుటుంబ సభ్యులు, సన్నిహితులు దుఃఖాన్ని చూసిన ఆమె కన్నీరు పెట్టుకున్నారు. సిద్ధార్థ మృతి కేవలం కుటుంబానికే కాకుండా తెదేపా పార్టీకి చాలా తీరనిలోటన్నారు. సిద్ధార్థ గతంలో కూడా మండల స్థాయిలో కో ఆర్డినేటర్ గా పనిచేసినట్లు , ఆయన సేవలను పార్టీ పట్ల ఆయనకి ఉన్న నిబద్ధతను గుర్తించి నియోజవర్గ బీసీ విభాగం అధ్యక్షులుగా చేసినట్లు పేర్కొన్నారు. ఇంతలో ఇలా అకాల మరణం కలచివేసినట్లు పేర్కొన్నారు. ఆయన కుటుంబాన్ని పార్టీ పరంగా అన్నివిధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, చింతూరు మండల పార్టీ అధ్యక్షులు జమాల్ ఖాన్, మండల ఉపాధ్యక్షులు చెలికాని ఉమా మహేశ్వరరావు, జి .రంజిత్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు , జిల్లా రైతు విభాగం నాయకులు ఇంటి భాస్కరరావు, రసూల్, బట్టు భాస్కర రావు, మడకం చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాలు ద్వారా నిరుద్యోగులకు ఉపాధి

## ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు




ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్య శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రభుత్వం తరపు నుండి స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణలు, జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు మేలు చేస్తున్నామని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం తాళ్లపూడి లోని కరిబండి విద్యాసంస్థలు యందు జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళా కు వివిధ ప్రాంతాలను నుండి 67 మంది హాజరవుగా 35 మందికి ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా జాబ్ మేళాకు వచ్చిన ఎమ్మెల్యేకు కరిబండి విధ్యా సంస్థల డైరెక్టర్ కె. త్రినాధ స్వామి, ప్రిన్సిపాల్ మురళి ఎమ్మెల్యే కు స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో కొత్త కంపెనీలు వస్తున్నాయని, రాష్ట్రానికి ఆదాయంతొ పాటు కొంతమందికి పరోక్షంగా పని కలుగుతుందన్నారు. పరిశ్రమలు కానీ, ఉద్యోగ భర్తీ కానీ గత ప్రభుత్వాలు మరిచి పోయాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు కొవ్వూరు ఏ.ఎం సి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, తాళ్లపూడి మండల టీడీపీ నాయకులు సిద్దా దుర్గప్రసాద్, నామన పరమేశ్వరరావు, కేదారేశ్వర్, అనపర్తి ప్రసాద్, యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర ప్రసాద్, మాజీ ఎంపీపీ కొప్పాక కోట్నీస్, క్లస్టర్ నాయకులు కూచిపూడి గణపతి, అన్నమరెడ్డి రమణ, డా.బిషప్ గెద్దం విలియమ్స్, మనీషా, కళాశాల డైరెక్టర్ త్రినాధ స్వామి, సిబ్బంది మురళి, స్కిల్ డెవలప్మెంట్ డిస్ట్రిక్ట్ మేనేజర్ వి.డి.జి.మురళి, డిస్టిక్ ప్లేస్మెంట్ అధికారి పావనిప్రియ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాట్సాప్ గవర్నెన్స్ సేవల వినియోగంపై ప్రజల్లో మరింత అవగాహన పెంచండి

- జిల్లాలో 3 రూరల్ అన్న కాంటీన్లు ప్రారంభించేందుకు సిద్ధం.... జిజిహెచ్ లో మరో రెండు అన్నాకాంటీన ఏర్పాటుకు ప్రతిపాదన
- ఎస్సి, ఎస్టీ కుటుంబాలకు పియం సూర్యఘర్ ముఫ్త్ యోజన ద్వారా ఉచిత సోలార్ వ్యవస్థల ఏర్పాటు ప్రక్రియ ముమ్మరం చేయండి
- జిల్లా సమీక్షా కమిటీ సమావేశంలో ఇన్చార్జి మంత్రి పొంగూరు నారాయణ



ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ

కాకినాడ జిల్లా సమీక్ష కమిటీ సమావేశం జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధ్యక్షతన కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ లు దాట్ల సుబ్బరాజు, యనమల దివ్య, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు నిమ్మకాయ చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, వనమాడి కొండబాబు, వరుపుల సత్యప్రభ, సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ చైర్మన్ తోట సుధీర్, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లా అభివృద్ధి సమీక్షలో తొలుత గత సమావేశంలో చర్చించిన అంశాలపై చేపట్టిన చర్యలను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మంత్రికి వివరించారు. అనంతరం అజెండా ఆంశాలుగా వ్యవసాయం, ధాన్యం సేకరణ, నీటి పారుదల, ఉపాధి హామీ, గ్రామీణ నీటి సరఫరా, పురపాలన, విద్యుత్, పశు సంవర్ధక శాఖల ద్వారా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలపై ఇంచార్జి మంత్రి నారాయణ అధికారులతో సమీక్షించి అయా లక్ష్యాల సత్వర సాధనకు అధికారులకు కార్యాచరణలు సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా సమీక్ష కమిటీ సమావేశంలో సమీక్షించిన వివిధ అంశాలను మీడియా ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ ద్వారా గత సీజనులో రైతులకు మద్దతు ధర కల్పిస్తూ ధాన్యం కొనుగోళ్లను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, వచ్చే మార్కెటింగ్ సీజన్ లో కూడా మరింత సమర్థవంతంగా ధాన్యం సేకరణ జరపాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు. జిల్లాలో రబీ పంటల అవసరాలకు ఈ నెలాఖరు వరకూ నీటి విడుదలకు నిర్ణయించినప్పటికీ, పంటలకు నీటి అవసరం పూర్తయినందున నీటి విడుదల ముందే ఆపి, నిర్వహణ పనుల చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించామని తెలిపారు. కాకినాడ జిల్లాలో పట్టణ ఆవాసాల్లో మొత్తం 1,70,523 కుటుంబాలు ఉండగా ఇప్పటి వరకూ 28,223 కుటుంబాలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం పౌర సేవలను ప్రజల అరచేతిలోకి తెస్తూ అమలు చేస్తున్న వాట్సాప్ గవర్నెన్స్ గురించి అవగాహన పొంది, వినియోగిస్తున్నారని, సౌలభ్యవంతమైన ఈ సేవలపై పట్టణాల్లో మిగిలిన కుటుంబాలతో బాటు, గ్రామీణ కుటుంబాలలో కూడా అవగాహన పెంపొందించాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. పియం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా కాకినాడ జిల్లాలో ఇప్పటి వరకూ 6,763 కుటుంబాలు ఇంటి కప్పులపై సోలార్ విద్యుత్ పానెళ్లు ఏర్పాటు చేసుకున్నారని, వీటి ద్వారా 21,696 కిలోవాట్ల సౌర విద్యుత్ ఉత్పాదన జరుగుతోందని మంత్రి తెలిపారు. ఎస్.సి, ఎస్టీ వినియోగదారులకు ఉచితంగా ఈ సోలార్ పానెళ్లు ఏర్పాటు చేస్తున్నామని, జిల్లాలో మొత్తం 19,593 ఎస్.సి., ఎస్టీ కుటుంబాలు ఉండగా ఇప్పటి వరకూ 524 మంది ఈ వ్యవస్థలను ఏర్పాటు చేసుకున్నారని, మిగిలిన కుటుంబాలకు సౌర విద్యుత్ పథకం ప్రయోజనాలను వివరించి లబ్దిపొందేలా చూడాలని అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో అర్బన్ ప్రాంతాలలో ప్రస్తుతం 11 అన్న కాంటీన్లు విజయవంతంగా నిర్వహిస్తుండగా, జగ్గంపేట, తిమ్మాపురం, ఉప్పాడ కొత్తపల్లి లలో మరో మూడు గ్రామీణ అన్న కాంటీన్ల నిర్మాణాలు పూర్తయిలో త్వరలో ప్రారంభానికి సిద్దంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. అలాగే ఎమ్మెల్యేలు సూచనలపై కాకినాడ జిజిహెచ్ లోను, పెద్దాపురం నియోజక వర్గం పరిధిలోని దివిలిలోను మరో 2 అన్నా క్యాంటీన్ లు ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు సూచించామన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో పారిశ్రామిక అవసరాల కొరకు గుర్తించిన 450 ఎకరాల భూముల అభివృద్ధికి ప్రణాళికను చర్చించి, పోలవరం ఎడమ కాల్వ నిర్మాణంలో సాయిల్ బ్యాంక్ కోసం సేకరించిన భూములను, పేదల ఇళ్ల స్థలాల కొసం వినియోగంలోకి తెచ్చే అంశంపై ఇరిగేషన్ శాఖ నుండి బదలాయింపుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరాలని నిర్ణయించామన్నారు.గత ప్రభుత్వ నిర్వాకంతో పేరుకు పోయిన లెగసీ వ్యర్థాల తరలింపు ప్రక్రియ జిల్లాలో కాకినాడ, ఏలేశ్వరం పట్టణాల్లో ఇంకా పూర్తి కావలసి ఉందని, జూన్ నెలలోపు ఈ వ్యర్థాల తొలగింపు పూర్తి చేయాలని ఆదేశించామన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ డి.తిప్పేనాయక్, ముఖ్య ప్రణాళికాధికారి పి.త్రినాథ్, మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీఎస్ఎన్ వర్మ, పెండెం దొరబాబు వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు పాల్గొన్నారు.

## శ్రీరామగిరిలో పారిశుద్ధ్య పనులు




ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

శ్రీరామగిరి గ్రామంలో 27 న జరిగే శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని స్తానిక గ్రామ పంచాయతీ పాలక మండలి సర్పంచ్ పులి సంతోష్ కుమార్ నేతృత్వంలో కార్యదర్శి రవితేజ ఆధ్వర్యంలో గ్రామంలో పారిశుధ్య పనులను సోమవారం చేపట్టారు. ఈ ఏడాది శ్రీరామ నవమి ఉత్సవాలను ప్రతి ఏడాది లాగానే ఈ సంవత్సరం కూడా వైభవంగా నిర్వహించేందుకు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అంతా పూనుకొని అన్ని పనులను దగ్గరుండి చేస్తున్నారు. ఈక్రమంలోనే స్తానిక సర్పంచ్, కార్యదర్శి ఆద్వర్యంలో గ్రామంలో పారిశుధ్య పనులను ముమ్మరం చేశారు. ఈ పనులలో భాగంగా సీతం పేట నుండి శ్రీరామగిరి మధ్య రోడ్డులో ఉన్న పొదలు తొలాగించారు, అన్నదానం ప్రాంతం లో బ్లేడ్ ట్రాక్టర్ తో శుభ్రం చేయించారు. వాహనాలు నిలిపే ప్రదేశం గోదావరి స్నాన ఘట్టాల తదితర పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ కోడిసెల దుర్గారావు వార్డు సభ్యులు పర్యవేక్షణలో కార్యదర్శి దగ్గర ఉండి పనులు పర్యవేక్షిస్తున్నారు.

## నేడు పంచాయతీ డెవలెప్మెంటు ప్లాన్ పై శిక్షణ

-ఎంపిడివో రాంబాబు.



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

మండల ప్రజా పరిషత్ కాజులూరు మీటింగ్ హాల్ నందు ఉదయం 10.00 గంటల నుండి పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ పై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కాజులూరు ఎంపి డివో జె.రాంబాబు పేర్కొన్నారు.ఈమేరకు ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈకార్యక్రమం ఎంపిపి, జడ్పీటీసీ, ఎంపీటీసీలకు, సర్పంచులకు, మండల స్థాయి అధికా రులకు, పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్ లతో పాటు వెలుగు సిబ్బంది విఒఎ లకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి



తాళ్లపూడి మండలం తాళ్లపూడి గ్రామానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయానిది ద్వారా మంజూరు అయిన చెక్ లను కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అందించారు. ఏలేశ్వరపు విజయ కుమార్ రాజు కు లక్షా నలభై ఐదు వేల రూపాయలు చెక్, కర్రి మేరీ కు ఇరవై వేల ఐదు వందల రూపాయల చెక్, వారి ఇళ్ల వద్దకు వెళ్లి సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందచేసారు. ఎమ్మెల్యే వెంట నామన పరమేశ్వరరావు, సిద్దా దుర్గాప్రసాద్, టీడీపీ గ్రామ కమి టీ అధ్యక్షులు కేదారేశ్వర్, మాజీ ఎంపీపి కొప్పాక కోట్నీస్, బిషప్ గెద్దం విలియమ్స్, మైగాపుల సంపత్ రావు, గుండుబోగుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్నకు గిట్టుబాటు ధర కల్పించండి



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

రైతు పండించిన మొక్కజొన్న (కమర్షియల్) పంటకు గిట్టుబాటు ధర రావటం లేదని, ప్రకటించిన రేటు కంటే తక్కువ ధరకు ప్రవేట్ గా అమ్ముకొని నష్ట పోతున్నామని మొక్క జొన్న రైతులు ప్రగళ్లపాటి బుల్లబ్బాయి, నాయుడు పోసియ్య, సీర్ల గనిరాజు తదితరులు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు వద్ద వాపోయారు. తాళ్లపూడి రైతన్నా..నీ కోసం..అనే కార్యక్రమానికి తాళ్లపూడిలో రైతుల వద్దకు వచ్చిన సందర్భంలో మొక్క జొన్న రైతులు ఎమ్మెల్యే ను కలిసి ఇబ్బందులు వెల్లడించారు. గతం లో మార్కుఫెడ్ ద్వారా కొంత కాలంగా తాళ్లపూడి మండలంలో మొక్కజొన్న కొనుగోలు చేసేవారని, ఇప్పుడు మధ్యవర్తులు ద్వారా తప్ప వేరే దారి లేదని రైతులు తెలిపారు. గిట్టుబాటు ధర 2400 వరకు ఉండగా ప్రస్తుతం మధ్యవర్తులు 1700, 1800 రేటుకు మాత్రమే కొనడం వల్ల రైతులు భారీగా నష్ట పోతున్నారని ఎమ్మెల్యే వద్ద వాపోయారు. ప్రబుత్వం కొనుగోలు కేంద్రాలు నిర్వహించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. దాదాపు తాళ్లపూడి మండలంలో 647 ఎకరాలు లో మొక్కజొన్న పంట పండిస్తున్నారని వ్యవసాయ ఆధికారిణి రుచిత తెలిపారు. సంబంధిత అధికారులుతో మాట్లాడతానని ఎమ్మెల్యే మొక్కజొన్న రైతులకు నచ్చ చెప్పారు.

## పెద్దేవం గార్లమ్మ తల్లి ఉత్సవం లో వైసిపి నేతల హాజరు

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి



ప్రజలకు నిజాలు చెప్పి ప్రజాహిత పాలన సాగించి సంక్షేమ ప్రదాతగా పేరు తెచ్చుకున్న జగన్మోహన్ రెడ్డి మళ్లీ సీఎం అయినప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందని వైసీపీ నేతలు పేర్కొ న్నారు. ఆదివారం పెద్దేవం గ్రామంలో గార్లమ్మ తల్లి అమ్మవారిని రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ ఆధ్వర్యంలో దర్శించు కున్నారు. రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూ రి శ్రీనివాస్, వైకాపా కొవ్వూరు నియోజకవర్గ ఇన్చార్జ్ తలారి వెంకట్రావు, నియోజకవర్గాల పరిశీలకులు గిరజాల బాబు, నక్క రాజబాబు తదితరులు రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ ఆహ్వానం మేరకు పెద్దేవం గార్లమ్మ తల్లి ఉత్సవానికి హాజరయ్యారు. గార్లమ్మ ఆశీస్సులు ప్రజల కు పార్టీకి మెండుగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.వెంపా సురేష్, వైకాపా నాయకులు సుంకర సత్య నారాయణ, వామిశెట్టి పరమేశ్వరరావు, జ్యోతి శ్రీనివాస్, పోసిన శ్రీ కృష్ణ దేవరాయలు, కొవ్వూరు మాజీ ఏఎంసి చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస రావు, వల్లభశెట్టి చిన్ని, వేగేశ్వపురం సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు, తాళ్లపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు తదితరులు ఈ సందర్భంగా పాల్గొన్నారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

మంగళవారం 24 మార్చి 2025


## ఘనంగా నివాళులు అర్పించిన సర్దార్ భగత్ సింగ్ 95 వ వర్ధంతి

ప్రజాభూమి, పుట్లూరు.



పుట్లూరు మండల కేంద్రంలో సర్దార్ భగత్ సింగ్ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించిన దేశభక్తుడు. ఆ మహనీయుని సిపిఐ పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో సర్దార్ భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాల వెస్తూ ఘనంగా నివాళులు అర్పిస్తూ 95 వ వర్ధంతినీ ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి, ఇ, పెద్దయ్య మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అమెరికన్ సామ్రాజ్యవాదం ప్రత్యేకించి డోనాల్డ్ ట్రంప్ రెండవసారి అధికారంలోనికి వచ్చిన తర్వాత ఆయన ప్రపంచాన్ని బెదిరిస్తున్నారు. వెనుజులా దేశం పై దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడిని మరియు ఆయన భార్యను నిర్బంధించి వారిని అమెరికాకు తీసుకొచ్చి అమెరికన్ చట్టాల ప్రకారం శిక్షిస్తానని జైల్లో పెట్టారు. అదేవిధంగా గత 24 రోజులుగా అమెరికా ఇజ్రాయిల్ దేశాలు పెద్ద ఎత్తున ఇరాన్ పై బాంబుల వర్షం కురిపిస్తున్నారు. పెద్ద ఎత్తున యుద్ధాన్ని ప్రారంభించారు. అందరినీ బెదిరించే స్థాయికి వచ్చారు. ఈరోజు ప్రపంచమంతా గగ్గోలు పెడుతున్నది. అమెరికన్ పౌరుల్లో కూడా 38 శాతమే యుద్ధానికి మద్దతుగా ఉన్నారు మిగతా 62% మంది యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్నారు. అయినా సరే ఆయన యుద్ధాన్ని కొనసాగిస్తున్నారు. పైగా ఇప్పుడు క్యూబాను బెదిరిస్తున్నారు. క్యూబాను ఆర్థికంగా దిగ్బంధనం చేసి, వారికి డీజిల్ లేకుండా, విద్యుత్తు లేకుండా చేశారు. వారికి సరైన ఆహారం లేకుండా చివరకు మందులు కూడా దొరకని పరిస్థితి కల్పించారు. కరోనా సమయంలో క్యూబా తమ దేశ డాక్టర్లను ప్రపంచ దేశాలకు పంపించి వైద్య సేవలు అందిస్తే ఇవాళ అలాంటి దేశంలో కూడా మందులు కూడా లేకుండా ప్రజలు ఆందోళన చెందే పరిస్థితిని కల్పించారు. క్యూబా దేశం పై దాడి చేస్తామని బెదిరిస్తున్నారు. ఇటీవల ప్రపంచంలో ఏనాడు లేని విధంగా ఉద్రిక్తతలు పెంచి, పోషించి అమెరికన్ సామ్రాజ్యవాదం నిసిగ్గుగా దేశాలపై దాడులు చేస్తున్నారు. ఇన్ని దాడులు, దుర్మార్గాలు జరుగుతూ ఉంటే మన దేశ ప్రధాని మరియు భారత ప్రభుత్వం కనీసం ఈ దాడులను మానవత్వం గానైనా ఖండించలేని దిక్కుతోచని స్థితిలో ఉందంటే ఇంతకంటే సిగ్గుచేటున విషయం మరొకటి లేదు. అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ వ్యాపితంగా ప్రజలంతా కుడా పోరాడుతున్నారు, కావున దాన్ని ఆపే విధంగా భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పై ఒత్తిడి తీసుకురావాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి,పెద్దిరాజు,చేతి వృత్తి సమాఖ్య మం" అధ్యక్షులు, ఓబులపతి, ఏఐవైఎఫ్ మండల, కార్యదర్శి, సురేంద్ర,దేవరాజు, రాజు, నారాయణ, ఆరు, అశీకాలమ్మ, రోగమ్మ, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలి

### - కలెక్టర్, జిల్లా పర్యాటక కౌన్సిల్ చైర్మన్ ఓ.ఆనంద్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురము



జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మరియు జిల్లా పర్యాటక కౌన్సిల్ చైర్మన్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పర్యాటక అభివృద్ధి కౌన్సిల్ సమావేశాన్ని జిల్లా పర్యాటక ప్రమోషన్ కౌన్సిల్ చైర్మన్ హోదాలో జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని శిల్పారామంలో మాస్టర్ ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు చేయించాలని, అక్కడ అవసరమైన చేతివృత్తులు, ఫుడ్ కోర్ట్ లు ఏర్పాటు చేయాలన్నారు. కుందుర్పి కోటకు సంబంధించి మెట్ల నిర్మాణం ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ఇందుకు ఆర్కియాలజీ శాఖ అధికారులు డ్వామా అధికారులతో సమన్వయం చేసుకొని పనిచేయాలని ఆదేశించారు. గుత్తి కోటకు సంబంధించి నడక మెట్లు (వాకింగ్ స్టెప్స్) ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమతి ఇవ్వడం జరిగిందని, మెట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ అంశాన్ని అజెండాలో పొందుపరచాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని దేవాలయాల్లో, పర్యాటక ప్రాంతాల్లో అవసరమైన చోట మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నగరంలో చరిత్రాత్మక ప్రదేశాలు, స్థలాలను ఆర్కియాలజీ అధికారులు గుర్తించడం జరగగా, ఆయా ప్రాంతాల్లో నగరపాలక సంస్థ అధికారులతో కలిసిచరిత్ర తెలిపే విధంగా నేమ్ బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దృష్టి సారించాలని సంబంధిత అధికారులనుఆదేశించారు. అనంతసాగరం చెరువులో బోటింగ్ సౌకర్యం త్వరగా మొదలు పెట్టాలని, ఇందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా పర్యాటక అధికారి జయకుమార్ బాబు, డ్వామా పిడి సలీం భాష, ఆర్కియాలజీ ఏడి స్వామి నాయక్, నగరపాలక సంస్థ ఎస్ఈ రాజశేఖర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, మెప్మా పిడి విశ్వజ్యోతి, కమిటీ సభ్యులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దాహార్తి తీర్చడం కోసమే చలివేంద్రాలు

### -మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

ప్రజాభూమి, హిందూపురం టౌన్




వేసవికాలంలో వివిధ అవసరాల నిమిత్తం పట్టణానికి వచ్చి ప్రజల దాహార్తి తీర్చడం కోసమే చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. సోమవారం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూపురం పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ప్రధాన కూడలి లో ఆరుచోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వేసవికాలంలో ప్రజల వివిధ పనుల నిమిత్తం పట్టణంలో వస్తూ ఉంటారని, వారి దాహార్తి తీర్చడం కోసం ప్రధాన కూడలిలో ఆరు చోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మున్సిపల్ కార్యాలయం, రహమత్ పురం సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, చిన్న మార్కెట్, బిపిఎల్ షోరూం, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. చలివేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఫిల్టర్ వాటర్ ను అందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎమ్.ఈ. దస్తగిరి, మున్సిపల్ ఏఈ జనార్ధన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ సామాజిక సంస్కర్త, శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దొమ్మేటి వెంకటరెడ్డి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, బీసీ కార్పొరేషన్ ఈడీ రామసుబ్బారెడ్డి, జిల్లా పర్యాటక అధికారి జయకుమార్ బాబు, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దొమ్మేటి వెంకటరెడ్డి సేవలను గుర్తించి ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతి వేడుకలను నిర్వహించడం జరుగుతోందన్నారు. భారత స్వాతంత్ర సంగ్రామంలో జాతీయోద్ధరణకు తన వంతు ప్రయత్నంగా శెట్టిబలిజలతో ఒక సైన్యం తయారు చేశారని, అదే ఉద్యమాన్ని స్వదేశమందు ప్రవేశపెట్టారన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, శెట్టిబలిజ సమాజంలో విద్య, ఐక్యత, ఆత్మగౌరవం పెంపొందించడానికి ఎంతగానో కృషి చేశారని, ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దొమ్మేటి వెంకటరెడ్డి గాంధీ కన్నా ముందే వయోజన విద్యను చేపట్టారని, దూరదృష్టితో విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని, ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పైప్ లైన్ లీక్ తో వృధాగా పోతున్న నీరు

ప్రజాభూమి,పులివెందుల



పట్టణంలోని శ్రీ లక్ష్మీ థియేటర్ వెనకవైపు నీటి పైప్ లైన్ లీక్ అయ్యి నీరు వృధాగా పోతున్నా మున్సిప ల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆ ప్రాంత వాసులు వాపోతున్నారు. అసలే ఎండాకాలం, ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకోవడం అందరి బాధ్యత అని ప్రభుత్వాలు చెబుతున్నప్పటికీ అందుకు విరుద్ధంగా మున్సిపల్ అధికారులు ఐదు రోజుల నుంచి పైప్ లైన్ లీక్ అయి రోడ్డు పొడవునా నీరు పారుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని స్థానికులు అంటున్నారు. నీరు లీక్ కావడం వల్ల పైన ప్రాంతంలో ఉన్న ఉన్న గృహాలకు నీరు పైపు లకు ఎక్కడం లేదని దీంతో నీటి కష్టాలు ఎక్కువ య్యాయని వారు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైప్ లైన్ మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించేందుకు 'రైతన్న మీకోసం' ఎమ్మెల్యే







ప్రజాభూమి ,ఎన్ పి కుంట

వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించేందుకు రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు సోమవారం మరికొమ్మదిన్నె గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభదాయకంగా, పటిష్టంగా మార్చేందుకు ఈ కార్యక్రమం నీటి భద్రత, డిమాండ్‌కు అనుగుణమైన పంటల ప్రణాళిక, ఆధునిక వ్యవసాయ సాంకేతికత, ఆహార శుద్ధి మరియు స్థిరమైన ప్రభుత్వ మద్దతులపై దృష్టి సారిస్తుందని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం, రైతుల సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించడం కోసం ప్రభుత్వం చేపట్టిన పంచసూత్రాల వ్యూహంలో భాగంగా ఈ కార్యక్రమం ఉంది. వ్యవసాయాన్ని లాభదాయకంగా, పటిష్టంగా తీర్చిదిద్దేందుకు నీటి భద్రత, డిమాండ్‌కు అనుగుణమైన పంటల ప్రణాళిక, ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా ఉపయోగించడం, ఆహార శుద్ధి పరిశ్రమను విస్తరించడం, నిరంతర ప్రభుత్వ మద్దతు వంటి అంశాలపై ఈ కార్యక్రమం కేంద్రీకృతమై ఉందని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం, మండలంలో వడగండ్ల వానకు దెబ్బతిన్న పంట పొలాలను ఎమ్మెల్యే అధికారులతో కలిసి పరిశీలించారు రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. పంటల వివరాలు, సాగు సమస్యలు, నీటి సదుపాయాలు, ఎరువులు, దిగుబడి వివరాలపై ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు, అన్నదాత సుఖీభవ, ఇతర సబ్సిడీలు, ఆర్థిక సహాయాలపై వివరణాత్మకంగా అవగాహన కల్పించారు. రైతు కుటుంబాలకు సంబంధిత కరపత్రాలను స్వయంగా అందజేసి, ప్రభుత్వ హామీలను సకాలంలో అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు అధికారులకు సూచనలు చేశారు., "ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతతో రైతాంగం సంక్షేమం ప్రభుత్వ ప్రాధాన్యత. 'రైతన్న మీకోసం' వంటి కార్యక్రమాల ద్వారా రైతుల సమస్యలను గుర్తించి, పరిష్కార మార్గాలను చూపుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేవేంద్ర నాయక్ వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ శ్రీరాములు నాయుడు ,చంద్రశేఖర్ నాయుడు, దండే రవి, మండల తెలుగు యువత అధ్యక్షుడు రాజశేఖర్ యాదవ్ స్థానిక రైతు సంఘాల నాయకులు, గ్రామ అధికారులు, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే మా ప్రథమ కర్తవ్యం- జిల్లా అదనపు ఎస్పీ వెంకటాద్రి



మదనపల్లి, ప్రజా భూమి మార్చి 23: ప్రజా సమస్యలను పరిష్కారమే మా ప్రథమ కర్తవ్యంమని జిల్లా అదనపు ఎస్పీ . వెంకటాద్రి అన్నారు. అన్నమయ్య లిజిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు సోమవారం జిల్లా అదనపు ఎస్పీ మదనపల్లి లోని జిల్లా నూతన పోలీస్ కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)" కార్యక్రమం నిర్వహించారు. బాధితుల నుండి స్వయంగా అర్జీలు స్వీకరించి, ముఖాముఖి చర్చించారు. భూ వివాదాలు, కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు ఉ మహిళలపై వేధింపుల ఫిర్యాదులపై తక్షణ స్పందన. బాధితులకు న్యాయం చేయడంలో పోలీసులు ఎల్లప్పుడూ జవాబుదారీగా ఉండాలని అధికారులకు ఆదేశం. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలోనూ అర్జీలు ఇచ్చే అవకాశం - సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నిరుద్యోగ యువతలో కొత్త ఆశలు నింపిన జాబ్ క్యాలెండర్

ప్రజా భూమి ప్రతినిధి



ఉగాది పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన 2026 జాబ్ క్యాలెండర్ రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువతలో కొత్త ఆశలు నింపింది. ఈ నేపథ్యంలో ముదిగుబ్బ మండలంలో కూటమి నాయకులు ప్రత్యేకంగా సంబరాలు నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్ సత్య కుమార్ యాదవ్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ, జనసేన స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ... ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ యువతకు ఉగాది కానుకగా నిలిచిందని పేర్కొన్నారు. మొత్తం 10,060 ఉద్యోగాలను భర్తీ చేయాలన్న ప్రణాళికతో ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయని తెలిపారు. మే 15 నుంచి అక్టోబర్ 15 వరకు దశలవారీగా 41 నోటిఫికేషన్లు విడుదల చేయనున్నట్లు వివరించారు. ఇందులో ఉన్నత విద్య, గ్రూప్-1, గ్రూప్-2, పోలీస్, అటవీ, ఇంజనీరింగ్ వంటి కీలక విభాగాల్లో నియామకాలు చేపట్టనున్నారని చెప్పారు. పారదర్శక విధానాలతో నియామకాలు చేపట్టి యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, క్యాలెండర్ రాష్ట్ర యువత భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు అంజన్ రెడ్డి, ఓపిరెడ్డి, జయచంద్ర, కొలసాని చంద్ర, గుర్తి నంద, సురేంద్ర, రెడ్డప్ప, హరి, సోంపల్లి మనోహర, జేబీవుల్ల, మల్లెల నారాయణస్వామి, మహమ్మద్ రఫీ,వేలూరి జయ, తుమ్మల శీన, ఆనంద్ బాలరాజు, రాఘవ, నరసింహనాయుడు, కార్యకర్తలు పాల్గొని ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.

## పోలీస్ సిబ్బందికి పిస్తులతో ఫైరింగ్ సాధన

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు సివిల్ పోలీసులకు వార్షిక ఫైరింగ్ శిక్షణ ఇటుకలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మన్నీల రేంజ్ లో కానిస్టేబుల్ నుండీ ఏఎస్సైల వరకు పాల్గొని సాధన చేశారు. ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా పర్యవేక్షణలో సోమవారం



అనంతపురం అర్బన్, అనంతపురం రూరల్ మరియు ఇతర విభాగాలకు సంబంధించిన పోలీసు సిబ్బందికి 410 మస్కెట్, 9 ఎం.ఎం ఫిస్టోల్ లతో సాధన చేయించారు. ఈ ఫైరింగ్‌లో ప్రతి అధికారి తప్పనిసరిగా పాల్గొని మంచి మెళకువలు నేర్చుకోవాలని, ఫైరింగ్‌కు సంబంధించి ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ పవన్ కుమార్ , ఆర్ ఎస్ ఐ బాబ్జాన్ , తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఆల్ ఇండియా ఓబీసీ సంక్షేమ సంఘం సంఘీభావం

ప్రజా భూమి ప్రతినిధి అనంతపురం



అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ సోమవారం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఆల్ ఇండియా ఓబీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి



సంఘీభావంగా తెలుగుదేశం పార్టీ ఎంపీలతో కలిసి పాల్గొన్నారు. ఓబీసీ వర్గాల హక్కులు, సంక్షేమం కోసం వారు ఉంచిన డిమాండ్లను శ్రద్ధగా వినడం జరిగిందన్నారు. ఎంపీ అంబిక మాట్లాడుతూ వారి సమస్యలు, అభ్యర్థనలను ఖచ్చితంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, ఆయన ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృష్టికి కూడా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తామని వారికి హామీ ఇచ్చారు. సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీ అంబిక ఈ సందర్భంగా పేర్కొన్నాను. ఈ కార్యక్రమంలో ఓబిసి నాయకులు, పార్లమెంటు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస ఆయుర్వేద ఫార్మసీని ఉత్తమ ప్రయోగశాలగా తీర్చిదిద్దాలి - టిటిడి జేఈవో డా. ఎ. శరత్


ప్రజాభూమి ప్రతినిధి,తిరుమల:

టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీనివాస ఆయుర్వేద ఫార్మసీని ఉత్తమమైన ప్రయోగశాలగా అభివృద్ధి చేయాలని టిటిడి జేఈవో (వైద్యం, విద్య) డా. ఎ. శరత్ అధికారులకు సూచించారు. శ్రీనివాస మంగాపురం సమీపంలోని నరసింగాపురంలో ఉన్న ఫార్మసీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫార్మసీ 19 ఎకరాల విస్తీర్ణంలో ఉందని తెలిపారు. ఇందులో సమగ్రంగా హెర్బల్ మెడిసిన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. రోగాలకు అవసరమైన మందులు, వాటికి అవసరమైన మొక్కలు, ప్రస్తుతం అందుబాటులో ఉన్న వనరులు, అలాగే బయట నుంచి తీసుకొస్తున్న ఔషధ మొక్కల వివరాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. బయట నుంచి ఔషధ మొక్కలపై ఆధాపడే విధానాన్ని తగ్గించి, ఫార్మసీ భూమిలోనే ప్రణాళికాబద్ధంగా మొక్కలను పెంచి, అవసరమైన ముడి పదార్థాలను ఇక్కడే మరింత నాణ్యంగా ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఫార్మసీ భూమిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి, హెర్బల్ మెడిసిన్ ప్లాంట్‌గా అభివృద్ధి చేయాలని తెలిపారు. టిటిడి పాలకమండలి మరియు టిటిడి ఈవో ఎం. రవిచంద్ర సూచనల మేరకు ప్రస్తుతం పెంచుతున్న మొక్కలు, బయట నుంచి తెచ్చే మొక్కల వివరాలు సేకరించి, వాటిని ఎంతవరకు తగ్గించవచ్చో ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ భూమిని ప్రయోగశాలలా అభివృద్ధి చేసి, ఆకులు, వేర్లు, చెక్కలు వంటి ఔషధ భాగాలకు అవసరమైన మొక్కలను ఇక్కడే పెంచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమీక్ష అనంతరం ఫార్మసీలో తయారు చేస్తున్న ఉత్పత్తులను, యంత్రాల పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఔషధ, సుగంధ ద్రవ్యాల బోర్డు సీఈవో ఎ. చంద్రశేఖర్, ఫార్మసీ ఇన్‌చార్జ్ డా. రేణు దీక్షిత్, ఎస్.ఈ నరసింహ మూర్తి, డీఈ దామోదర్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి

- సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు
- దూరదృష్టితో విద్యా ప్రాధాన్యతను ముందుగానే గుర్తించిన దార్శనికుడు- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

ప్రజాభూమి బ్యూరో మదనపల్లి



సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన దొమ్మేటి వెంకటరెడ్డి మహనీయుని ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.సోమవారం మదనపల్లి కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో.. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొమ్మేటి వెంకటరెడ్డి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సర్వే ఏడి భరత్ కుమార్ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇంచార్జ్ తేజస్విని, జిల్లా అధికారులు,శెట్టి బలిజ సంఘ ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ... దొమ్మేటి వెంకటరెడ్డి గారు సమాజ సేవకు అంకితభావంతో పనిచేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన జీవితం ప్రజలకు ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సేవా భావం, ప్రజా సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని తెలిపారు. 1905 బర్మా దేశంలోని ప్రవాస శెట్టిబలిజ సోదరులందరినీ సమీకరించి శెట్టిబలిజ సంక్షేమ సంఘంను స్థాపించారు. ఈ సంఘం ద్వారా బర్మా దేశంలో ప్రాథమిక పాఠశాలలు, గ్రంథా లయాలు, రాత్రి పాఠశాలలు నెలకొల్పి వయోజన విద్యాబోధనకు ఆనాడే ఆయన జాతకత మహాత్మా గాంధీ కంటే ముందుగానే అంకురార్పణ చేశారని, ఇది విద్యా ప్రాధాన్యత పట్ల ఆయనకు ఉన్న దూరదృష్టం అని తెలియజేశారు.ఆయన ఆలోచనలు, విలువలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. శెట్టిబలిజ కుల సంఘ నాయకులు బాలాజీ మాట్లాడుతూ..అక్షరాస్యత లేక, వివక్షల మధ్య జీవించిన శెట్టిబలిజ సమాజానికి విద్యా ప్రాముఖ్యతను తెలియజేసి సమానత్వం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అనంతరం శెట్టిబలిజ కుల సంఘ నాయకులు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ గారికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శెట్టి బలిజ సంఘ నాయకులు,జిల్లా అధికారులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరులకు ఘన నివాళి -త్యాగాలను కొనియాడిన విద్యార్థి సంఘం నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




స్వాతంత్ర సమరంలో అసువులు బాసిన అమరవీరులకు విద్యార్థి సంఘాల నాయకులు, పలు రాజకీయ పక్షాలు ఘనంగా నివాళులర్పించాయి. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆయా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడుతూ, భగత్ సింగ్ జీవిత చరిత్ర పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలు చేయాలని కోరారు. ధైర్యానికి ప్రతీక, దేశభక్తికి ప్రతిరూపం, వీరత్వానికి మారుపేరు, నవతరానికి స్ఫూర్తి, భయమెరుగని భారతీయుడు, మహోనీయ స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చేసిన త్యాగం ఎనలేనిదని కొనియాడారు. ఆయన ఆలోచనా దృక్పథం, దేశానికి అంకితభావం ఎన్నటికీ మరువలేనివిగా చెప్పారు. చిన్న వయస్సులోనే బ్రిటిష్ పాలనపై పోరాడి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహోవీరుడు భగత్ సింగ్ అన్నారు. భగత్ సింగ్ సేవలకు తగిన గౌరవం ఇప్పటికీ పూర్తిగా లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన ఈ మహనీయునికి భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం అయిన భారతరత్నను ప్రకటించడం ద్వారా ఆయన త్యాగాన్ని గౌరవించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇది కేవలం ఒక వ్యక్తికి గౌరవం ఇవ్వడం మాత్రమే కాదు, దేశభక్తి విలువలను మరింతగా బలపరచడం కూడా అవుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే భగత్ సింగ్ జయంతి, వర్ధంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన కోరారు. ప్రతి సంవత్సరం ఈ మహానుభావుని జ్ఞాపకార్థం ప్రభుత్వ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువతలో దేశభక్తి, త్యాగస్ఫూర్తి పెంపొందుతాయని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు భగత్ సింగ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజానికి సేవ చేయాలనే స్ఫూర్తి పొందుతారని తెలిపారు. భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని స్పష్టం చేశారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో విద్యార్థులు కేవలం పాఠ్యాంశాల పరిమితిలోనే కాకుండా, దేశ చరిత్ర, స్వాతంత్ర్య పోరాటం గురించి లోతుగా అవగాహన కలిగి ఉండాలి. భగత్ సింగ్ వంటి మహనీయుల జీవితం విద్యార్థులకు నైతిక విలువలు, ధైర్యం, సమాజ సేవ పట్ల నిబద్ధతను నేర్పుతుందని పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలల సిలబస్‌లో ఆయన జీవిత చరిత్రను చేర్చడం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. భగత్ సింగ్ వంటి మహనీయుల త్యాగాలను గౌరవించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ద్వారా మాత్రమే నిజమైన స్వాతంత్ర్యానికి అర్థం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బద్రి, గౌరీ శంకర్, అర్జున్, వంశీ, అజయ్, మోహన్, కార్తీక్, అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇటుకలపాడు సర్వేనెంబర్ 458 ప్రభుత్వ భూమిని ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసిన వీఆర్వో తాసిల్దార్ పై విచారణ జరపాలి

ప్రజాభూమి పోరుమామిళ్ల :






కాశి నాయన మండలం నాయన పల్లె రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 217 230 231 భూ కబ్జాదారుడు నల్ల సత్యం పై కేసు నమోదు చేయాలని కత్తెర గండ్ల రెవెన్యూ పొలం 2227లో ఆకుల నారాయణపల్లె పేదలు కు సబ్ డివిజన్ చేసి పట్టాలి ఇవ్వాలి. కాశి నాయన మండల పరిధిలో అక్కంగుండ్ల రెవిన్యూ గ్రామం ఏండ్ల తరబడి పేదలు సాగులో ఉన్న ప్రభుత్వ భూములు సావిశెట్టిపల్లె కేవన్ కొట్టాల ఆకుల నారాయణపల్లె మిద్దెల గ్రామల చెందిన నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ ఎంబడి పోలయ్య జకరయ్య వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం బద్వేల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట వరి కుంట్ల నాయన పల్లె ఆకుల నారాయణపల్లె కేవన్ కొట్టాల మిద్దెల సావిశెట్టిపల్లె తదితర గ్రామాలకు చెందిన భూమిలేని నిరుపేదలు సాగులో ఉన్న పేదలు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్ ఎంబడి పోలయ్య కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జకరయ్య వెంకటేష్ మాట్లాడుతూ ఇటికలపాడు రెవెన్యూ గ్రామం సర్వేనెంబర్ 458 లో 18 ఎకరాల 40 సెంట్లు ప్రభుత్వ భూమిని 2019 సంవత్సరం స్థానిక వీఆర్వో వేణు గోపాల్ ఇన్చార్జి తాసిల్దారు సుధీర్ ఇద్దరు కలిసి ప్రకాశం జిల్లా సి ఎస్ పురం మండలం చిన్నపనాయన పల్లె గ్రామానికి చెందిన యనమల రాములు అను ఆమె పేరుతో ఆన్లైన్ చేసి సబ్ రిజిస్ట్రేషన్ లో రిజిస్ట్రేషన్ చేసి ఇటుకలపాడు గ్రామానికి చెందిన సుభ రాజేశ్వరరావు కు అమ్మారు ఆ భూమి ఆర్ హెచ్ లో ఈసీ లో ప్రభుత్వ భూమిగా నమోదైనది అన్నారు కాబట్టి వెంటనే వీఆర్వో వేణుగోపాల్ ఉప తాసిల్దార్ అయిన సుధీర్ పై విచారించి చట్టపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయన పల్లె రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 217 230 231 ఎమ్మెల్సీ గోవిందరెడ్డి సమీప బంధువైన సత్యనారాయణ రెడ్డి అలియాస్ నల్ల సత్యం వరికుంట్ల నిరుపేదల భూములు పత్రికా విలేకరుల సాగులో ఉన్న భూములను దౌర్జన్యంగా వైసీపీ ప్రభుత్వంలో 200 ఎకరాలు సాగు చేసి జలకల పథకం కింద బోర్లు వేయించు కొన్నారు కరెంటు ట్రాన్స్ఫారాలు బిగించుకొని అరిటి జొన్న తదితర పంటలు సాగు చేస్తున్నాడు ఆ భూములను గతంలో జాయింట్ కలెక్టర్ అద్వీసింగ్ ఆర్డిఓ చంద్రమోహన్ పరిశీలించి ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేశారు కానీ యధావిధిగా పంటలు సాగు చేస్తున్నాడు ఇప్పటివరకు ఆ భూములను స్వాధీనం చేసుకోలేకపోతున్నారు వెంటనే స్వాధీనం చేసుకొని వరికుంట్ల నాయన పల్లె భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ అమలు చేయాలని కోరారు. కత్తెర గండ్ల రెవెన్యూ పొలం 2227 లో 80 ఎకరాలు ప్రభుత్వ భూమి ఐదు సంవత్సరాల నుంచి జెసిబి లు ట్రాక్టర్లు యంత్రాలతో ఆకుల నారాయణపల్లె గ్రామం నిరుపేదలు ఎకరం చొప్పున సాగు చేసిన భూములకు పట్టాలు సబ్ డివిజన్ అమలు చేయాలని తెలిపారు. మిద్దెల గ్రామం దళిత కుటుంబాలకు చెందిన నాలుగు ఎకరాల 8 సెంట్లు స్మశానం భూమిని స్థానిక అగ్రవర్ణాలు ఆక్రమించుకున్నారు ఆ భూమిని దళితులకు స్వాధీనం చేసి స్మశానానికి పహారి గోడ తో పాటు స్మశానానికి పోవటానికి దారి ఏర్పాటు చేయాలని ఆర్డీవో చంద్రమోహన్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ ధర్నా కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కాశినాయన మండల అధ్యక్ష కార్యదర్శులు కిరణ్ కుమార్ వరుకుంట్ల బాబు మిద్దెల ఓబయ్య జయరాం సుధాకర్ శ్రీను ఆవాజ్ జిల్లా కార్యదర్శి చాంద్బాషా అట్లూరు మండల కార్యదర్శి ఈ రమణయ్య చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సంస్కర్త, విద్యాదాత దొమ్మేటి వెంకటరెడ్డి ఆదర్శప్రాయులు - జిల్లా అదనపు ఎస్పీ యం. వెంకటాద్రి





మదనపల్లి, ప్రజా భూమి మార్చి 23:సమాజ సంస్కర్త, విద్యాదాత దొమ్మేటి వెంకటరెడ్డి ఆదర్శప్రాయులని అన్నమయ్య జిల్లా అదనపు ఎస్పీ యం. వెంకటాద్రి కొనియాడారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు సోమవారం మదనపల్లె లోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రముఖ సంఘ సంస్కర్త, దాత శ్రీ దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) యం. వెంకటాద్రి వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పగుచ్ఛాలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. "దొమ్మేటి వెంకటరెడ్డి కేవలం ఒక ప్రాంతానికో, కులానికో పరిమితమైన వారు కాదు. ఆయన సామాజిక సమానత్వం కోసం, వెనుకబడిన వర్గాల విద్యాభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారు. ముఖ్యంగా బర్మాలో వ్యాపారవేత్తగా ఎదిగి, అక్కడ మేయర్‌గా సేవలందించి లి'బర్మా కేసరి' గా ఖ్యాతి గడించడం గర్వకారణం. విద్య కోసం తన ఆస్తులను, భూములను దానం చేసిన ఆయన గొప్ప మనసు నేటి తరానికి స్ఫూర్తిదాయకం" అని కొనియాడారు. గాంధీజీ కంటే ముందే కుల నిర్మూలన, వయోజన విద్య వంటి అంశాలపై పోరాడిన ధీశాలి వెంకటరెడ్డి గారని, వారి ఆశయాలను స్మరించుకోవడం మన బాధ్యతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఏ. ఆదినారాయణ రెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి శంకరమల్లయ్య, ఆర్ఎస్ టిఎఫ్ ఇన్స్పెక్టర్ ఏ. మోహన్ కుమార్, పలువురు ఎస్ఐ లు ఆర్ఎస్ఐలు, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు మరియు హోంగార్డులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయన సేవలను స్మరిస్తూ పుష్పాంజలి ఘటించారు.

## విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక భరోసా పీఎం విద్యాలక్ష్మి పథకం

### - బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిశెట్టి సుప్రజ

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ప్రతిభావంతులైన విద్యార్థుల ఉన్నత చదువుల కలలను సాకారం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన 'పీఎం విద్యాలక్ష్మి' పథకం ఏడాదిలోనే రికార్డు స్థాయిలో రుణాలను మంజూరు చేసిందని మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ పేర్కొన్నారు. కేవలం రెండు పేజీల సరళమైన దరఖాస్తు ప్రక్రియతో 8 రోజుల్లోనే రుణ మంజూరు పూర్తవుతుండటం విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు గొప్ప ఊరటనిస్తోంది. మొదటి ఏడాది కోర్స్ ఫీజు ల కోసం ఈ పథకం ద్వారా 7 ,229 కోట్లు విడుదల చేయడం జరిగింది .

## ఉగాది వేడుకల్లో పాల్గొన్న బీటెక్ రవి

ప్రజాభూమి, వేంపల్లె




ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక పట్టణంలో ఆదివారం నిర్వ హించిన విందు కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి పాల్గొన్నారు. స్థానిక కాపు వీధిలో టిడిపి నాయకుడు ఎద్దుల శేషారెడ్డి ఆధ్వర్యంలో విందు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ఉగాది పండుగ తెలుగు ప్రజల సాంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ కొత్త ఆశయాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజలతో కలిసి పనిచేసి అభివృద్ధి దిశగా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, జిల్లా టిడిపి మాజీ కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి, జనసేన పార్టీ నాయకుడు దాసరి రవిశంకర్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నాం..

### -ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి

మదనపల్లె ప్రజా భూమి



నియోజకవర్గం పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.సోమవారం తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడం ఎమ్మెల్యేగా తన బాధ్యత అన్నారు.నియోజకవర్గంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ఇబ్బందులను నేరుగా తెలుసుకుంటూ వాటిని పరిష్కరించడానికి నిర్విరామంగా పనిచేస్తున్నామని తెలిపారు.ఇప్పటికే నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు.ఒకవైపు జిల్లాస్థాయి అధికారులు,మరోవైపు తాము ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తున్నట్లు వెల్లడించారు.క్షేత్రస్థాయిలో అధికారులు,సచివాలయ సిబ్బంది ప్రజాసమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.అనంతరం ప్రజలు అందించిన అర్జీలను సంబంధిత అధికారులకు అందించి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

## బ్రహ్మంగారి ఆలయంలో నవగ్రహ ప్రతిష్ఠాపన వార్షికోత్సవం

ఘనంగా అన్నదానం



ప్రజాభూమి, సిద్దవటం: మండలంలోని పార్వతీపురం గ్రామంలో వెలసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో సోమవారం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఆలయ ప్రాంగణంలో నవగ్రహ విగ్రహాలను ప్రతిష్ఠించి మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక నవగ్రహ పూజలు, అభిషేకాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుడు అవ్వారు వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ.. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని స్వామివారికి విశేష అర్చనలు చేశామని, అనంతరం భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వేడుకలో ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

## పవన్ కళ్యాణ్ ఆశయాలే ఊపిరిగా..

### సభ్యత్వ నమట్టదుతో దూసుకుపోతున్న అతికారి క్రిష్ణ

ప్రజాభూమి, సిద్ధవటం:



జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం రాజంపేట నియోజకవర్గంలో ఉధృతంగా కొనసాగుతోంది. పార్టీ ఆదేశాలను సవాల్‌గా తీసుకున్న రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త అతికారి క్రిష్ణ, ఇప్పటికే సుమారు 9000 వేల సభ్యత్వాలను విజయవంతంగా పూర్తి చేశారు. సోమవారం సిద్ధవటంలో మీడియాతో మాట్లాడిన ఆయన, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికీ తిరిగి పార్టీ విధివిధానాలను వివరిస్తూ, త్వరలోనే 10,000 సభ్యత్వాల మార్కును చేరుకుంటామని అతికారి క్రిష్ణ ధీమా వ్యక్తం చేశారు. జనసైనికులు, వీరమహిళలు మరియు పార్టీ నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని సభ్యత్వం వలన కలిగే ప్రయట్లజనాలను వివరిస్తూ తమ శక్తివంచన లేకుండా కృషి చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. సభ్యత్వ నమోదుకు ఈనెల 24వ తేదీ వరకు మాత్రమే గడువు ఉందని ఆయన గుర్తు చేశారు. ఇంకా సభ్యత్వం తీసుకోని వారు తమ ఆధార్ కార్డు, ఫోటో, ఫోన్ నంబర్ మరియు నామినీ ఆధార్ వివరాలను అందించి తక్షణమే సభ్యత్వం పొందాలని ఆయన కోరారు. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో రాజంపేట గడ్డపై జనసేన జెండాను రెపరెపలాడిస్తామని ఈ సందర్భంగా అతికారి కృష్ణ పునరుద్ఘాటించారు.

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు

ప్రజాభూమి, సిద్ధవటం:



రాజంపేట టీడీపీ అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు అన్నారు. సోమవారం సిద్ధవటం మండలంలోని మాధవరం, పార్వతీపురం, బందారుపల్లె గ్రామాల్లో "అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్" కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు. నేరుగా రైతుల ఇళ్ల వద్దకే వెళ్లి, వారికి 'అన్నదాత సుఖీభవ' నిధులు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలు, ఎదుర్కొంటున్న సాధకబాధలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెగడ హరిప్రసాద్, మురళి రాయల్, చీరాల సుబ్బరాయుడు, జానపాటి సుబ్బరాయుడు, కరమళ్ళ భాష, కమాల్ బి, సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనసేన నేత ఎల్లటూరు శ్రీనివాసరాజు




ప్రజాభూమి, ఒంటిమిట్ట: మండలంలోని మాధవరం గ్రామంలోని బోడగల వంశీయుల శ్రీరామ మందిరంలో సోమవారం శ్రీరామ కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి గ్రామ ప్రజలు, భక్తులు వందలాదిగా తరలివచ్చారు. బోడగల కుటుంబీకుల ఆహ్వానం మేరకు రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ ఇంచార్జ్ ఎల్లటూరు శ్రీనివాసరాజు ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కొమరా వెంకట నరసయ్య, మామిళ్ళ ఈశ్వరయ్య, నందిమండలం శ్రీనివాసరాజు, డాక్టర్ గాదె శివకుమార్ పాల్గొన్నారు. అలాగే మాధవరం గ్రామానికి చెందిన ప్రముఖులు చింతగింజల సుబ్రమణ్యం, బోడగల చంద్రబాబు, సూర్యబాబు, రామ్మోహన్, మాజీ జెడ్పిటిసి అనంతరామయ్య, బోడగల హరి తదితరులు పాల్గొని కల్యాణాన్ని తిలకించారు.

## అక్రమ ప్రహరీ నిర్మాణాన్ని తొలగించండి

### -తహసిల్దారుకు విన్నవించిన వినాయక్ నగర్ వాసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రజలు రాకపోకలు సాగించే రహదారికి అడ్డంగా నిర్మించిన ప్రహరీని వెంటనే తొలగించాలని హిందూపురం రూరల్ మండల పరిధిలోని వినాయక్ నగర్ కు చెందిన కాలనీ వాసులు విన్నవించారు. ఈ మేరకు సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తహసిల్దార్ వెంకటేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, తమ పంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 105–2ఏ 30 కుటుంబాలకు ప్రభుత్వం ఇంటి పట్టాలు, ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అయితే హనుమంతరాయప్ప అనే వ్యక్తి ఖాళీ స్థలంలో ఇల్లు కట్టుకుని ప్రజలు రాకపోకలు సాగించేందుకు అవకాశం లేకుండాప్రహరీని నిర్మించడం జరిగిందన్నారు. ఈ విషయమై తాము సచివాలయ కార్యదర్శులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి ఫలితం లేకపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకొని ప్రహరీని తొలగించి ప్రజలు రాకపోకలు సాగించేందుకు అవకాశం కల్పించాలని కాలనీవాసులు కోరారు. ఈ కార్యక్రమంలో కిష్టప్ప, ముద్దమ్మ, నాగరత్నమ్మ, రమేష్, గంగాధరప్ప, రామాంజి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు

8

మంగళవారం 24 మార్చి 2025

## అట్టహాసంగా తిరుపతి పార్లమెంట్ కార్యాలయ నూతన ప్రారంభోత్సవం

### - పాల్గొన్న తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

**హాజరైన తిరువతి పార్లమెంట్ వరిధిలోని నియోజకవర్గాల ఎమ్మెల్యే లు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,కురుగొండ్ల రామకృష్ణ, పాశం సునీల్ కుమార్, రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ లు, రాష్ట్ర నాయకులు, పార్లమెంట్ కమిటీ సభ్యులు.**

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిరుపతి నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్లమెంట్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తుడా ఛైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, అతిధిలో కలిసి



కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యాలయానికి విచ్చేసిన తుడా ఛైర్మన్ కి పార్టీ శ్రేణులు, అభిమానులు పూర్ణకుంభంతో, గజమాలలతో ఘనస్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య డాలర్స్



దివాకర్ రెడ్డి . ప్రత్యేక పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి,పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు కి .నివాళులు అర్పించి, నూతన కార్యాలయంలోనికి అడుగుపెట్టిన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి లు. ఈ కార్యక్రమంలో తెదేపా తిరుపతి పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల ఎమ్మెల్యే లు, పలువురు కార్పొరేషన్ ఛైర్మన్ లు, రాష్ట్ర నాయకులు, పార్లమెంట్ సభ్యులు, ముక్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి మండలంలో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలి

### - రైతుల రక్షణకు ఆర్‌టిఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.



రైతుల సంక్షేమం దృష్ట్యా తిరుపతి జిల్లాలో ప్రతి మండలంలో ప్రభుత్వ ఖర్చులతో ఆధునిక శీతల గిడ్డంగులు (కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు) ఏర్పాటు చేయాలని (ఆర్‌టిఐ) ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ వ్యవస్థాపకుడు పొన్నా రవికుమార్ డిమాండ్ చేశారు.జిల్లాలో పండ్లు, కూరగాయలు వంటి నశ్వర వ్యవసాయ ఉత్పత్తులు విస్తృతంగా పండుతున్నప్పటికీ,



సరైన నిల్వ సదుపాయాలు లేకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణ అవసరాల వల్ల రైతులు తక్కువ ధరలకు పంటలను విక్రయించాల్సి వస్తోందని తెలిపారు.ప్రతి మండలంలో కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు ఏర్పాటు చేస్తే పంటలను ఎక్కువకాలం భద్రపరచడం సాధ్యమవుతుందని, మార్కెట్‌లో ధరలు అనుకూలంగా ఉన్న సమయంలో విక్రయించే అవకాశం రైతులకు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. దీంతో పంట నష్టం తగ్గడంతో పాటు మధ్యవర్తులపై ఆధారపడే పరిస్థితి కూడా తగ్గుతుందని అన్నారు.ఈ చర్య రైతుల ఆదాయాన్ని పెంచడమే కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడుతుందని వెల్లడించారు. కావున ఈ విషయాన్ని అత్యవసరంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆయన విజ్ఞప్తి చేశారు.

## శెట్టిబలిజ జాతి పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి -- ఘన నివాళులు

### - జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి




శెట్టిబలిజ జాతి పితామహుడు శ్రీ దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా తిరుపతి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి డీఆర్‌ఓ నరసింహులుతో కలసి జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., శెట్టిబలిజ సమాజ అభ్యున్నతికి దొమ్మేటి వెంకటరెడ్డి గారు చేసిన సేవలు అపారమని కొనియాడారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు విద్యా, సామాజిక చైతన్యం కల్పించడంలో ఆయన చూపిన దార్శనికత ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. విద్యా ప్రాధాన్యతను గుర్తించి పాఠశాలలు, గ్రంథాలయాలు స్థాపించడం ద్వారా సమాజంలో అవగాహన పెంపొందించడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. సమానత్వం, స్వాభిమానం, సామాజిక న్యాయం కోసం ఆయన జీవితాంతం పోరాడిన మహనీయుడిగా స్మరించారు. ప్రస్తుత తరాలు ఆయన ఆదర్శాలను అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ డీడీ భరత్ కుమార్ రెడ్డి, సంఘం నాయకులు, ఇతర సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూర్ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:

చిత్తూర్ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలోని నగర/పుర పాలక సంఘాల పాలక వర్గాలకు గడువు ముగియడంతో ఆయా మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో చిత్తూరు నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా నియమితులైన జిల్లా కలెక్టర్ సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ పి నరసింహ ప్రసాద్ కలెక్టర్ కి పుష్పగుచ్చాలు అందించారు.



## చంద్రగిరిలో అట్టహాసంగా సర్పంచ్‌ల అభినందన సభ..

- పంచాయతీల్లో ఐదేళ్ల ప్రజా సేవకు ఆత్మీయ సత్కారం..
- జగనన్న పాలనలో రూ.978 కోట్లతో అభివృద్ధి జరిగింది
- అధికారం కోసం కాకుండా అభివృద్ధి కోసం పనిచేశారు..
- సర్పంచ్ పదవి ముగియగానే జగనన్నకు సైనికులవ్వాలి..
- సర్పంచ్ ల అభినందన సభలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ..!




ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:



చంద్రగిరి నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీలను అభివృద్ధిలో పరుగలు పెట్టించాం.. గత ఐదేళ్ల జగనన్న పాలనలో రెండేళ్ల పాటు కరోనాతో కాలం గడిచిపోయినా కేవలం మూడేళ్లలో భవిష్యత్తు తరాలు చెప్పుకునేంతలా పల్లెల్లో అభివృద్ధి పనులు పూర్తి చేశాం.. రూ.978 కోట్లు ఖర్చు చేసి 5096 అభివృద్ధి పనులను పూర్తి చేసి అందరికీ అదర్శంగా నిలిచాం.. గెలుపు, ఓటమిలు సహజం.. చేసిన అభివృద్ధి మాత్రం కళ్ల ముందరే కనబడుతుంది.. ఇప్పుడు సర్పంచ్ లుగా వున్న పేర్లు తరతరాలు గుర్తుండిపోతాయి.. అధికారం కోసం కాకుండా అభివృద్ధి కోసమే పనిచేసిన సర్పంచ్ ల సహకారం మరువలేనిది.. సర్పంచ్ ల మంచి పేరు తెచ్చుకున్న వారంతా పదవి ముగియగానే జగనన్నకు సైనికులుగా మారి క్షేత్ర స్థాయిలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలి.. ఐదేళ్ల ప్రజా సేవకు ఆత్మీయ సత్కారం చేస్తున్నాం." అంటూ రాష్ట్ర వైఎస్ఆర్సీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ మాజీ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు.



చంద్రగిరి మండలం, తొండవాడ పంచాయతీ ముక్కోటి ఆలయ సమీపంలోని నారాయణీ గార్డెన్స్ కల్యాణ మండపంలో సర్పంచ్ ల అభినందన సభను అట్టహాసంగా నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాల నుంచి సుమారు 90 మంది సర్పంచ్ లు ఆ సభకు హాజరై చెవిరెడ్డి కుటుంబం నుంచి ఆత్మీయ సత్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మాట్లాడుతూ తన కుటుంబంలో ఒక భాగమైన సర్పంచ్ లను అభినందనించడం ఆనందంగా ఉందన్నారు. సర్పంచ్ ల పదవీ కాలం ముగిసినా వారి పేరు చిరస్థాయిగా నిలబడేలా అభివృద్ధి చేయడం జరిగిందని, ప్రతి పంచాయతీలో రూ.5 నుంచి రూ.10 కోట్లు వరకు ఖర్చు చేశామన్నారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ లు సహకారం మరువలేనిదన్నారు. సర్పంచ్ ల పదవీకాలం ముగిసిన తరువాత తలెత్తుకునేలా అభివృద్ధి చేశామే తప్ప ఎక్కడా తప్పు చేయలేదన్నారు. సర్పంచ్ ల కీర్తి ప్రతిష్టలు భవిష్యత్తు తరాలు చెప్పుకుంటాయని, చంద్రగిరి నియోజకవర్గ చరిత్రలో ఇంతలా అభివృద్ధి పరుగులు పెట్టించిన దాఖలాలు లేవన్నారు. నేటి సర్పంచ్ లే.. రేపటి జగనన్న సైనికులు ఇప్పుడు సర్పంచ్ గా వున్న వారంతా ఏప్రిల్ 2వ తేదీ తరువాత పదవీ కాలం ముగియడంతో ఇంటికి పరిమితం కాకుండా జగనన్నకు సైనికులుగా మారాలన్నారు. జగనన్న నాయకత్వంలో ఆ పార్టీ అండతో ఐదేళ్ల పాటు సర్పంచ్ గా సేవలు అందించిన వారంతా తిరిగి జగనన్నను అధికారంలోకి తీసుకు వచ్చేంత వరకు పోరాడాలని సూచించారు. గత రెండేళ్ల క్రితం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అధికారం పోయినా సర్పంచ్ గా వున్న వారు ఎవ్వరు పక్కచూపులు చూడక ప్రజా సేవలు తరించడం అభినందనీయమన్నారు. జగనన్న నాయకత్వంలో పనిచేసిన వారు ఎవ్వరైనా పోరాటాలతో ముందుకు సాగుతారే తప్ప ప్రలోభాలకు లొంగరని, కూటమి పెద్దల కుట్రలను ఐక్యంగా ఎదుర్కొందామని చెవిరెడ్డి సూచించారు.

**ఎన్నికల్లో ఏదో జరిగింది.. :**గత ఎన్నికల్లో పోలింగ్ కేంద్రంలోకి వెళ్లిన ఒక మనిషి చేతికి సిరా చుక్క పెట్టుకున్నప్పటి నుంచి ఎమ్మెల్యే, ఎంపీలకు ఓటు వేసి బయటకు రావాలంటే 6 నుంచి 7 నిమిషాల సమయం పడుతుందని, పోలింగ్ జరిగన రోజు ఉదయం 7గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ఓటింగ్ అలాగే జరిగినా రాత్రి 11గంటల నుంచి మరుసటి రోజు తెల్లవారు జామున 2గంటల వరకు ఒక నిమిషానికి మూడు ఓట్లు పడిననట్టుగా ఎన్నికల కమీషన్ చెప్పిన లెక్కల ప్రకారం నిర్ధారణ అవుతోందన్న చర్చ టీవీ డిబేట్లలో వేగంగా జరుగుతోందని చెవిరెడ్డి అన్నారు. అలా ఎలా జరుగుతుందని మనం కూడా ఒక్క సారి ఆలోచించాలని, ఆ ప్రకారం చూస్తే జనం మనల్ని ఓడించలేదన్న విషయం స్పష్టంగా అర్థమవుతోందన్నారు. ఎన్నికల్లో ఫలితాలు ఎలా వచ్చిన స్వీకరించగల దమ్ము వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఉంది కనుకనే ఓటమి నుంచి త్వరగా బయటకు వచ్చి ప్రజల పక్షాన నిలబడ్డామన్నారు. కుట్రలు, కుతంత్రాలు, మాయా జాలంతో గెలిచిన వారు ప్రజల ముందు ఎప్పటికైనా దోషులుగా నిలబడక తప్పదని హెచ్చరించారు.

**అభివృద్ధికి ప్రతీకలుగా నిలిచారు..:** చంద్రగిరి నియోజకవర్గంలోని సర్పంచ్లు అధికారానికి కాక అభివృద్ధికి ప్రతీకలుగా నిలిచారని చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్పష్టం చేశారు. పల్లెల్లో వారు చేసిన అభివృ ద్ధి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని, గ్రామాలను ఇంత గొప్పగా కూడా అభివృద్ధి చేయవచ్చా..? అన్న సందేహం వచ్చేలా చేసి చూపించామన్నారు. ఇప్పుడుఅధికారంలోకి వచ్చిన వారు ప్రారంభోత్సవాలు చేసుకునేందుకు రెండేళ్లు సమయం పట్టేంతలా అభివృద్ధి చేయగలిగామంటే అదంతా సర్పంచ్ల సహకారమేనన్నారు. ఇదంతా ఒక చరిత్రగా మగిలుతుందని, చంద్రగిరిని అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలిపిన ఘనత సర్పంచ్ కే దక్కుతుందన్నారు. సిమెంటురోడ్లు, రచ్చబండలు, గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, కల్యాణ వేదికలు, కర్మక్రియల భవనాలు, యోగ, ధ్యాన మందిరాలు, మహిళా భవనాలు ఇలా చెప్పలేనంతగా అభివృద్ధి చేసి చూపడం చంద్రగిరి చరిత్రలో ఎన్నడూ జరగలేదన్నారు. చివరగా రాష్ట్ర వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ల స్థానం చాలా గొప్పదని, ఏ పల్లెకు వెళ్లినా చేసిన అభివృద్ధి కళ్ల ముందు కనబడుతోందన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని చెప్పుకోలేక పోయామని, వచ్చే స్థానిక ఎన్నికల్లో ఇప్పుడున్న సర్పంచ్లు తిరిగి పోటీ చేస్తే ఖచ్చితంగా గెలుస్తారన్న నమ్మకం తనకుందన్నారు. సర్పంచ్లుగా పదవీ కాలం ముగిసిన తరువాత పార్టీకీ సేవ చేయడానికి అందరూ సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచ్ కుటుంబీకులు పాల్గొన్నారు.

## పలుచోట్ల అంగన్వాడీ కేంద్రాలను అకస్మాత్తుగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని ..

ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుంది : ఎమ్మెల్యే పులివర్తి నాని. చంద్రగిరి మండలం పనపాకం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటుగా మంచి భోజనం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే . ఖచ్చితంగా విద్యార్థులకు రోజువారి మెనూ ను వడ్డిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేసిన ఎమ్మెల్యే



. పాఠశాలలో విద్యార్థులతో పాటుగా మధ్యాహ్నభోజనం చేసి, తను తిన్న ప్లేటును స్వయంగా కడిగి ... ఆహార నాణ్యత , ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరుపై ఆరా తీసిన ఎమ్మెల్యే. సమీపంలోని అంగన్వాడి కేంద్రాన్ని తనకి చేసి... హాజరు పట్టికను పరిశీలించిన ఎమ్మెల్యే పులివర్తి నాని. చంద్రగిరి మండలం పరిధిలోని పనపాకం పంచాయతీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నన భోజన పథకంను ఎమ్మెల్యే పులివర్తి నాని . ఆకస్మిక తనిఖీ చేశారు. అధికారులకు సిబ్బందికి ఎటువంటి సమాచారం లేకుండా పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తున్న తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలోని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం తయారు చేసే వంటగదిని పరిశీలించి, ఆహార నాణ్యతను చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ . ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తయారు చేయాలన్నదే వారి లక్ష్యం అని తెలిపారు. అందులో భాగంగానే నియోజకవర్గ పరిధిలోని పనభాకం ప్రభుత్వ పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మిక తనిఖీ చేస్తున్నానని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని 340 పాఠశాలలో సుమారు 50 వేల



పాఠశాలలకు మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు . కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు తీసుకున్న రోజు నుంచి విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వడ్డించి... విద్యార్థులతో కలసి భోజనం చేసి తను తిన్న ప్లేటును తనే స్వయంగా కడిగి పిల్లలకు ఆదర్శంగా నిలిచారు. విద్యార్థులతో కొంతసేపు ముచ్చటించిన ఎమ్మెల్యే .డొక్కా సీతమ్మ



భోజనపథకం గూర్చి, సిబ్బంది వడ్డిస్తున్న తీరు, ఆహార నాణ్యత తో పాటుగా ఉపాధ్యాయులు ఎలా బోధిస్తున్నారు అన్నవాటిపై వాకబు చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం సమీపంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి హాజరు పట్టికను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## శభాష్ వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ......

ప్రజా భూమి ప్రతినిధి వెంకటగిరి.



ఈ కూరలు మీరైతే తింటారా ?- చాలీచాలని భోజనం పెట్టి విద్యార్థునుల కడుపు మాడ్చే హక్కు మీ కెవరిచ్చారు ఇది పప్పా...లేక రసమా?మీ బిడ్డలైతే ఇలానే వడ్డిస్తారా? 450 విద్యార్థునులు ఉంటే వందమందికి సరిపడేలా కూరలు చేస్తే విద్యార్థునులు ఏలా తినాలి, మరీ ఇంత దారుణమా? చదువుకొనే పిల్లలు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో సీఎం బ్రహ్మండంగా మెనూ ఇస్తే ఇక్కడ మీరు చేస్తున్నదేంటి, మేనూకీ మీరు పెట్టే భోజనానికి ఏమైనా సంబంధం ఉందా? ఉదయం విద్యార్థునులకు పాలు, గుడ్డు, స్నాక్స్ ఇవ్వాల్సి ఉండగా ఇక్కడ అవేమీ విద్యార్థునులకు అందడంలేదని ఎమ్మెల్యే మండిపడ్డారు. పప్పు రసంలా ఉంది ,ఆకుకూరల్ని, చాలీచాలని తాళింపు, అంతా చూస్తే 450 మందికి గాను వందమందికి కూడా సరిపడే కూరలు లేవు. మరీ ఇంతదారుణమా? ఇంత జరుగుతుంటే ప్రిన్సిపాల్ ఏం చేస్తున్నట్టు రాత్రి చేసిన రసాన్ని ఇప్పుడు పెడుతున్నారు. డక్కిలి బాలయోగి బాలికల గురుకుల కళాశాలలో జరుగుతున్న దారుణాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఆయన కూడా ఇక్కడి గురుకుల కళాశాలను తనిఖీ చేయమని కోరుతాం. గురుకుల కళాశాలలో పనిచేస్తున్న వారందరిని ప్రక్షాళన చేసి మంచి ఉద్యోగస్తులను నియమించి విద్యార్థునులకు మంచి ఆహారం అందేలా చర్యలు తీసుకుంటాం. ఇప్పుడున్న భోజన ఏజేన్సీని పూర్తిగా రద్దుచేసి కొత్తవారికి అప్పగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. డక్కిలి బాలికల గురుకుల కళాశాలను వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ . సోమవారం ఆఖస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా



వెలుగు చూసిన దారుణాలు అన్నీ ఇన్నీకావు. డక్కిలి మండల కేంద్రం నందు బాలయోగి బాలికల గురుకుల కళాశాలలో విద్యార్థినులకు అందిస్తున్న భోజన నాణ్యత డొల్లతనం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అఖస్మిక తనిఖీ తో బట్టబయలైంది. సోమవారం డక్కిలి మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా విజ్ఞప్తుల దినం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మధ్యహ్నం వంటిదంట సమయానికి డక్కిలిలోని బాలికల గురుకుల కళాశాలను ఆకస్మికంగా కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో జరుగుతున్న అనేక లోపాలు బహిర్గతం అయ్యాయి. విద్యార్థినులకు అందిస్తున్న ఆహారం అత్యంత నాసిరకంగా ఉండటంతో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ . ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇది పప్పా లేక రసమా? మీ పిల్లలకు ఇలాగే వడ్డిస్తారా?" అంటూ సిబ్బందిని నిలదీశారు. 450 మంది విద్యార్థినులు ఉన్నప్పటికీ వందమందికి సరిపడేలా మాత్రమే కూరలు వండుతున్నారని గుర్తించారు. చాలీచాలని పరిమాణంలో, తక్కువ తాళింపు తో వండిన ఆకుకూరలు, రసంలా ఉన్న పప్పు చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మెరుగైన మెనూను అమలు చేస్తున్నప్పటికీ, ఇక్కడ మాత్రం ఆచరణలో విఫలమవుతున్నారని విమర్శించారు. ఉదయం ఇవ్వాల్సిన పాలు, గుడ్లు, స్నాక్స్ విద్యార్థినులకు అందడం లేదని వెల్లడించారు. అంతేకాకుండా, రాత్రి మిగిలిన రసాన్ని మళ్లీ వడ్డిస్తున్నారని ఆరోపించారు. ఇంత జరుగుతున్నప్పటికీ ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, గురుకుల కళాశాలలో జరుగుతున్న దారుణాలపై సమగ్రంగా విచారణ జరిపించమని కోరుతామని తెలిపారు. గురుకులంలో పనిచేస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకుని, అవసరమైతే ప్రక్షాళన చేసి, సమర్థులైన ఉద్యోగులను నియమించాలని సూచించారు. ప్రస్తుత భోజన సరఫరా సంస్థను రద్దు చేసి, కొత్త సంస్థకు బాధ్యతలు అప్పగించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యంపై ఇలాంటి నిర్లక్ష్యం కొనసాగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, మాధవయ్యపాలెం పి ఎ సి ఎస్ అధ్యక్షులు, మండల ఎంపీపీ, మండల వైస్ ఎంపీపీ, తహసీల్దార్, మండలం క్లస్టర్ ఇంచార్జీ, యూనిట్ ఇంచార్జీలు మండల ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# “భగత్ సింగ్ ఆశయ సాధనలో స్విమ్స్ కార్మికుల పోరాటం”

## “25వ రోజు దీక్షా శిబిరంలో ఘన నివాళి”

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

స్విమ్స్ కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం సాగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారంతో 25వ రోజుకు చేరుకున్నాయి. అమరవీరులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతిని పురస్కరించుకుని దీక్షా శిబిరంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్మికులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రమజీవుల హక్కుల కోసం, గౌరవప్రదమైన జీవనం కోసం భగత్ సింగ్ చూపిన పోరాట స్ఫూర్తితోనే తమ ఉద్యమం కొనసాగుతుందని ప్రతినబూనారు. యాజమాన్య వైఖరిని ఎండగడుతూ, శానిటేషన్ పేరుతో కార్మికులను అవమానించే పద్ధతులను మానుకోవాలని, వేతనాల పెంపుతో పాటు తమ డిమాండ్లు నెరవేరే వరకు రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్విమ్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. వేణుగోపాల్ మాట్లాడుతూ, కార్మికులు గత 25 రోజులుగా శాంతియుతంగా దీక్షలు చేస్తున్నా యాజమాన్యం కనికరించకపోవడం వారి నిర్లక్ష్య ధోరణికి పరాకాష్ట అని మండిపడ్డారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేయడం ద్వారా వారి జీవనోపాధిని సంక్షోభంలోకి నెట్టడం అన్యాయమని విమర్శించారు. దశాబ్దాలుగా సంస్థను నమ్ముకుని పనిచేస్తున్న కార్మికుల పట్ల కనికరం లేకుండా వ్యవహరించడం సరికాదని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఈ పోరాటం కేవలం ఆర్థిక ప్రయోజనాల కోసమే కాదని, ఆత్మగౌరవం కోసం జరుగుతున్న యుద్ధమని నాయకులు ఉద్ఘాటించారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా గళమెత్తడం ప్రతి కార్మికుడి బాధ్యత అని, స్విమ్స్ యాజమాన్యం అనుసరిస్తున్న మొండి వైఖరిని ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు. చాలీచాలని వేతనాలతో కుటుంబాన్ని పోషించుకోలేక కార్మికులు అల్లాడుతున్నా, కనీస మానవత్వం చూపని



అధికారుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. మరోవైపు, కార్మిక వర్గం కేవలం తమ సమస్యలకే పరిమితం కాకుండా, సామాజిక రుగ్మతలపై కూడా స్పందించాల్సిన అవసరం ఉందని వేణుగోపాల్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ మాఫియా వల్ల యువత భవిష్యత్తు చిన్నాభిన్నం అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లాకు చెందిన పెంచలయ్య కుటుంబం డ్రగ్స్ మాఫియా చేతుల్లో బలైన ఘటన అత్యంత బాధాకరమని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా సమాజం మేల్కోవాలని, ఆ కుటుంబానికి స్విమ్స్ కార్మికులందరూ అండగా నిలవాలని కోరారు. బాధిత పెంచలయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు కార్మికులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని, అది మన సామాజిక బాధ్యత అని వేణుగోపాల్ గుర్తుచేశారు. గంజాయి, డ్రగ్స్ వంటి మహమ్మారులను సమాజం నుండి తరిమికొట్టేందుకు కార్మికులు చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని, మన పిల్లల భవిష్యత్తును కాపాడుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఒక సామాజిక సైనికుడిలా మారి, ఇటువంటి అరాచక శక్తులపై పోరాటం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రవి, సూరి, మారి ముత్తు, గోపి, బాలకృష్ణ, మునికృష్ణ, వెంకటేష్, భాను, ధన భాగ్యం, రెడ్డి కుమారి, సుభాషిని, దీప, మమత తదితరులు పాల్గొన్నారు. కార్మికుల ఐక్యతే తమ బలమని, హక్కులు సాధించే వరకు విశ్రమించేది లేదని, భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు ఈ సందర్భంగా ఉద్ఘాటించారు.

# యువతకు నైపుణ్యాభివృద్ధిలో స్థానిక పరిశ్రమల భాగస్వామ్యం పెంచాలి - పార్లమెంటులో ఎంపీ గురుమూర్తి డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిరుపతి జిల్లాలో పరిశ్రమల భాగస్వామ్యం తక్కువగా ఉండటం వల్ల యువతకు అందుతున్న శిక్షణ అవకాశాలు తగ్గుతున్నాయనే అంశాన్ని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి లోక్‌సభలో ప్రస్తావించడం ద్వారా కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. నేషనల్ అప్రెంటిస్ ట్రైనింగ్, ప్రమోషన్ స్కీమ్ కింద తిరుపతి జిల్లాలో పరిశ్రమలు ఆశించిన స్థాయిలో ముందుకు రావడం లేదని ఆయన సభ దృష్టికి తీసుకెళ్లారు. ఈ పథకాల ద్వారా విద్యార్థులు చదువు పూర్తయ్యాక పరిశ్రమల్లో ప్రత్యక్ష అనుభవం పొందే అవకాశాలు కల్పించాల్సి ఉండగా, స్థానికంగా పరిశ్రమల పాల్గొనడం పరిమితంగా ఉండటం వల్ల యువతకు నష్టం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ ప్రశ్నకు సమాధానంగా కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి డాక్టర్ సుకాంత మజుందార్ మాట్లాడుతూ, ప్రస్తుతం తిరుపతి జిల్లాలో కేవలం 28 కంపెనీలు మాత్రమే నేషనల్ అప్రెంటిస్ ట్రైనింగ్, ప్రమోషన్ స్కీమ్ కింద నమోదు అయి ఉన్నాయని తెలిపారు. పరిశ్రమల భాగస్వామ్యాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోందని, ముఖ్యంగా నమోదు ప్రక్రియను పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా సులభతరం చేయడం, సెంట్రలైజ్డ్ రిజిస్ట్రేషన్ విధానం అమలు చేయడం, అప్రెంటిస్ కాంట్రాక్టులు, స్టైపెండ్ చెల్లింపులు, మానిటరింగ్ వంటి ప్రక్రియలను డిజిటల్ రూపంలో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వివరించారు. ప్రత్యేకంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఈ పథకాలలో సులభంగా భాగస్వామ్యం కావడానికి థర్డ్ పార్టీ అగ్రిగేటర్లను నియమించి, రిజిస్ట్రేషన్, కంప్లయన్స్, నిర్వహణ వంటి అంశాల్లో సహాయం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. అదనంగా పరిశ్రమలు స్వయంగా బేసిక్ ట్రైనింగ్ అందించే అవకాశాన్ని కూడా కల్పించినట్లు చెప్పారు. ఈ పథకాల అమలును పర్యవేక్షించేందుకు మానిటరింగ్ వ్యవస్థను బలోపేతం చేసినట్లు వెల్లడించారు. అప్రెంటిస్ అవకాశాలపై విద్యార్థులు, ఉద్యోగార్థులకు అవగాహన కల్పించేందుకు వర్క్‌షాప్‌లు, స్టేక్‌హోల్డర్ సమావేశాలు నిర్వహించడంతో పాటు ప్రధాన్ మంత్రి నేషనల్ అప్రెంటిస్ మేళా వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఎంపీ వ్యాఖ్య : అయితే తిరుపతి జిల్లాలో పరిశ్రమల భాగస్వామ్యం ఇంకా తక్కువగానే ఉండటంపై ఎంపీ గురుమూర్తి ఆందోళన వ్యక్తం చేస్తూ, స్థానికంగా మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, పరిశ్రమలకు ప్రోత్సాహకాలు కల్పించడం, యువతకు ఎక్కువ అవకాశాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ పథకాల ద్వారా తిరుపతి జిల్లాలోని యువతకు మెరుగైన నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 294 అర్జీలు

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి -జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవింద రావు

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవింద రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా జాయింట్ కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీదారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శివ శంకర్ నాయక్, రోజ్మాండ్ , అనురాధ డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు.



శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవెన్యూ -183, రూరల్ పావర్టీ -22, పోలీస్ -16, పంచాయతీరాజ్- 14, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ -8, సివిల్ సప్లై- 7, సర్వే -6, వ్యవసాయ శాఖ -4, జల వనరుల శాఖ- 4, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ -4, పబ్లిక్ హెల్త్ -4, స్కూల్ ఎడ్యుకేషన్- 2 , సివిల్ సప్లై కార్పొరేషన్ -2, అటవీశాఖ- 2, హౌసింగ్ కార్పొరేషన్ -2, రూరల్ వాటర్ సప్లై- 1, బీసీ వెల్ఫేర్- 1, ఎక్సైజ్ - 1, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ -1, సెకండరీ హెల్త్ -1, భూగర్భ గనుల శాఖ -1, రిజిస్ట్రేషన్ శాఖ -1, రూరల్ డెవలప్మెంట్ -1, గురుకుల పాఠశాల శాఖ- 1, పట్ట నిర్మాణ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్- 1, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్- 1, విద్యుత్ శాఖ -1, స్వర్ణ గ్రామం /స్వర్ణ వార్డు శాఖ- 1, సమగ్ర శిక్ష -1 వెరసి మొత్తం 294 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.



# ముస్లింపాలెంలో పంచాయితీ భవనానికి సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం భూమిపూజ

ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం



ప్రజలకు సేవ చేయడమే తన జీవిత లక్ష్యమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. సోమవారం వరదయ్య పాలెం మండలం ముస్లీంపాలెం కు చేరుకొని నూతనంగా నిర్మించనున్న పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అనంతరం అనారోగ్య సమస్యతో శాస్త్ర చికిత్స చేసుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వరదయ్యపాలెం టీడీపీ నేత నిర్మల్ తండ్రి బాలసుందరం ను ఎమ్మెల్యే పరామర్శించారు. బాలసుందరం త్వరగా కోలుకొని మళ్లీ ప్రజా జీవితంలోకి రావాలని ఎమ్మెల్యే ఆదిమూలం ఆకాంక్షించారు.అక్కడ నుండి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కు ఎమ్మెల్యే చేరుకొని మధ్యాహ్న భోజనం ను పరిశీలించి ఉపాధ్యాయులకు, మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని, అలాగే మెనూ ప్రకారం రోజు భోజనం పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా సత్యవేడు నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించేలా కృషి చేస్తున్నామని, అలాగే అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నాయుడుపేట కోట ప్రయాణికుల కష్టాలు

## గంటల తరబడి నిరీక్షణతో నరకయాతన

ప్రజాభూమి ప్రతినిధి
నాయుడుపేట టౌన్




నాయుడుపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ కోట వెళ్లే ప్రయాణికుల పాలిట శాపంగా మారుతోంది. నెల్లూరు జిల్లాలోని ముఖ్య కేంద్రమైన కోటకు వెళ్లేందుకు ప్రయాణికులు గంటల తరబడి పడిగాపులు కాయాల్సి రావడం నిత్యకృత్యమైంది. ఉదయం వేళ విద్యార్థులు, ఉద్యోగులు సమయానికి వెళ్లలేక ఇబ్బందులు పడుతుంటే, సాయంత్రం వేళ మహిళలు, వృద్ధులు బస్సుల కోసం ఎదురుచూసి అలసిపోతున్నారు. సాధారణంగా ప్రతి అర గంటకు ఒక సర్వీసు ఉండాల్సిన ఈ మార్గంలో, సోమవారం గంటన్నర దాటినా బస్సు జాడ కనిపించకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ బస్సు వచ్చినా, అది అప్పటికే కిక్కిరిసి ఉండటంతో లోపలికి వెళ్లే పరిస్థితి ఉండటం లేదు. దీంతో గత్యంతరం లేక ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను, ఆటోలను ఆశ్రయిస్తున్నారు. బస్సుల కొరతపై డిపో అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం ఉండటం లేదని, ఇతర ప్రాంతాలకు బస్సులను మళ్లిస్తూ కోట మార్గాన్ని విస్మరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రవాణా శాఖ అధికారులు స్పందించి, రద్దీకి అనుగుణంగా అదనపు సర్వీసులు నడపాలని, ప్రయాణికుల కష్టాలను తీర్చాలని సర్వత్రా విజ్ఞప్తులు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయమై వాకాడు డీఎంను వివరణ కోరగా, కోట-నాయుడుపేట మార్గంలో ఒక బస్సు సర్వీస్ నిలిచిపోవడంతో ఇలా సమస్య ఏర్పడిందన్నారు. మంగళవారం నుండి సమస్య లేకుండా చూస్తామని తెలిపారు.

# ప్రజల సౌకర్యార్థం ఆధార్ సేవలు -ఎంపీడీవో వెంకటరత్నమ్మ

ప్రజాభూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నూతన ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. మండల అభివృద్ధి అధికారిణి వెంకటరత్నమ్మ మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు ఆధార్ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లి సమయం, ఖర్చు వృథా చేసుకుంటూ ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గమనించి సమస్యకు శాశ్వత పరిష్కారంగా స్థానికంగా ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. దీంతో ఇకపై మండల ప్రజలు తమ ప్రాంతానికే చేరువలో ఆధార్ సేవలను సులభంగా పొందే అవకాశం కలిగింది. ఈ కేంద్రంలో ఆధార్ కార్డుకు సంబంధించిన జన్మతేదీ, ఇంటి నంబర్, తండ్రి పేరు, చిరునామా మార్పులు, మొబైల్ నంబర్ అప్‌డేట్ వంటి పలు సేవలను వేగవంతంగా అందించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, మహిళలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. అలాగే గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న కాలనీవాసుల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వారికి ప్రాధాన్యతనిస్తూ సేవలు అందించేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. మండలంలోని ప్రజలందరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆధార్ వివరాలను సరిచేసుకోవాలని ఎంపీడీవో వెంకటరత్నమ్మ సూచించారు. ఈ ఆధార్ కేంద్రం ప్రారంభంతో ప్రజలకు గణనీయమైన ఉపశమనం కలగడంతో పాటు ప్రభుత్వ సేవలు మరింత చేరువవుతున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పరిష్కరించగలిగిన అర్జీలను ఖచ్చితంగా పరిష్కరించాలి -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:



ప్రతి సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ లకు ఎక్కువ శాతం రెవెన్యూ సంబంధిత శాతం అర్జీలు వస్తున్నాయని, అందులో మండల స్థాయిలో పరిష్కరించగలిగిన అర్జీలను ఖచ్చితంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఏ రాజేంద్రన్,ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడెల్, డి ఆర్ ఓ మోహన్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ కరుణ కుమారి,డిప్యూటీ కలెక్టర్ సురేష్ చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం నాణ్యతగా ఉండాలని అయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. గడువు ముగిసేలోగా అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన పి జె ఆర్ఎస్ కార్యక్రమం నందు ప్రజల నుంచి వివిధ సమస్యల పై 80 వినతులు స్వీకరించారు. రెవిన్యూ మరియు సర్వే శాఖ 49, పంచాయతీ రాజ్ 2, పోలీస్ 4, డి ఆర్ డి ఏ 15, సివిల్ సప్లై 2, విద్యుత్ శాఖ 2, అనిమల్ హస్బండ్రీ 2, డ్వామా 2, సోషల్ వెల్ఫేర్ 1, ఎండోమెంట్ 1, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, ఆర్డీ ఓ, డిప్యూటీ కలెక్టర్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల బ్యానర్ను ప్రారంభోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.




వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆర్. గోవిందరావు, ఐఏఎస్ , జాయింట్ కలెక్టర్ మరియు అడిషనల్ డిస్టిక్ మెజిస్ట్రేట్ ఆధ్వర్యంలో వడగాల్పులు మరియు వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేస్తూ బ్యానర్ను ప్రారంభోత్సవం చేయడం జరిగినది. వడదెబ్బ నివారణపై ప్రజలకు సూచనలు డాక్టర్ బి బాలకృష్ణ నాయక్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తెలియజె సారు. వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ సూచి స్తోంది. అధిక ఎండలో ఎక్కువ సేపు ఉండడం వల్ల “వడదెబ్బ” వచ్చే ప్రమాదం ఉంది. ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యగా మారే అవకాశం ఉంది.



**వడదెబ్బ లక్షణాలు:** తల తిరగడం, బలహీనత శరీరం వేడిగా ఉండటం చెమట పట్టకపోవడంవాంతులు, వికారము గుండె వేగంగా కొట్టుకోవడం తీవ్రమైన సందర్భాల్లో అపస్మారక స్థితి నివారణ చర్యలు: మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల మధ్య బయటకు వెళ్లడం తగ్గించాలి. తగినంత నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు వంటి ద్రవాలు ఎక్కువగా తీసుకోవాలి. లైట్ కలర్, సడలైన దుస్తులు ధరించాలి. తలపై టోపీ లేదా గుడ్డతో కప్పుకోవాలి. చిన్నపిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. అత్యవసర పరిస్థితిలో చేయాల్సింది: బాధితుడిని చల్లని ప్రదేశానికి తీసుకెళ్లాలి. చల్లని నీటితో శరీరాన్ని తడపాలి. తక్షణం సమీప ఆసుపత్రికి తరలించాలి. ప్రజలు ఈ సూచనలు పాటించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డాక్టర్ బి బాలకృష్ణ నాయక్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తెలియజె సారు. కార్యక్రమంలో డాక్టర్ బి బాలకృష్ణ నాయక్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, డాక్టర్ రెడ్డి ప్రసాద్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జితేంద్ర డాక్టర్ అభిజ్ఞ షేక్ ఖాజావలి డిప్యూటీ డెమో తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లా- కలెక్టర్ కు వినతి పత్రం అందించిన బీసీవై పార్టీ నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.



భారత చైతన్య యువజన పార్టీ (బీసీవై) వ్యవస్థాపక అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ పిలుపు మేరకు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. సింహ గర్జన వేదికగా పార్టీ ప్రతిపాదించిన 5 కీలక డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.. అనంతరం ప్రెస్ మీట్ కార్యక్రమంలో పాల్గొని ఈ 5 డిమాండ్ లు వెంటనే అమలు చేయాలని ప్రభుత్వానికి చేయమని కలెక్టర్ .కి వినతి పత్రం సమర్పించామన్నారు. కానీ పక్షం లో అధ్యక్షులు రామచంద్ర యాదవ్ .తో కలిసి ఏప్రిల్ 11వ తేదీన విజయవాడ నడి బొడ్డున ఆమరణ దీక్ష కు సిద్ధం అని పేర్కొన్నారు

ఎజెండా: 1. బీసీ రక్షణ చట్టం అమలు, 2. రాజధాని ప్రాంతంలో బీసీలకు 1000 ఎకరాల భూమి కేటాయింపు. 3. బీసీ కులాల కార్పోరేషన్లకు నిధులు. 4. సమగ్ర కుల గణన 5. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలు, చట్టసభల్లో బీసీలకు 44% రిజర్వేషన్లు

ముందుగా బీసీ సంఘర్షణ సమితి గౌరవాధ్యక్షులు బుసగాని గాని లక్ష్మయ్య యాదవ్ సమక్షంలో డి బి ఆర్ రోడ్డులో వున్న “బీపీ మండల్” విగ్రహానికి పూలమాల వేసి అక్కడ నుండి జిల్లా కన్వీనర్ వంకా రమణయ్య తో కలిసి కలెక్టర్ ఆఫీస్ వద్దకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పార్టీ కో కన్వీనర్ తంబళ్లపల్లె సురేష్ యాదవ్.. రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కాటూరు సుధాకర్.. స్టేట్ యూత్ కన్వీనర్ పూల ప్రేమ్ కుమార్.. లీగల్ అడ్వైజర్ పూల ప్రేమ్ కుమార్.. మహిళా నాయకురాలు దేవరాల కృష్ణవేణి యాదవ్.. పూల వెంకటాద్రి..



కొత్తకోట శ్రీను యాదవ్.. యువ నాయకులు విక్రమ్ యాదవ్ .. విజయ్.. శ్రీకాళహస్తి నియోజకవర్గం నుండి గోళ్ళ సురేష్.. చిర్రి రామచంద్రయ్య. కే వి బి పురం మండలం.జి పరంధామయ్య . రైల్వే కోడూరు నియోజకవర్గం నుండి సల్లకంచు రామకృష్ణ యాదవ్.. మొద్దునేని విజయ్. సూళ్లూరుపేట నియోజకవర్గం నుండి. రాజ. వెంకటగిరి నియోజకవర్గం నాయకులు, చాట మునిరాజ యాదవ్.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

మంగళవారం 24 మార్చి 2025

# పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి

- ఆరుగురు జూదరులను అరెస్టు చేసిన పాలసముద్రం పోలీసులు
- మొత్తం విలువ రూ. 4,55,680 సొత్తును స్వాధీనం



ప్రజాభూమి ప్రతినిధి, చిత్తూరు

చిత్తూరు జిల్లాలో పేకాట/జూదము ఆడుట పైన చిత్తూరు జిల్లా ఎస్.పి తుషార్ డూడి, ఐపిఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు నేతృత్వంలో విస్తృతంగా దాడులు నిర్వహించడం జరుగుచున్నది. ఈ కార్యచరణలో భాగంగా రాబడిన సమాచారం మేరకు కార్వేటినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ హనుమంతప్ప మరియు పాలసముద్రం పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ కె.రాజశేఖర్, ఎస్సార్ .పురం సబ్-ఇన్స్పెక్టర్ వి.సుమన్ మరియు సిబ్బందితో కలసి 23.03.2026 వ తేది ఉదయము సుమారు 3.30 గంటలకు, బలిజకండ్రిగ హరిజనవాడ గ్రామానికి సమీపములోని పల్లిపట్టు-షోలింగర్ రోడ్డులో ధర్మరాజుల గుడికి సుమారు 500 మీటర్లు దూరములో వున్న అడవిలో ఒక మైదాన ప్రాంతములో చార్జర్ లైట్ వెలుతురులో జూదము ఆడుతున్న వ్యక్తులపై రైడ్ చేసి పారిపోతున్న జూదరులను వెంటాడి ఆరుగురిని పట్టుకోగా, ఎనిమిది మంది చీకటిలో అడవిలో దూరి పారిపోయారు. పట్టుబడిన వారి వద్ద నుండి రూ 55,680/-లు డబ్బులు, మూడు లక్షలు విలువైన ఐదు మోటార్ సైకిల్, ఒక లక్ష రూపాయలు విలువ చేసే తొమ్మిది మొబైలు ఫోనులు, 3 పేక కట్టలు స్వాధీనం చేసుకున్నట్లు పాలసముద్రం ఎస్.ఐ గారు తెలిపినారు. సదరు ముద్దాయిలను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన కార్వేటినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ హనుమంతప్ప, పాలసముద్రం పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ ఖ. రాజశేఖర్, ూ.=.పురం సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ ఎ. సుమన్ మరియు సిబ్బందిని ఎస్పీ గారు అభినందిచడమైనది.

**అరెస్ట్ అయిన ముద్దాయి వివరములు:**

1. .గోవిందా, వయస్సు 50 సంలు, తండ్రి లేట్ గంగాధర్, డోర్ నేం.633, నగర్, వెంకట్ స్కూల్ దగ్గర, దొడ్డ కళ్లసంద్ర, బెంగళూరు సౌత్, కర్ణాటక రాష్ట్రం, స్వగ్రామం ధామనేరి గ్రామం, =.ఖ. పేట పోస్టు, తిరువళ్లూర్ జిల్లా, తమిళనాడు రాష్ట్రం. 2. చీ.నరసింహన్, వయస్సు 38 సం.లు, తండ్రి లేట్ నాగరాజ్, డోర్ నేం.3/129, మేళండ స్ట్రీట్, పల్లకున్నత్తూర్ గ్రామం, కున్నత్తూర్ పోస్టు, షోలింగర్ తాలూక, రాణిపేట జిల్లా, తమిళనాడు రాష్ట్రం. 3. వీ. రామన్, వయస్సు 28 సం.లు, తండ్రి మునస్వామి, డోర్ నేం.019, బిగ్ స్ట్రీట్, కండిగై గ్రామం, క్రిష్ణసముద్రం పోస్టు, తిరుత్తణి తాలూక, తిరువళ్లూర్ జిల్లా, తమిళనాడు రాష్ట్రం. 4. జ. ఆరుల్ దాస్, వయస్సు 49 సం.లు, తండ్రి లేట్ చెంగలరాయన్, డోర్ నేం.2/87, క్రిష్ణన్ కోయిల్ స్ట్రీట్, కండిగై గ్రామం, వంగనూర్ పోస్టు, పేట తాలూక, తిరువళ్లూర్ జిల్లా, తమిళనాడు రాష్ట్రం.5.జు. శివరాజ్, వయస్సు 35 సం.లు, తండ్రి ఎలుమలై, డోర్ నేం.2/345, క్రిష్ణన్ కోయిల్ స్ట్రీట్, కండిగై గ్రామం, వంగనూర్ పోస్టు, పేట తాలూక, తిరువళ్లూర్ జిల్లా, తమిళనాడు రాష్ట్రం. 6. వీ. క్రిష్ణన్, వయస్సు 56 సం.లు, తండ్రి లేట్ మణి, డోర్ నేం.1321, పిల్లయార్ కోయిల్ స్ట్రీట్, సింగసముద్రం గ్రామం, వంగనూర్ పోస్టు, ఆర్కెపేట తాలూక, తిరువళ్లూర్ జిల్లా, తమిళనాడు రాష్ట్రం.

పరారీ లో ఉన్న నిందితులు:1. మునస్వామి ఏ బోతు, మోహినీ పురం గ్రామము, అమ్మియార్ కుప్పం పోస్టు, ఆర్కెపేట తాలూక, తిరువళ్లూర్ జిల్లా, తమిళనాడు రాష్ట్రం. 2. ఆర్మూఘం , తండ్రి లేట్ గోవిందయ్య, బలిజకండ్రిగ హరిజనవాడ గ్రామము, క్రిష్ణాజిమ్మపురం పంచాయతి, పాలసముద్రం మండల, చిత్తూరు జిల్లా. 3. ఆర్మూఘం, తండ్రి లేట్ సుందరమూర్తి, బలిజకండ్రిగ హరిజనవాడ గ్రామము, క్రిష్ణాజిమ్మపురం పంచాయతి, పాలసముద్రం మండల, చిత్తూరు జిల్లా. 4. పాండియన్, కరీం కండిగై గ్రామం, కేజీ.కండిగై పోస్ట్, తమిళనాడు రాష్ట్రం. 5. ఉలగనాథన్, రాజానగర్ మోటూరు గ్రామం, ఆర్కె.పేట తాలూక, తిరువళ్లూర్ జిల్లా, తమిళనాడు రాష్ట్రం. 6.వాసు, పల్లిపట్టు, తిరువళ్లూర్ జిల్లా, తమిళనాడు రాష్ట్రం. 7.మధుబాబు, పల్లిపట్టు, తిరువళ్లూర్ జిల్లా, తమిళనాడు రాష్ట్రం. 8.సంతోష్ కుమార్, శానతూర్ కుప్పం గ్రామం, ఆర్కెపేట తాలూక, తిరువళ్లూర్ జిల్లా, తమిళనాడు రాష్ట్రం. పాలసముద్రం మండలం పరిది లో ఎవరైనా పేకాట, కాక్ ఫైట్ వంటి జూదం ఆడిన, నిర్వహించిన వారిపైన చట్ట పరమైన చర్యలు తీసుకొనబడును. అంతే కాక వారిపైన గత నేరచరిత్రను బట్టి పీడి యాక్ట్ నమోదుచేయడం జరుగుతుందని పాలసముద్రం ఎస్.ఐ హెచ్చరించారు.

## సీఐ తిమ్మయ్య.. ఎస్సై హరిప్రసాద్ పర్యవేక్షణలో ప్రశాంతంగా పదో తరగతి గణిత పరీక్షలు





ప్రజా భూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ:

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన పదో తరగతి గణితశాస్త్ర పరీక్షలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. పరీక్షల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. సీఐ పర్యవేక్షణలో పరీక్షా కేంద్రం వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి, అనుమతి లేని వ్యక్తులను పరీక్ష కేంద్ర పరిసరాలకు అనుమతించలేదు. పరీక్షా కేంద్రం చుట్టుప్రక్కల విద్యార్థులు ఎలాంటి భయాందోళనలు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు పోలీసులు అనుకూల వాతావరణం కల్పించారు. పరీక్ష ప్రారంభానికి ముందే విద్యార్థులను కేంద్రంలోకి అనుమతించి, హాల్ టికెట్లు, గుర్తింపు పత్రాలను అధికారులు పరిశీలించారు. పరీక్షా గదుల్లో క్రమశిక్షణతో కూర్చోబెట్టి, నిబంధనలు పాటించేలా పర్యవేక్షించారు. విద్యాశాఖ అధికారులు, పర్యవేక్షకులు సమన్వయంతో పని చేసి పరీక్షల నిర్వహణను సజావుగా పూర్తి చేశారు. విద్యార్థులు సమయానికి హాజరై ప్రశాంతంగా పరీక్షలు రాయడం పట్ల అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు కూడా పోలీసుల భద్రతా ఏర్పాట్లను అభినందించారు. శ్రీకాళహస్తి సీఐ. స్థానిక ఎస్ ఐ. ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన చర్యలతో పదో తరగతి గణిత పరీక్షలు ఎటువంటి అంతరాయాలు లేకుండా సాఫీగా సాగినట్లు అధికారులు తెలిపారు.

## ప్రజల సమస్యలకు పరిష్కార వేదికగా "పబ్లిక్ గ్రీవిన్స్ రిడ్రెస్సల్

**ప్రజా ఫిర్యాదుల వరిష్కారంలో అలనత్వం చేయకండి.**

**ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్.పి తుషార్ డూడి, ఐపీఎస్**



ప్రజా భూమి ప్రతినిధి, చిత్తూరు

ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను



జిల్లా ఎస్.పి శ్రీ తుషార్ డూడి, ఐపీఎస్ ఆదేశించారు. "ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలి". జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా ఎస్.పి ని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్, అడ్మిన్ ఇంచార్జ్ ఎస్.ఆర్.రాజశేఖర రాజు ని మరియు డి.టి.సి. డి.ఎస్పీ శ్రీ జె.రాంబాబు గారిని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. "ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం" అని ఎస్.పి అన్నారు. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. "పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది," అని ఎస్.పి మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 28 ఫిర్యాదులు అందాయి, వాటి వివరాలు... చీటింగ్ -- 6, కుటుంబ తగాదాలు -- 5, వేధింపులు -- 1, భూ తగాదాలు -- 6, డబ్బు తగాదాలు -- 2, చిన్న గొడవలు -- 1, పోలీసు సేవలు -- 3, దారి సమస్యలు - 2, ఆస్తి తగాదాలు -- 2.

## ఎంఈఓ, ముని సుబ్రహ్మణ్యం- పాఠశాల సందర్శన -- విద్యార్థుల గణిత నైపుణ్యాలపై పరిశీలన

ప్రజా భూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని కాటూరు గ్రామంలోగల మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి, ఆవల.ముని సుబ్రహ్మణ్యం, సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల గణిత పాఠ్యాంశాలలో భాగమైన నాలుగు ప్రాథమిక క్రియలు జమ, తీసివేత, గుణకం, భాగహారంపై వారి అవగాహనను పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి ప్రశ్నలు అడిగి వారి ప్రతిభను అంచనా వేశారు. విద్యార్థులు గణితంలో మంచి ప్రతిభ కనబరిచి సమాధానాలు చెప్పడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇంకా బోధన విధానాలను మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. పాఠశాలలో బోధన, విద్యార్థుల పాల్గొనికపై సంతృప్తి వ్యక్తం చేసిన మండల విద్యాశాఖ అధికారి, విద్యా ప్రమాణాలను మరింత పెంచేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు.

## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భముగా అవగాహన ప్రచారం.....

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

టి బి. ముక్త్ భారత్ అభియాన్ 100 రోజులు టి బి అవగాహనా ప్రచారం బ్యానర్ ని జిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందరావు , జిల్లా వైద్య శాఖధికారి , జిల్లా క్షయ నివారణ అధికారి కలిసి ఆవిష్కరించడం జరిగినది, ఈ కార్యక్రమం నందు ఎం ఓ టీ సి డాక్టర్. రాజా నాయక్ , మరియు ఇతర డివిజనల్ అధికారులు పాల్గొన్నారు. ఫై కార్యక్రమం కి ముఖ్య అతిది గా డాక్టర్. రవిరాజు రిటైర్డ్ డిప్యూటీ సివిల్ సర్జన్ మరియు ఫౌండర్ అఫ్ "అడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ యూ ఎస్ ఏ.ద్వారా ఫై కార్యక్రమం ఉద్దేశించి లక్ష రూపాయలు విరాళము ఇవ్వడం జరిగినది.

## ఐ డి ఆర్ ఎఫ్ ఫండ్ నుండి 1 లక్ష రూపాయల చెక్కును బాధిత కుటుంబానికి అందజేసిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపిఎస్



ప్రజా భూమి ప్రతినిధి, చిత్తూరు

చిత్తూరు జిల్లా తాలూకా పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ 03-03-26 న అనారోగ్యంతో మరణించిన ఏఎస్ఐ మనోహరన్ సతీమణి భారతికి సోమవారం ఐ డి ఆర్ ఎఫ్ ఫండ్ నుండి 1 లక్ష రూపాయల చెక్కును చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపిఎస్ జిల్లా సాయుధ దళం కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ బాదిత కుటుంబానికి భరోసా ఇస్తూ, పోలీస్ డిపార్టుమెంట్ తరఫున వారికి అన్ని విధాల సహాయం అందిస్తామని తెలిపారు. అదనంగా, మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అందించే అన్ని న్యాయమైన సౌకర్యాలు, ఫలితాలు కూడా సమర్థవంతంగా పొందేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

## తిరుచానూరులో భక్తులకు ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ కు అమ్మవారి భక్తుడు మునిరామిరెడ్డి వినతి**

ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి కలెక్టరేట్



తిరుచానూరులో అమలులో ఉన్న పార్కింగ్ వ్యవస్థ కారణంగా స్థానికులు,భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానిక అమ్మవారి భక్తుడు,హిందూ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు మునిరామిరెడ్డి తెలిపారు. ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకుని భక్తులకు ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాలని ఆయన జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్థానికులు మరియు హిందూ సంఘాల ప్రతినిధులతో కలిసి మునిరామిరెడ్డి ఈ వినతిని అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గోవిందరావు, జిల్లా పంచాయతీ అధికారిణి సుశీలా దేవి స్పందిస్తూ, తిరుచానూరు పార్కింగ్ సమస్యపై టీటీడీ అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని ,పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని ,అధికారులకు ఆదేశాలు అందించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మునిరామిరెడ్డి మాట్లాడుతూ, సుదూర ప్రాంతాల నుంచి లక్షలాది భక్తులు తిరుచానూరుకు చేరుకుంటారని, వారి ద్వారా టీటీడీ మరియు పంచాయతీకి గణనీయమైన ఆదాయం వస్తున్నప్పటికీ,భక్తులకు,సౌకర్యాలు అవసరమైన పార్కింగ్ సదుపాయాలు లేకపోవడం విచారకరమని అన్నారు. టిటిడి స్థలాలైనా,తోలప్ప గార్డెన్,తిరు మాడ వీధులు, 4 నంబర్ గెట్ వద్ద ఉన్న టీటీడీ స్థలంలో పార్కింగ్ చేసినా కూడా, పంచాయతీ టెండర్ దారులు ఫీజు వసూలు చేయడం విడ్డూరం అని,టిటిడి కూడా ఈ విషయం పట్టించుకోవడం లేదని,సరైన పార్కింగ్ స్థలాలు లేక అమ్మవారు ఊరేగే తిరుమాడ వీధులలో,రోడ్లపై నిలిపివేయాల్సి రావడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా పెరుగుతున్నాయని తెలిపారు. పెళ్ళిళ్ళ సీజన్ లో వాహనదారులు నరకం అనుభవిస్తున్నారు.పవిత్ర క్షేత్రానికి వచ్చే భక్తులు ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కోవడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రధాన డిమాండ్లు: పార్కింగ్ వ్యవస్థపై టీటీడీతో కలిసి సమగ్ర విచారణ చేపట్టాలి. తిరు మాడ వీధులలో పూర్తిగా పార్కింగ్ నిషేధించి,శాశ్వత పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలి. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. భక్తులకు ఉచిత పార్కింగ్ సౌకర్యం వెంటనే కల్పించాలి. జిల్లా పరిపాలన ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకుని భక్తులకు, స్థానికులకు ఉపశమనం కల్పించాలని మునిరామిరెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో స్థానికులు, హిందూ సంఘాల ప్రతినిధులు,పొన్నా రవి కుమార్,కొత్తూరు గిరీష్,చక్రధర్,సుధాకర్ చౌదరి,బాబు రాజేంద్ర ,రమణ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ తో స్ఫూర్తితో గంజాయి, మాదక ద్రవ్యాలను దూరంగా ఉందాం- డ్రగ్స్ వ్యతిరేకంగా ఉద్యమం చేద్దాం

ప్రజా భూమీ ప్రతినిధి, తిరుపతి

భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ 95వ వర్ధంతి సందర్భంగా తిరుపతిలో ఉండే ఎంజీఎం ఉన్నత పాఠశాల నందు భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులందరూ డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.. వ్యతిరేకంగా ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎస్ జయచంద్ర ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి సాయి లక్ష్మి ఎంజీఎం స్కూల్ ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, హేమాద్రి బాబు రామానాయుడు స్కూల్ హెడ్మాస్టర్, ఫిజికల్ డైరెక్టర్ పివిజయ్ కుమారి, డివైఎఫ్ఐ నాయకులు అజయ్ కుమార్ ఆయన విగ్రహానికి పూలమాలసి ఘనంగా నివాళులర్పించాడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ దేశం కోసం పోరాడాడని ఆయన ఆశయ సాధన కోసం యువతరం నడుంబిగించి పోరాడాలని పిలుపునిచ్చారు ఈ దేశంలో తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట ఉండడానికి ఇల్లు కావాలని అట్లాంటి సమాజం కోసం పెద్ద ఎత్తున యువతరం పోరాడాలని పిలుపునిచ్చారు... భగత్ సింగ్ తన చివరి శ్వాస వరకు అధ్యయనం ఊపిరితో జీవించాడు త్యాగం సాహసం రెండు రకాలని అంటూ ఉరికొమ్మని ముద్దాడిన అమరజీవి భగత్ సింగ్.. తన ప్రాణం ఉన్నంతవరకు ప్రజల కోసం పని చేయడం అత్యధిక త్యాగంగా ఉన్నదని చెప్పడం ఆయన నమ్రతకు వాస్తవికతకు నిదర్శనం తనను తీస్తారని తెలిసిన తర్వాత కూడా పుస్తకాలు ఆపకుండా చదవడం కాదు పలానా గ్రంథాలయంలో పలానా పుస్తకం దొరుకుతుందని తెచ్చి పెట్టమని మిత్రులకు ఉత్తరం రాయడం చూస్తే ఆయన వ్యక్తిత్వం ఎంత దృఢమైనదో అర్థమవుతుంది.. నేడు ఆయన ఆశయ సాధన కోసం నేటి యువతరం పోరాడాలని పిలుపునిచ్చారు ఈ దేశంలో యువత మత్తు పదార్థాలకు బానిసగా మారిపోతుంది డ్రగ్స్ గంజాయి మత్తులో జోగుతున్నారు. వాటిని అరికట్టాల్సినటువంటి పాలకులు వాటితో సొమ్ము చేసుకున్న పరిస్థితులు మనం చూస్తున్నాం. నేటి పౌరులే దేశ పట్టుకొమ్మలు అని మహనీయులు పిలుపునిచ్చారు అలాంటి యువతరం నేడు మత్తుకు బానిస అయిపోయి మారిపోతున్నది దీనివలన యవ్వనం కోల్పోయి సమాజ విద్రోహులుగా తయారవుతున్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి మాఫియా ఆగడాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాలను అరికట్టి ఆరోగ్యకరమైన సమాజం కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు. అనాడు స్వాతంత్ర్య సంగ్రామంలో దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో యువత పని చేయాలని కోరారు. గంజాయి ఉత్పత్తిని నివారించడంలో ఎక్కడో వైఫల్యం ఉందని అన్నారు. విచ్చలవిడిగా ఇతర రాష్ట్రాల నుంచి వస్తుందని దీని అడ్డుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్, గంజాయి రహిత సమాజం కోసం అందరం ఐక్యంగా నిలబడుదాం రండి అని పిలుపునిచ్చారు. వివిధ రాజకీయ పార్టీలో ఉండే డ్రగ్స్, గంజాయి మాఫియా ముఠాలను అన్ని రాజకీయ పార్టీలు బహిష్కరించాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్, గంజాయి మాఫియాకు నాయకుల అండ ఉందని అర్థం అవుతుందన్నారు, కొంతమంది పోలీసుల సైతం ఫిర్యాదు చేసిన





## సామాజిక న్యాయం కోసం దొమ్మేటి వెంకటరెడ్డి సేవలు చిరస్మరణీయం.

**దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకల్లో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శామ్యూల్ అరవింద్**

ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు :

సామాజిక న్యాయం కోసం శెట్టిబలిజ జాతీయ పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి సేవలు చిరస్మరణీయమని తిరుపతి జిల్లా సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శామ్యూల్ అరవింద్ అన్నారు.సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగము ఆధ్వర్యంలో దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శామ్యూల్ అరవింద్ మాట్లాడుతూ సమానత్వం, స్వాభిమానం కోసం పోరాడిన మహనీయుడని ఆయన కొనియాడారు.ప్రస్తుత తరాలు ఆయన ఆదర్శాలను అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. శెట్టిబలిజ సమాజ అభ్యున్నతికి దొమ్మేటి వెంకటరెడ్డి చేసిన సేవలు అపారం అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ హరిప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాలకు విద్యా,సామాజిక చైతన్యం కల్పించడంలో ఆయన చూపిన దార్శనికత ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. విద్యా ప్రాధాన్యతను గుర్తించి పాఠశాలలు, గ్రంథాలయాలు స్థాపించడం ద్వారా సమాజంలో అవగాహన పెంపొందించడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని స్పష్టం చేశారు.అంతకు మునుపు శెట్టిబలిజ జాతి పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి చిత్రపటానికి అధ్యాపకులతో కలిసి ప్రిన్సిపాల్ సామ్యూల్ అరవింద్ మ్యూల్ పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు హన్స,ఎస్ హరిప్రసాద్, మురళీమోహన్,వెంకటేశులు,ఎం హరిప్రసాద్,రవి శంకర్,ఈశ్వరయ్య పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## మాజీ వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డిని, మండల యూత్ ప్రెసిడెంట్ మనోజ్ రాయల్ ని పరామర్శించిన ఎమ్మెల్యే పులివర్తి నాని



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలంలో రోడ్డు ప్రమాదాల్లో గాయపడ్డ టిడిపి నాయకులను వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించిన ఎమ్మెల్యే పులివర్తి నాని . మండలంలోని నెన్నూరు , పి.వి.పురం గ్రామాలకు చెందిన మాజీ వైస్ ఎంపీపీ టిడిపి సీనియర్ నాయకుడు మధుసూదన్ రెడ్డిని మరియు టిడిపి మండల యూత్ ఉపాధ్యక్షుడు మనోజ్ రాయల్ ని మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యే నాని పరామర్శించారు. వారి ఇళ్లకు వెళ్లి గాయపడ్డ వారిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ జనార్దన్ చౌదరి, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## చెంగారెడ్డి మృతికి చెవిరెడ్డి లక్ష్మీ నివాళులు

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి



చంద్రగిరి మండలం గంగుడుపల్లికి చెందిన వైఎస్ఆర్ సీపీ నేత కామసాని బంటు చెంగారెడ్డి ఆకస్మికంగా మృతి చెందారు. ఆ విషయం తెలుసుకున్న రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ ఆయన పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.



# ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా కూటమి పాలన

### అభివృద్ధి, సంక్షేమం చూసే టీడీపీ వైపు వైసీపీ శ్రేణుల చూపు

### వెంకటాచలం మండలం గుడ్లూరువారిపాళేనికి చెందిన 37 మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరిక.

ప్రజా భూమి ప్రతినిధి: వెంకటాచలం




నెల్లూరు వేదాయపాళెం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ కండువాలు కప్పి ఆత్మీయ ఆహ్వానం పలికిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. ఈపూరు మురళీరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన వారిలో అద్దంకి వెంకట రమణయ్య, బండి గోవిందు, అద్దంకి శ్రీనివాసులు, అద్దంకి కృష్ణయ్య, వెంపులూరు వెంకట శేషయ్య, అలపాక మస్తానయ్య, అద్దంకి చిన్న చెంగయ్య, కతారి ఏడుకొండలు, ముడి కొండయ్య తదితరులు...కూటమి పాలనలో



జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం చూసి టీడీపీలో చేరుతున్న వారికి ఆత్మీయ స్వాగతం పలుకుతున్నాం. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. రెండేళ్ల పాలనలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టాం. వైసీపీ పాలనలో పనులు చేయకుండానే బిల్లులు చేసుకుని ఇరిగేషన్ వ్యవస్థను భ్రష్టుపట్టించారు. ఇప్పుడు ప్రతి పనిని రైతుల భాగస్వామ్యంలో పారదర్శకంగా చేసి కాలువలకు పూర్వ వైభవం తెస్తున్నాం. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తున్నాం. చరిత్రలో నిలిచిపోయేలా సంక్షేమ పథకాల అమలు జరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో సర్వేపల్లి నియోజకవర్గం భూకుంభకోణాలకు నెలవుగా మారింది. మా ప్రభుత్వం వచ్చాక భూఅక్రమాలకు అడ్డుకట్ట వేసి ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రయత్నిస్తున్నాం. రామదాసుకండ్రిగ, కొమ్మలపూడి, మరుపూరు, సూరాయపాళెం తదితర గ్రామాల్లో కోట్ల విలువ చూసే భూములను బినామీ పేర్లతో కొల్లగొట్టారు. ఆ భూములను కాపాడే ప్రయత్నం చేస్తుంటే కోర్టు స్టేలతో అడ్డుతగులుతున్నారు. అన్నింటిని అధిగమించి ప్రభుత్వ భూములను కాపాడి నిరుపేదలకు చెందేలా కృషి చేస్తున్నాం. మేం ఎట్టి పరిస్థితుల్లో అలాంటి పొరపాట్లు చేయం..ఎవరైనా అలాంటి ప్రయత్నాలు చేస్తే ఉపేక్షించబోం. టీడీపీలో చేరిన వారిని పాత కార్యకర్తలతో సమానంగా చూసుకుంటాం.

# పులివెందుల ప్రజలను వీడని గ్యాస్ కష్టాలు

### వేకువజామునే గ్యాస్ ఏజెన్సీ వద్ద బారులు తీరిన ప్రజలు - హోటల్స్ పై అధికారుల దాడులు...56 సిలిండర్ల పట్టివేత

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల ప్రజలకు గ్యాస్ కష్టాలు వీడడం లేదు. ప్రజలకు యుద్ధం వల్ల గ్యాస్ కష్టాలు ఒక ఎత్తు అయితే, గ్యాస్ ఏజెన్సీల చేతివాటం వలన గ్యాస్ దొరకడం పోవడం మరొక ఎత్తు అని వచ్చిన సిలిండర్ లను బ్లాక్ మార్కెట్ లో విక్రయిస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. మా ప్రమేయం లేకుండా వారే బుక్ చేస్తూ, బుక్ అయిన సిలిండర్ డెలివరీ అయినట్లు గ్యాస్ తీసుకున్నట్టు మెసేజ్లు కూడా వస్తున్నాయని గ్యాస్ ఏజెన్సీ వద్దకు వెళ్లి గ్యాస్ డెలివరీ అయింది తమ సిలిండర్ తమకు ఇవ్వండి అని ప్రశ్నిస్తే రేపు రాపో అని నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇది ఇలా ఉంటే గ్యాస్ కోసం సామాన్య ప్రజలు గ్యాస్ ఏజెన్సీల వద్ద బార్లు తీరి వెయిట్ చేస్తుండగా, హోటల్ యజమానులుకు మాత్రం గ్యాస్ ఏజెన్సీ లు హోటల్ వద్దకే వంట గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు.. ఇది ఇలా ఉంటే గ్యాస్ గోడౌన్ వద్ద ప్రజలు ఎండ వేడిమిని తట్టుకోలేక గ్యాస్ ఖాళీ సిలిండర్లను లైన్ లో ఉంచి చెట్టు కింద సేద తీర్చుకుంటున్నారు. వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ అధికారులు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని చెబుతున్నప్పటికీ గ్యాస్ ఏజెన్సీలు



నిర్లక్ష్యంతో వహిస్తున్నారని ఏమి ఏర్పాట్లు చేయడం లేదని, కనీసం తాగునీటి సౌకర్యం కూడా కల్పించడం లేదని వినియోగదారులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సామాన్య ప్రజలకు వంట గ్యాస్ భారం కాకుండా అందేలా చూడాలని పలువురు కోరుతున్నారు

**హోటల్లు, డాబాలపై ఎన్ఫోర్స్మెంట్ అధికారుల దాడులు .. 60 సిలిండర్లు స్వాధీనం**

గ్యాస్ సిలిండర్లు బ్లాక్ మార్కెట్లో హోటళ్లకు తరలి వెళ్తున్నాయని సమాచారం అందుకున్న ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహశీల్దార్ సుధీర్, పట్టణం లోని హోటళ్లపై, దాబాలపై సోమవారం దాడులు నిర్వహించారు.ఈ దాడులలో 56 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో గ్యాస్ కొరత ఎక్కువగా ఉండడంతో హోటల్లో డాబాలలో కమర్షియల్ సిలిండర్లు వాడుతున్నట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించామని, దాడులు వరుసగా కొనసాగిస్తామని హోటల్లో వంట గ్యాస్ సిలిండర్లు ఉపయోగిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హోటల్ యజమానులను హెచ్చరించారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాభూమి,పులివెందుల



పేదల అందాల్సిన రేషన్ బియ్యాన్ని కొంతమంది అక్రమార్కులు కదిరికి తరలిస్తుండగా ఈ విషయా న్ని తెలుసుకున్న ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహశీల్దార్ సుధీర్ కదిరి రోడ్డుకు వెళ్లి ఆటోలో వెళ్తున్న 11 మూటలు రేషన్ బియ్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేసి గోడౌన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమార్కులు కదిరికి తరలిస్తున్నారన్న సమాచారం రావడంతో ఆటోను పట్టుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఈ ఆటోలో 6 క్వింటాల బియ్యం (11 మూటలు) ఉన్నట్లు ఆయన తెలిపారు. పేదలకు అందాల్సిన బియ్యాన్ని ఎవరైనా సరే బయటి ప్రాంతాలకు తరలిస్తూ ఉంటే వెంటనే మాకు సమాచారాన్ని ఇవ్వాలన్నారు. అలాంటి వారిపై కేసు నమోదు చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరుగుతుందన్నారు. పట్టుకున్న బియ్యాన్ని పంచనామా నిమిత్తం గోదాంకు తరలించినట్టు ఆయన తెలిపారు.

# జస్వంత్ రెడ్డి ఆచూకీ కనుగొని, కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంపై తక్షణ చర్యలు తీసుకోవాలని

### జాయింట్ కలెక్టర్ గోవిందరాజులుకి వినతి

### - విద్యార్థి సంఘం నేతలు

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి

తిరుపతి మల్లంగుంటలో ఉన్న గీతం జూనియర్ కాలేజీలో మొదటి సంవత్సరం (ఇంటర్ ఫస్ట్ ఇయర్) చదువుతున్న జస్వంత్ రెడ్డి అనే విద్యార్థి ఈ నెల 11వ తారీఖున కాలేజీ హాస్టల్ నుండి కనిపించకుండా పోయాడు. ఇంతవరకు ఆ అబ్బాయిని ఆచూకీ కనిపెట్టలేనందున వైయస్సార్ ఎస్ యు, ఎన్ ఎల్ ఎస్ ఏ, ఎన్ ఎస్ యు ఐ, ఓ బి సి విద్యార్థి సంఘం, బి సి యువజన, జి జె ఎస్, విద్యార్థి సంఘ నేతలు. మరియు అబ్బాయి తల్లిదండ్రులు తో కలిసి ఈరోజు జాయింట్ కలెక్టర్ గోవిందరాజులు గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థు సంఘం నేతలు మాట్లాడుతూ సుమారు రెండు వారాలు అయినా ఆ విద్యార్థి ఆచూకీ ఇప్పటివరకు తెలియకపోవడం ఇలాంటి సున్నితమైన, ప్రాణాలకు సంబంధించిన ఘటన జరిగినప్పటికీ, కళాశాల యాజమాన్యం వెంటనే సరైన చర్యలు చేపట్టలేదు. కనిపించకుండా పోయిన విద్యార్థిని కళాశాల యాజమాన్యం కనిపెట్టకుండా మరియు పోలీసులకు సమాచారం ఇవ్వకుండా ఆలస్యం చేశారు ఘటనను కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు.విద్యార్థి తల్లిదండ్రులకు సకాలంలో సమాచారం అందించలేదు. ఈ విధంగా కళాశాల యాజమాన్యం పూర్తి వైఫల్యం చూపించింది. తక్షణమే విద్యార్థి జస్వంత్ రెడ్డి ఆచూకీ త్వరగా కనుగొనేందుకు సంబంధిత పోలీసు, ఇతర అధికారులతో కలిసి తక్షణ చర్యలు చేపట్టాలి. కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి. అలాగే జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలు, హాస్టళ్లలో విద్యార్థుల భద్రత, హాస్టల్ పర్యవేక్షణ, మిస్సింగ్ విద్యార్థులపై తక్షణ సమాచారం ఇవ్వడం వంటి మార్గదర్శకాలు కఠినంగా అమలు అయ్యేలా తగిన ఆదేశాలు జారీ వారన్నారు. విద్యార్థి మరికొద్ది రోజుల్లో కనిపెట్టనియెడల విద్యార్థుల తల్లిదండ్రులతో కళాశాల ముట్టడిస్తామని కూడా హెచ్చరిక జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బి ఓబుల్ రెడ్డి,నేషనల్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సుందర్ రాజు, ఎన్ ఎస్ యు వై జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, జి జె ఎస్ అధ్యక్షుడు మహేంద్ర నాయక్, ఓబీసీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు విజయ్ ఉత్తరాది,బీసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, చంద్రగిరి నియోజకవర్గ అధ్యక్షుడు చెంగల్రెడ్డి, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు యశ్వంత్ రెడ్డి, రఫీ,వినోద్ కుమార్ శేషారెడ్డి భార్గవ్, చంద్రగిరి నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ సెందిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

### -ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్

### -ప్రజాదర్బార్‌లో జడ్పిటిసి లతారెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, రాష్ట్రంలో వైకాపా పార్టీని ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని, ప్రజా సమస్యల పరిష్కా రమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని జడ్పిటిసి మారెడ్డి లతారెడ్డి అన్నారు. సోమవారం ఆమె టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గం నుండి వచ్చిన ప్రజల నుండి పలు సమస్యలను సావదానంగా విని, వారిచ్చిన అర్జీలను ఆమె స్వీకరించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను విని సంబంధిత అధికారులతో శరవాణిలో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా పార్టీని నమ్మే పరిస్థితులలో ప్రజలు లేరన్నారు.ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ఎల్లప్పుడూ బీటెక్ రవి కృషి చేస్తున్నార న్నారు.పులివెందుల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే మా ప్రధాన ధ్యేయం అని ఆమె అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీలపై ఆదిరెడ్డి అప్పారావు దుర్భాషలేంటి?

### - :సూటిగా ప్రశ్నించిన మాజీ ఎంపీ మార్గాని భరత్

ప్రజాభూమి ప్రతినిధి,రాజమహేంద్రవరం:
ఎస్సీల విషయంలో రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తండ్రి, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు వ్యవహారశైలి దారుణంగా ఉందని, తాజాగా లీకైన ఆడియో కాల్ లో ఆయన మాటలు అహంకారపూరితంగా ఉన్నాయని స్థానిక మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆక్షేపించారు. గతంలోనూ ఆయనకు ఎస్సీలపై దాడులకు దిగడం, అనరాని మాటలు అన్న చరిత్ర ఉందని రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడిన మాజీ ఎంపీ మార్గాని భరత్ గుర్తు చేశారు. ఎస్సీలపై ఆదిరెడ్డి అప్పారావు అహంకారపు మాటలు:మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావుకు రాజకీయ భవిష్యత్తు ఇచ్చిన వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి. కానీ ఆయన ఆ తర్వాత తన బుద్ధి చూపించి టీడీపీలోకి ఫిరాయించాడు. ఆ తర్వాత ఆయన చాలా అహంకారంగా వ్యవహరిస్తున్నాడు. గతంలో వాలంటీర్ మహిళను ఆయన నీ అంతు చూస్తాను, ఓ పట్టు పడతానంటూ మాట్లాడిన చరిత్ర ఆయనకు ఉంది. ఆ తర్వాత పేపర్ మిల్లులో యూనియర్ లీడర్‌ను ఎలా బెదిరించాడో, బుచ్చయ్య చౌదరిని సైతం దుర్భాషలు ఆడిన వ్యక్తి ఈ పెద్ద మనిషి. ఇంకా వెలుగులోకి రాని ఘటనలు ఎన్నో ఉన్నాయి.కుటుంబ వివాదాల జోలికి మేం వెళ్లడం లేదు. ఓ ఎస్సీ సామాజిక వర్గ వ్యక్తి గురించి ఆదిరెడ్డి అప్పారావు అన్న మాటల మీదే మా అభ్యంతరం. మాల మహానాడు, మాదిగ మహానాడు గురించి కూడా లోకువగా మాట్లాడారు. ఓ మహిళని కూడా చూడకుండా బూతులు మాట్లాడుతున్నాడు. ఆ మహిళ చాలా ఓర్పు, సహనంతో మాట్లాడింది. గతంలో ఎస్సీ సామాజిక వర్గ వ్యక్తిపై మనుషులు దాడి చేశారు. స్థానిక ఈవీఎం ఎమ్మెల్యేను ఒకటే అడుగుతున్నాం. పొద్దున లేస్తే ఆయన మీ భద్రత-- మా బాధ్యత అంటాడు. ఇదేనా మీరిచ్చే భద్రత?, మీ పార్టీ ఎంపీయే డ్రగ్స్ తీసుకుని రెడ్ హ్యాండెడ్ గా దొరికిన సందర్భం ఎప్పుడూ లేదు. ఆ టైటిల్ కూడా మీకే దక్కింది. కానీ ఇక్కడ ఎమ్మెల్యే మాత్రం ‘సే నో టూ డ్రగ్స్‘ అంటున్నాడు. మీ సొంత తండ్రే ఇలా వ్యవహరిస్తున్న తీరు కనిపించడం లేదా? ఈ మధ్యే ప్రభుత్వ ఆస్పత్రిలో సెక్యూరిటీ గార్డు తల పగుల గొడితే. ఆయనకు ప్రభుత్వ ఆస్పత్రిపై నమ్మకం లేక ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లి జాయిన్ అయ్యాడు. ఇదీ ప్రభుత్వ ఆస్పత్రిని మీరు నిర్వహిస్తున్న తీరు. మీరిచ్చే పనిముట్లు తీసుకుని రజకులు ఇంకా బట్టలు ఉతుక్కుని, నాయీ బ్రహ్మణులు ఇంకా గడ్డాలు గీసుకుని, శెట్టి బలిజలు అయితే ఇంకా తాటికల్లు గీసుకోవాలా చెప్పండి. మా పిల్లలు పెద్ద పెద్ద ఉద్యోగాలు చేయాలి, వ్యాపారస్తులు కావాలి, సాఫ్ట్ వేర్ కంపెనీలు పెట్టుకోవాలని, అగ్రవర్ణాలతో పోటీ పడాలని ఆలోచిస్తున్నాం. తాము జనాభా దామాషా ప్రకారం రాజకీయాల్లో వాటా రావాలని భావిస్తుంటే నారా లోకేష్, చంద్రబాబు ఇలా మాట్లాడడం దారుణమని మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆక్షేపించారు.

# సమాజంలో సమానత్వం, విద్యాభివృద్ధి, మానవత్వ విలువలను పెంపొందించేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు దొమ్మేటి వెంకటరెడ్డి

### - జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్

ప్రజా భూమి ప్రతినిధి, చిత్తూరు



ప్రముఖ సంఘ సంస్కర్త, దాత శ్రీ దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని పురస్కరించుకుని సోమవారం సాయుధ దళం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, వెంకటరెడ్డి సమాజంలోని వెనుకబడిన వర్గాల అభివృద్ధి,



విద్యా ప్రాచుర్యానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వ్యాపారవేత్తగా విదేశాలలో ఉన్నప్పటికీ, స్వదేశాభిమానంతో విద్యా రంగానికి ఆస్తులు దానం చేయడం ఆయన గొప్పతనానికి నిదర్శనమని తెలిపారు. సామాజిక సమానత్వం, కులవివక్ష నిర్మూలన, వయోజన విద్య వంటి అంశాలపై ఆయన చూపిన దృఢ సంకల్పం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎస్.ఆర్ రాజశేఖర్ రాజు, ఏ.ఆర్ అడిషనల్ ఎస్పీ దేవదాస్, డి.టి.సి డి.ఎస్పీ శ్రీ జె.రాంబాబు, ఏ.ఆర్. డి.ఎస్పీ లు చిన్ని కృష్ణ, మహబూబ్ బాష, ఆర్.ఐ లు పాల్గొని వెంకటరెడ్డి గారి చిత్ర పటానికి నివాళులు అర్పించారు.

# గుప్త నిధుల కోసం జిలేటిన్ స్టిక్స్ వాడుతున్నంగా పోలీసులు అదుపులో తీసుకున్నారు

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు



కొండచుట్టు రోడ్డులో రామాపురం డ్యాం దగ్గర కొత్త నిధులు అతవ్వుతుండగా పోలీసులు సమాచారం తెలియగానే వెంటనే అక్కడికి వెళ్లి వాళ్ళని అదుపులోకి తీసుకున్నారు సోమవారం ఉదయం సుమారు 11.30 గంటలకు రాబడిన సమాచారం మేరకు అంజూర మఠం కు సుమారు 1.5 ని.వి దూరంలో రోడ్డుకు దక్షిణం వైపు రామాపురం డ్యామ్ దగ్గర గుప్త నిధులు ఉన్నాయని గుంత తవ్వుతూ అక్కడ పెద్ద బండరాయి ఉండడంతో తొట్టంబేడు మండలం, తంగెళ్ళపల్లి గ్రామానికి చెందిన శేఖర్ మరియు తిరుపతి కి చెందిన నాగరాజు అనే వ్యక్తి జిలేటిన్ స్టిక్స్ ను తీసుకుని వచ్చి జిలేటిన్ స్టిక్స్ తో పేల్చి ఆ బండ రాయిని పగలగొట్టి గుంత తవ్వుతుండగా శ్రీకాళహస్తి రూరల్ ఇన్స్పెక్టర్ జి. ఇబ్రహీం అయిన నేను మరియు నా సిబ్బందితో సదరు శేఖరు మరియు తిరుపతి కి చెందిన నాగరాజు అనే వ్యక్తుల్ని అరెస్ట్ చేసి వారి దగ్గర నుండి 20 జిలేటిన్ స్టిక్స్ , బ్యాటరీ మరియు వైర్లను స్వాధీనం చేసుకోవడం అయినది. మరియు వారి పైన కేసు నమోదు చేసి విచారణ చేయడము జరుగుతున్నది.

# కరకంబాడి పంచాయతీలో పన్ను బకాయిదారులపై , డిప్యూటీ ఎంపీడీవో హెచ్చరిక!

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



మండల పరిధిలోని కరకంబాడి గ్రామ పంచాయతీలో ఇంటి పన్ను మరియు నీటి పన్ను బకాయిల వసూళ్లపై అధికారులు దృష్టి సారించారు. సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడిన డిప్యూటీ ఎంపీడీవో ప్రభు రావు, పన్నులు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.కరకంబాడి పంచాయతీలో దాదాపు 2,699 అసెస్‌మెంట్లకు సంబంధించి పన్నులు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన తెలిపారు.ముఖ్యంగా తారకరామ నగర్ వంటి ప్రాంతాల్లో గతంలో ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేసిన సుమారు 6,000 ఇళ్లలో, చాలా మంది షెడ్లు నిర్మించుకుని అసెస్‌మెంట్లు చేయించుకున్నారని, అయితే ఇప్పుడు వారు అందుబాటులో లేకపోవడం వల్ల వసూళ్లు క్లిష్టంగా మారాయని పేర్కొన్నారు.నివాసం లేని లేదా శిథిలావస్థకు చేరిన ఇళ్లను గుర్తించి, వాటి వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.గ్రామ అభివృద్ధికి సహకరిస్తూ, పన్నులను సకాలంలో చెల్లించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని ప్రభు రావు హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జ్ఞాపకార్థంగా సేవల పరంపర -- గడ్డం కుటుంబానికి ప్రజల కృతజ్ఞతలు

ప్రజా భూమి ప్రతినిధి :ఆత్మకూరు



నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలం నువ్వూరుపాడు పంచాయతీ అంబేద్కర్ కాలనీలో చెందిన పాణెం పెంచలయ్య వయోభారంతో అనారోగ్యానికి గురై ఆకస్మికంగా మృతి చెందాడు. ఈ విషాద సమయంలో పాత జంగాలపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ గడ్డం విజయ భాస్కర్ రెడ్డి గత మూడేళ్లుగా నువ్వూరుపాడు పంచాయతీలో మరణించిన కుటుంబాలకు అంత్యక్రియల నిమిత్తం రూ.5,000 తక్షణ సహాయం అందించే సేవను కొనసాగిస్తూ వచ్చాడు. ఇటీవల ఆయన అకాల మరణం చెందడంతో, ఆయన జ్ఞాపకార్థంగా సోదరుడు గడ్డం శ్రీనివాసులు రెడ్డి అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ పాణెం పెంచలయ్య కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయం అందించాడు. ఈ సహాయంతో బాధిత కుటుంబానికి ఊరట లభించగా, అంబేద్కర్ కాలనీ వాసులు, కుటుంబ సభ్యులు గడ్డం శ్రీనివాసులు రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరపాటి మాల్యాద్రి, పెంచల రామయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నాయుడు పేట పట్టణంలో వాహనాల తనిఖీ

ప్రజాభూమి ప్రతినిధి-నాయుడుపేట టౌన్

తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణం సి ఎస్ తేజ కూడలి ప్రాంతంలో వాహనాలు తనిఖీ చేపట్టిన ఎస్ఐ భానుప్రసన్న. లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపే ద్విచక్ర వాహనదారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన ఎస్ఐ. ప్రధానంగా మైనర్లు పట్టణంలో ద్విచక్ర వాహనాలు



నడుపుతూ నిబంధనలు అతిక్రమిన్నున్నారని అలాంటివారు పట్టుబడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ఎస్ఐ. ప్రతి ద్విచక్ర వాహనదారుడు ప్రభుత్వ నిబంధనలను అనుసరించి సరైన పత్రాలతో వాహనాల నడిపాలని సూచించిన ఎస్ఐ భానుప్రసన్న.

# ప్రజాభూమి

జనరల్

మంగళవారం, మార్చి 24, 2026




## రైల్వే స్టేషన్‌లో రెండు లిఫ్ట్‌లు

– త్వరలో పూర్తి... ఎంపీ బాలశౌరి



మచిలీపట్నం ప్రజాభూమి

మచిలీపట్నం రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యాల మెరుగుదలకు కీలక చర్యలు తీసుకున్నారు . మచిలీపట్నం రైల్వే స్టేషన్‌లో రెండు లిఫ్ట్‌ల నిర్మాణ పనులు త్వరలో పూర్తి కానున్నాయి. రైల్వే స్టేషన్ నిర్మాణం పూర్తయి చాలాకాలం గడిచినా, లిఫ్ట్‌ల నిర్మాణం ఇంకా పూర్తి కాకపోవడంతో ప్రయాణికులు, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి ఇటీవల రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్లాట్‌ఫామ్‌ల మధ్య రాకపోకల్లో ఎదురవుతున్న సమస్యలను వివరంగా తెలియజేస్తూ, లిఫ్ట్‌లు అత్యవసరమని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయాన్ని సానుకూలంగా స్వీకరించిన రైల్వే అధికారులు, త్వరలోనే ఈ రెండు లిఫ్ట్‌ల నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఎంపీ కి తెలిపారు. ఈ నిర్ణయం అమల్లోకి వస్తే, మచిలీపట్నం రైల్వే స్టేషన్‌లో ఒక ప్లాట్‌ఫారం నుండి మరొకదానికి వెళ్లే ప్రయాణికుల కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించనుంది.

## కృష్ణా యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో అమరవీరుల స్మరణ దినోత్సవం



మచిలీపట్నం ప్రజాభూమి

కృష్ణా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలోని ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో షహీద్ దివస్ పేరిట అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా ఆర్ విజయ్ కుమారి మాట్లాడుతూ 1931 లో నిస్వార్థంగా స్వాతంత్ర పోరాటంలో ప్రజల పక్షాన పోరాడుతున్న భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు వంటి యోధులను బ్రిటిష్ ప్రభుత్వం నిరంకుశంగా ఉరి తీసిన వైనాన్ని నిరసిస్తూ ప్రతి సంవత్సరం భారతీయులందరూ అమరవీరుల దినోత్సవాన్ని ఒక సంస్మరణ దినంగా జరుపుకుంటున్నామన్న విషయాన్ని విద్యార్థులకు విశదీకరించారు... ఆ ఘటన జరిగిన సమయానికి భగత్ సింగ్ కి కేవలం 23 ఏళ్లు మాత్రమేనని, అలాంటి త్యాగధానులను ఆదర్శంగా తీసుకుని నేటి యువత అభ్యుదయ భావజాలంతో ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చెప్పారు... ఇంకా ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా పి గోపి, ఆర్ దుర్గాప్రసాద్, కె కవిత, రంగ శ్రీ ఇతర బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## దేశం కోసం పోరాడిన స్వతంత్ర సమరయోధుడు దొమ్మేటి వెంకటరెడ్డి




మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

దొమ్మేటి వెంకటరెడ్డి స్వాతంత్ర్య సంగ్రామంలో దేశం కోసం పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త, విద్యా వేత్త అని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కొనియాడారు. సోమవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో స్వాతంత్ర్య సమరయోధులు దొమ్మేటి వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దొమ్మేటి వెంకటరెడ్డి 1853 సంవత్సరం మార్చి 23వ తేదీన తూర్పుగోదావరి జిల్లా బోధనకుర్రు గ్రామంలో జన్మించారన్నారు. ఆనాడు శెట్టి బలిజలు వ్యవసాయ కూలీలుగా, కల్లుగీత కార్మికులుగా జీవనం సాగిస్తూ ఎన్నో ఇబ్బందులకు గురయ్యే వారన్నారు. ఆనాడు శెట్టిబలిజ సోదరులందరినీ సమీకరించి ఒక సంక్షేమ సంఘం గా స్థాపించారన్నారు. ఈ సంఘం ద్వారా ప్రాథమిక పాఠశాలలు, గ్రంథాలయాలు, రాత్రి పాఠశాలలు నెలకొల్పి వయోజన విద్యకు ఎంతగానో కృషి చేశారన్నారు. అంతేకాకుండా శెట్టిబలిజలతో ఓ సైన్యం తయారుచేసి భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడారన్నారు. ఆయన జయంతి రోజున ఆయన చేసిన సమాజ సేవా కార్యక్రమాలను అందరం చేసుకోవడం మన కర్తవ్యం అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో చంద్రశేఖర రావు, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, మెప్మా పిడి సాయి బాబు, డిఎస్పి లు శ్రీనివాసరావు, ధర్మేంద్ర పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు నియోజకవర్గ సమస్యలను డి.ఆర్.సిలో తెలిపిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల

ప్రజాభూమి ప్రతినిధి ప్రత్తిపాడు

కాకినాడ జిల్లా కలెక్టరేట్ లోని వివేకానంద సమావేశ మందిరంలో జిల్లా ఇంచార్జి మంత్రి పొంగూరు నారాయణ అధ్యక్షతన జరిగిన డిస్ట్రిక్ట్ రివ్యూ కమిటీ (డి ఆర్ సి ) సమావేశంలో ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా పాల్గొని నియోజకవర్గ సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సత్వరమే తన నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం తో పాటు ఇంచార్జ్ మంత్రి నారాయణ కూడా తోడ్పాటు చేయా లని కోరారు. ఈ సమావేశంలో రమణయ్యపేట,జె. అన్నవరం రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయలని ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా కోరారు. అలాగే రాబోయే వేసవిని దృష్టిలో ఉంచు కుని ఖరీఫ్ పంటకు నిరంతరాయంగా సాగునీరు అందించేందుకు కాలువల మరమ్మత్తులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలో చేపట్టిన రోడ్లు, డ్రైనేజి పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే తోపాటు కలెక్టర్, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.





ప్రతిభ కలిగిన మహిళలను

## మహిళా వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దండి : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం ప్రజాభూమి



ప్రతిభ కలిగిన మహిళలను మహిళా వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలనివారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు అన్ని విధాలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కొనుగోలుదారులు... అమ్మకందారుల సమ్మేళనం అనంతరం స్వయం సహాయ క సంఘాల మహిళ వ్యాపారవేత్తలకు మార్కె టింగ్ సౌకర్యం కల్పించే క్రమంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు మంచి మార్కెటింగ్ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. ఇందుకోసం ప్రతి మహిళా వ్యాపారవేత్తకు సంబంధించి ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను తెరిపించాలని, ఇప్పటికే 78 మందికి తెరిపించడం జరి గిందని, మిగిలిన వారందరికీ కూడా ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను తెరిపించి అందులో ఏ విధంగా ఉత్పత్తుల వివరాలు పోస్టింగ్ చేయాలో అవగాహన కల్పించాలన్నారు. డిజిటల్ మార్కెటింగ్ లో కూడా వారికి శిక్షణ ఇవ్వాలన్నారు. విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులను సంప్రదించి వారి కార్యాలయం వద్ద కూడా ఎస్ హెచ్ జి మహిళలు తయారుచేసిన ఉత్పత్తులను ప్రదర్శించేలా చూడాలన్నారు. హోటల్ సంఘాలు, యజమానులతో మాట్లాడి ఎస్ హెచ్ జి వ్యాపారవేత్తలు తయారుచేసిన పచ్చళ్ళు, ఊరగా యలు వంటి ఉత్పత్తులను అమ్ముకునే ఏర్పాటు చేయాలన్నారు. ఆవకాయ డాట్ కాం యాజమాన్యంతో కూడా మాట్లాడి ఎస్ హెచ్ జి వ్యాపారవేత్తలను అనుసంధానం చేయడంతో పాటు వారికి వచ్చిన ఆర్డర్లను ఏ విధంగా బట్వాడా చేయాలి, నాణ్యతా ప్రమా ణాలు విధిగా పాటించడంలో ఒక ప్రణాళిక ఉండేలా చూడాల న్నారు. పీఎంఈజీపి, పిఎం ఎఫ్ఎం ఈ తదితర రుణాల కోసం వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి రుణాలు మంజూరు చేసి యూనిట్లు నెలకొల్పేందుకు చొరవ చూపాలన్నారు. ఆసక్తి కలవారికి టైలరింగ్ లో శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు కూడా పి..ఫోర్ బంగారు కుటుంబాలు మార్గదర్శి ద్వారా విరాళంగా అందజేసి వివిధ రకాల గుడ్డల సంచులు తయారీకి సిద్ధం చేయాలన్నారు. సామాజిక మాధ్యమాల ను ప్రభావితం చేసే వారిని కూడా సంప్రదించి వారి ద్వారా మహిళ వ్యాపా రవేత్తల ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలు తయారుచేసిన వివిధ రకాల ఉత్పత్తులను మరింతగా ప్రోత్సహించేందుకు ఇదివరకు నిర్వహించిన విధంగా సరస్ మేళాలు ఏర్పాటు చేసేందుకు చొరవ చూపాలన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ సంయుక్త కమిషనర్ కల్పన, డిఆర్ఓ చంద్రశేఖర రావు, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, శిక్షణలో ఉన్న ఉప కలెక్టర్ నిఖిల, ఎల్డీఎం రవీంద్రారెడ్డి, డిఐసి జిఎం వెంకటరావు, జిల్లా ఉద్యాన అధికారి జే జ్యోతి, ఆహార భద్రత అధికారి గోపాలకృష్ణ, ఎన్ఐసి ఏ డి ఐ ఓ సెల్వినా తదితర అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి చర్యలు తీసుకోండి

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ను కోరిన ఏపీఎంపీఏ నాయకులు



విజయవాడ సెంట్రల్ ప్రజాభూమి ప్రతినిధి :

జర్నలిస్టుల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవడంతో పాటు నగరంలో జర్నలిస్టులకు ప్రత్యేక ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏపీ ఎంపీఏ) ప్రతినిధులు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. సోమవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నగర, జిల్లా అధ్యక్షులు తాళ్లూరి అనిల్ కుమార్, బొడ్డు విజయ్ కుమార్ అధ్యక్షతన రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాఖమూరి మల్లికార్జునరావు, రాష్ట్ర ఉపాధ్య క్షుడు యేమినేని వెంకటరమణ, రాష్ట్ర కోశా ధికారి మత్తి శ్రీకాంత్, రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి చైతన్య తో పాటు నగర, జిల్లా నాయ కులు కలెక్టర్‌ను కలిసి రెండు మెమోరాండంలను సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోనే అత్యధికంగా అక్రిడిటేషన్లను పారదర్శకంగా నిర్వహించి అందజేసినందుకు కలెక్టర్‌కు శాలువా కప్పి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ సేవలను ప్రశంసిం చారు. వినతిపత్రాల్లో ప్రధానంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్, నివాస స్థలాలు, బ్యాంకు రుణాలపై సబ్సిడీలు కల్పిం చడంతో పాటు నగరంలో జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ప్రెస్ క్లబ్ భవనం ఏర్పాటు చేయాలని స్పష్టంగా కోరారు. జర్నలిస్టులు సమావేశాలు, చర్చలు, వృత్తి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రెస్ క్లబ్ ఎంతో అవసరమని పేర్కొన్నారు. అలాగే 2026-27 ఆర్థిక సంవత్సరంలో అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులకు ప్రత్యేక రాయితీ లు కల్పించాలని సూచించారు. జిల్లాలో సుమారు 2000 మంది పైగా జర్నలిస్టులు ఉన్నప్పటికీ వారికి తగిన సదుపాయాలు అందడం లేదని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు మేలు జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర ప్రధా న కార్యదర్శి గుర్రం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు వేల్పుల ప్రశాంత్, కోటా రాజా నాయకులు శ్రీధర్, ఎన్ శ్రీనివాసరావు, ప్రభాకర్, ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు మరకాల గోపి, ప్రధాన కార్యదర్శి సూర్యప్రకాశ్, కోశాధికారి మల్లెల శ్రీనివాసరావు, మెటికల శ్రీనివాసరావు, తోట ప్రసాద్,రవి, రాంబాబు కృష్ణారెడ్డి, వైడీపీ రెడ్డి, ఎస్కే వలి, శ్రీధర్ రాజా, మల్లి సర్వేశ్వరరావు, మైలవరం నియోజకవర్గ జాయింట్ సెక్రటరీ పామర్తి సత్య, కార్యదర్శి మల్లాది తిరుపతిరావు, జిల్లా జాయింట్ సెక్రటరీ మన్నే సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు.

## బాలల సంక్షేమ పరిరక్షణకు ప్రత్యేక చర్యలు



జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

బాలల సంక్షేమం, సంరక్షణ కోసం ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటోందని, జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు బాలల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి బాలల సంక్షేమ పరిరక్షణ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు, కమిటీ సభ్యుల తో కలిసి ఆయన బాలల సంరక్షణ, బాల్యవివాహాలు, పిల్లల లైంగిక వేధింపులు, బాలల సమస్యలపై చర్చించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలల సంక్షేమం, సంరక్షణ కోసం ప్రభుత్వం పోక్సో, జువెనైల్ జస్టిస్ యాక్ట్ వంటి కఠిన చట్టాలను అమలు చేస్తోందన్నారు. జిల్లా స్థాయిలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్లు, బాలల సంక్షేమ కమిటీలు (సీడబ్ల్యూసీ), జువెనైల్ జస్టిస్ బోర్డులు (జేజేబీ) ఏర్పాటు చేసి బాలల సంక్షేమాన్ని పర్యవేక్షిస్తుందన్నారు. దీనిపై జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు, అదేవిధంగా పాఠశాలలు, కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బాల్యవివాహాల నిషేధంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వాటి వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం అందగానే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వారి పరిధిలో జరిగే బాల్య వివాహాలపై నిత్యం అప్రమత్తంగా ఉండే విధంగా గ్రామ వార్డు సచివాలయ మహిళా పోలీస్, అంగన్వాడి కార్యకర్తలు, సిబ్బందిని అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు.ఆధార్ కార్డులు లేని జిల్లాలోని 23 మంది అనాధ పిల్లలకు తక్షణమే మంజూరు చేసే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని, అందుకు అవసరమైన ధ్రువీకరణ పత్రాల కోసం సంబంధిత తహసిల్దార్లను సంప్రదించాలని సిడిపిఓ లకు సూచించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పిల్లల సంరక్షణ కేంద్రాల వద్ద నిత్యం పెట్రోలింగ్ నిర్వహించాలని, పరిసర ప్రాంతాలలో మందుబాబుల ఆగడాలు, ఇతర సమస్యలు తలెత్తినా వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. పిల్లలపై లైంగిక వేధింపులు, బాల్యవివాహాల సమాచారంపై తక్షణం స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.సమావేశంలో ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, డి ఎస్ డి ఓ ఝాన్సీ లక్ష్మి, విద్యాశాఖ ఏడి ఎం విద్యాలత, జెడ్పి సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి రవికాంత్, ప్రొటెక్షన్ ఆఫీసర్లు ప్రశాంతి, మధుబాబు, డీసీపీఓ కిషోర్, సీఐ వెంకటేశ్వర రావు, సిడిపిఓలు, డిసిపియు, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, వాసవ్య మహిళా మండలి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఎం దివ్య, సిహెచ్ ఉషారాణి, సిహెచ్ శాంతి తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి అవకాశాల అభివృద్ధి పరచడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం:బొబ్బా గోవర్ధన్

అవనిగడ్డ/ప్రజాభూమి ప్రతినిధి



యువతకు ఉద్యోగ, ఉపాధి అవకా శాలు కల్పించడమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ కృషిచేస్తుంది అని, అందులో భాగమే అంతర్జాతీయ ప్రమాణాలతో దేశం లోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ రూపకల్పన అని పార్టీ నాయకులు బొబ్బా గోవర్ధన్ అన్నారు. సోమవారం అవనిగడ్డలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గడచిన అయిదేళ్లలో అరాచక పాలన కారణంగా రాష్ట్రం నుంచి పెట్టుబడి దారులు పారిపోయే పరిస్థితి ఏర్పడిందని, అయిదేళ్ల వైసీపీ పాలనలో వాలంటీర్ ఉద్యోగాలు మినహా యువతకు దక్కింది లేదన్నారు. అరాచక పాలనకు చరమగీతం పాడుతూ రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పు మళ్లీ రాష్ట్ర పునర్వికాసానికి బాటలు వేసిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత, పవన్ కళ్యాణ్ , లోకేష్ ల చొరవతో మళ్లీ రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ మొదలైందని, దీనిని చూసి ఓర్వలేక వైసీపీ నేతలు రాష్ట్రంలో అలజడులు సృష్టిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చొరవతో అనకాపల్లి జిల్లాలో ఏర్పాటవుతున్న దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ రాష్ట్ర గతిని మార్చే ఓ గొప్ప ముందడుగు అని గోవర్ధన్ పేర్కొంటూ దాదాపుగా లక్ష మంది ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయని. ఇందుకు కారకులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు



## దొమ్మేటి వెంకటరెడ్డి.. సామాజిక చైతన్య జ్యోతి

– జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

సామాజిక చైతన్య జ్యోతి, శెట్టిబలిజ సంక్షేమ సంఘ స్థాపకులు దొమ్మేటి వెంకటరెడ్డిగారు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషిచేశారని, ఆయన అందించిన స్ఫూర్తి చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శెట్టిబలిజ సమాజానికి విద్య, ఐక్యత, గౌరవాన్ని కల్పించిన సామాజిక సంస్కర్త దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాల్గొన్నారు. అధికారులతో కలిసి దొమ్మేటి వెంకటరెడ్డి చిత్రపటాని కి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మహనీయులు దొమ్మేటి వెంకటరెడ్డి చేసిన సామాజిక సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సామాజిక సేవతో దొమ్మేటి వెంకటరెడ్డిగారు సమాజంలో తనదైన ప్రత్యేక ముద్ర వేశారన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొత్తపేట బాలికను మోసంచేసిన వ్యక్తి అరెస్ట్:సీఐ కొండలరావు

విజయవాడ సెంట్రల్ ప్రజాభూమి ప్రతినిధి :





బాలికను ప్రేమ పేరుతో శారీరకంగా వేధించి మోసం చేసిన దేవరపాటి రాజేష్ (నాని) అనే వ్యక్తిని పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. పాత రాజరాజేశ్వరి పేటకు చెందిన రాజేష్, అదే ప్రాంతానికి చెందిన బాలికను మోసం చేశాడని కుటుంబ సభ్యు లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొత్తపేట సీఐ కొండలరావు తెలిపిన వివరాల ప్రకారం, రాజేష్ ని అదుపులోకి తీసుకొని న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్ విధించారు.

## రూ.6.43 కోట్లతో గ్రామీణ వైద్య రంగ బలోపేతం

-అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

-వెంకటాపురంలో గ్రామీణ ఆరోగ్య కేంద్రానికి ఎమ్మెల్యే భూమిపూజ

ప్రజాభూమి ప్రతినిధి మోపిదేవి:

నియోజకవర్గంలో గ్రామీణ వైద్య రంగాన్ని రూ.6.43 కోట్లతో బలోపేతం చేస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్




తెలిపారు. సోమవారం మోపిదేవి మండలం వెంకటాపురంలో కేంద్ర ప్రభుత్వ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.36లక్షలతో నూతన గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 15వ ఆర్థిక సంఘ నిధులు రూ.5.04 కోట్లతో 14 నూతన గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు రూ.1.39 కోట్లతో నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న15 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలను పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య కేంద్ర స్థలదాత, మాజీ సర్పంచ్ రావి వెంకటేశ్వరరావు దంపతులను ఎమ్మెల్యే సత్కరిం చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నడకుదుటి జనని కుమారి, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, పంచాయ తీ రాజ్ శాఖ డీఈ పగడాల సురేష్, ఏఈ బొప్పన శ్రీనివాసరావు, వైద్యాధికారి డాక్టర్ నంబూరి శ్రీరామ్ సాయి, హెల్త్ సూపర్ వైజ ర్ తోట సుధాకర్, ఎంపీహెచ్ఈఓ నందం బాబూరావు, హెల్త్ విజిటర్ విజయవల్లి, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ నాగలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ రాంబాబు, ఏఎన్ఎం శైలజ, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## విజయవాడలో సందడి చేసిన రాకాస చిత్ర బృందం

విజయవాడ సెంట్రల్ ప్రజాభూమి ప్రతినిధి :

విజయవాడలో పునుగులు తిన్న సినీ నటులు రాకాస చిత్ర ప్రమోషన్స్ కోసం విజయవాడ వచ్చిన చిత్ర బృందం, బందర్ రోడ్డులో కార్ డ్రైవ్ చేస్తూ స్పెషల్ పునుగులను రుచి చూశారు. నిహారిక కొణిదెల, సంతోష్ శోభన్, నయన్ సారిక ఈ పునుగులు సూపర్గా ఉన్నాయని ప్రశంసించారు. హారర్, ఎంటర్టైన్మెంట్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం ఏప్రిల్ 3న థియేటర్లలోవిడుదల కానుంది.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

# దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలపై హర్షం..

- నారా లోకేష్ హామీ నెరవేర్చారు: మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి " పిల్లి "
- మంత్రి సుభాష్ కృషి అభినందనీయం



ప్రజాభూమి ప్రతినిధి–కాకినాడ రూరల్,
శెట్టిబలిజ సంక్షేమ సంఘ స్థాపకుడు, సామాజిక విప్లవ నాయకుడు దివంగత దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడంపై కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ శెట్టిబలిజ సంక్షేమ సంఘ స్థాపకుడు , పితామహుడు స్వర్గీయ వెంకటరెడ్డి కి ఘన నివాళులర్పించారు. ఇటీవల ప్రభుత్వం ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసి అధికారికంగా నిర్వహించడం శెట్టిబలిజ సమాజానికి చారిత్రాత్మక ఘట్టమని వారు పేర్కొన్నారు.

**పాదయాత్ర హామీ నెరవేరిన వేళ..**

యువగళం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ శెట్టిబలిజలకు ఇచ్చిన హామీని నేడు నిలబెట్టుకున్నారని పిల్లి దంపతులు కొనియాడారు. "నాడు పాదయాత్రలో మా సామాజిక వర్గ నేతలు విన్నవించిన కోరికను మన్నించి, అధికారంలోకి రాగానే జీవో విడుదల చేయడం శుభపరిణామం" అని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ త్వరితగతిన అమలు జరిగేలా ప్రత్యేక చొరవ చూపిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**ఆత్మగౌరవ జ్యోతి.. సామాజిక విప్లవం**

"శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఏర్పాటుతో బలహీన వర్గాల ఆత్మగౌరవ జ్యోతిని వెలిగించిన మహనీయుడు దొమ్మేటి వెంకటరెడ్డి" అని వారు కొనియాడారు. కులవివక్ష, అంటరానితనం ప్రబలంగా ఉన్న కాలంలో విద్యే సాధికారతకు మార్గమని విశ్వసించి అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన చేసిన సామాజిక సంస్కరణలు, సమానత్వం కోసం చేసిన పోరాటం నేటికీ ప్రేరణగా నిలుస్తున్నాయని తెలిపారు.

**బర్మాలో సంక్షేమ బావుటా.. విద్యతోనే సాధికారత**

ఉపాధి కోసం బర్మా (మయన్మార్) వెళ్లిన శెట్టిబలిజల కష్టాలను చూసి చలించి, 1905లో అక్కడే శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని స్థాపించారని తెలిపారు. వలస జీవుల అభ్యున్నతికి కృషి చేస్తూ విద్యా ప్రాధాన్యతను చాటి చెప్పి రాత్రి పాఠశాలలు, గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం ద్వారా సామాజిక చైతన్యాన్ని పెంపొందించారని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల పిల్లలకు విద్య అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం ఆయన విశిష్టతగా నిలిచిందన్నారు.

**సామాజిక సేవలో చిరస్మరణీయం**

స్వాతంత్ర్యోద్యమంలోనూ ఆయన పాత్ర విశేషమని, సమాజంలోని అణగారిన వర్గాలకు అండగా నిలిచి వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడని తెలిపారు.

**ప్రభుత్వానికి కృతజ్ఞతలు**

సామాన్యులపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి అందరికీ ధైర్యాన్ని ఇచ్చిన వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహించడం ఆ సామాజికవర్గానికి దక్కిన గౌరవమని పేర్కొన్నారు. తమ చిరకాల వాంఛను నెరవేర్చినందుకు ముఖ్యమంత్రికి, నారా లోకేష్ కు మరియు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుని, సమానత్వం, విద్య, సామాజిక న్యాయం వంటి విలువలను ఆచరణలో పెట్టాలని పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు పిలుపునిచ్చారు.

# కలెక్టరేట్ లో ప్రముఖ సామాజిక సంస్కర్త దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి

## దొమ్మేటి వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా ఇంచార్జి మంత్రి నారాయణ



ప్రజాభూమి ప్రతినిధి–కాకినాడ
ప్రముఖ సంఘ సంస్కర్త దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు సోమవారం కాకినాడ కలెక్టరేట్ లోని కోర్టు హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోనసీమ ప్రాంతానికి చెందిన ప్రముఖ సామాజిక సంస్కర్త, శెట్టి బలిజ సంక్షేమ సంఘం వ్యవస్థపకులు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా కాకినాడ కలెక్టరేట్ లో ఆయన చిత్రపటానికి జిల్లా ఇంచార్జ్ మంత్రి,రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరి నారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారు చేసిన సామాజిక సేవలకు గుర్తుగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. దేశ స్వాతంత్ర్యానికి పూర్వమే సామాజిక సేవతో పాటు , శెట్టిబలిజల అభ్యున్నతికి కృషి చేసి అందరి గుండెల్లో నిలిచారన్నారు . చదువుతోనే సాధికారత అనే సత్యాన్ని , విద్య ప్రాముఖ్యతను ఆరోజుల్లోనే చాటి చెప్పారన్నారు. అదే బాటలో రాష్ట్రంలో విద్యాభివృద్ధికి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబు ఎంతో కృషి చేస్తున్నారన్నారు.రాష్ట్రంలో ఇప్పటికే 14,000 మంది ఉపాధ్య నియామకాలు చేయగా, కొత్తగా మరోమారు డి ఎస్ సి ప్రకటించారన్నారు. సామాన్యులపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి , తన వారందరికీ ధైర్యాన్ని ఇచ్చిన ధీశాలి దొమ్మేటి వెంకటరెడ్డి అని పేర్కొన్నారు. ఈ జయంతి వేడుకల వేళ ఆయనను స్మరించుకుని , స్ఫూర్తి పొందుదామన్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డికి ప్రభుత్వ విప్ లు దాట్ల సుబ్బరాజు, యనమల దివ్య, ఎమ్మెల్సీ లు పేరాబత్తుల రాజశేఖరం,కర్రి పద్మశ్రీ, ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, నిమ్మకాయ చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్యప్రభ, సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, మాజీ ఎమ్మెల్యే లు ఎస్వీఎస్ఎన్ వర్మ, పెండెం దొరబాబు, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ,డి ఆర్ వో డి.తిప్పేనాయక్,బిసి సంక్షేమ శాఖ అధికారి జి.శ్రీనివాస్,పలువురు ప్రజాప్రతినిధులు, శెట్టిబలిజ నాయకులు నివాళులు అర్పించారు.

## ఘనంగా అంకమ్మ తల్లి కొలుపులు



ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి
ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలోని చొప్పరిమట్ల గొల్లగూడెం గ్రామంలో వెలసియున్న అంకమ్మ తల్లి కొలుపులు ఘనంగా నిర్వహించారు. గ్రామదేవతగా ప్రసిద్ధి చెందిన అంకమ్మ తల్లి భక్తులకు ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు ప్రసాదించే దైవంగా విశ్వసిస్తారు. ఈ సందర్భంగా గంప వారి కుటుంబ సభ్యులు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించగా, మహిళలు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు నీళ్ల బిందెలు, పాల బిందెలు, సారెలతో గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తూ తమ మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమం అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు.

# దొమ్మేటి ఆశయ సాధనకు కృషి చేద్దాం


- మంత్రి సుభాష్ తండ్రి సత్యం.
- కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు .
- సిఎం చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం.





ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు
శెట్టిబలిజ జాతి పితామహుడు,సామాజిక విప్లవ నాయకులు, శెట్టిబలిజ సంక్షేమ సంఘ స్థాపకులు హ దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి కాజులూరు మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. శెట్టిబలిజ సంఘ నాయకులు, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం కాజులూరు మండలం దుగ్గుదూరులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఏర్పాటుతో బలహీన వర్గాల ఆత్మగౌరవ జ్యోతి వెలిగించిన మహనీయులు దొమ్మేటి వెంకటరెడ్డి అని కీర్తించారు. ఆయన చేసిన సామాజిక సేవలకు గుర్తుగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. దొమ్మేటి వెంకటరెడ్డి దేశ స్వాతంత్ర్యానికి పూర్వమే సామాజిక సేవతో పాటు, శెట్టిబలిజల అభ్యున్నతికి కృషి చేసి అందరి గుండెల్లో నిలిచారని గుర్తు చేశారు. చదువుతోనే సాధికారత అనే సత్యాన్ని, విద్య యొక్క ప్రాముఖ్యతను ఆరోజుల్లోనే చాటి చెప్పారన్నారు. సామాన్యులపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి, తన వారందరికీ ధైర్యాన్ని ఇచ్చిన ధైర్యశాలి శ్రీ దొమ్మేటి వెంకటరెడ్డి గారని కీర్తించారు. జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. శెట్టి బలిజల జాతి గౌరవాన్ని నిలబెట్టిన శ్రీ దొమ్మేటి వెంకటరెడ్డి ఆదర్శప్రాయులన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, కూటమి పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున శెట్టిబలిజ సంగీయులు తదితరులు పాల్గొన్నారు. తొలుత దొమ్మేటి వెంకటరెడ్డి రాష్ట్ర గౌరవం కల్పించిన సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి నివాళులర్పించారు.

# పట్టణాభివృద్ధికి ప్రాధాన్యం - సమగ్ర సమీక్షలో సబ్ కలెక్టర్ వినూత్న దిశానిర్దేశం



ప్రజాభూమి ప్రతినిధి – నూజివీడు
నూజివీడు మునిసిపాలిటికి ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సబ్ కలెక్టర్ వినూత్న సోమవారం తమ కార్యాలయంలో మునిసిపల్ శాఖల పనితీరుపై సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల మెరుగుదలపై అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. మునిసిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల సంరక్షణ, పన్నుల వసూళ్లు, పట్టణ పథకాల అమలు వంటి అంశాలను విపులంగా సమీక్షించారు. ముఖ్యంగా పట్టణ పరిశుభ్రతను మరింత మెరుగుపరచడం, చెత్త సేకరణను సమర్థవంతంగా నిర్వహించడం, తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత, సమర్థత ఉండేలా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. పట్టణ సమస్యలను సమగ్రంగా గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారాలు చూపడమే లక్ష్యంగా అధికారులు కృషి చేయాలని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం మునిసిపాలిటీ ప్రధాన బాధ్యత అని సబ్ కలెక్టర్ వినూత్న స్పష్టం చేశారు.

## ఉప్పలగుప్తం సర్పంచ్ దంపతులకు గౌరవ సత్కారం



ప్రజాభూమి ప్రతినిధి–ఉప్పలగుప్తం
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం పంచాయితీ సర్పంచ్ గా అభివృద్ధిపనులు చేసి గ్రామ ప్రజలకు అందుబాటులో వుంటు గ్రామ అభివృద్ధికి కృషి చేసిన కడిమి చిన్నవరాజు పదవికాలం ముగుస్తున్నందున కృతజ్ఞత గా ఆదివారం పెద్దూరు గ్రామస్తులు చిన్నవరాజు దంపతులను ఘనంగా సన్మానించారు.తన పదవీ కాలంలో గ్రామానికి అవసరమైన మౌళిక వసతులు కల్పించారని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొంకి విజయ కుమార్. పొద్దుకు నాగేంద్రప్రసాద్. అయితా బత్తుల వెంకట్రావు. కె నాగ మునేంద్ర రావు నందిక కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి వైసిపి నేత రమణారావు ఆర్థిక సాయం

ప్రజాభూమి ప్రతినిధి–ఉప్పలగుప్తం



ఉప్పలగుప్తం పంచాయతీ బదుగువారి పేట కు చెందిన పందు సూర్య ప్రకాష్ ఇటీవల జరిగిన ప్రమాదంలో వెన్నెముకకు దెబ్బ తగిలి ఆసు పత్రిలో శస్త్ర చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటు న్నాడు.విషయం తెలుసుకున్న అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు సూర్య ప్రకాష్ కు ఆర్థిక సాయం అందించారు. సోమవారం ఫౌండేషన్ సభ్యులచే సూర్య ప్రకాష్ కు వైద్యం నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సాయం అందించిన రమణారావు కు సూర్య ప్రకాష్ అతని తండ్రి నాగరాజు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు పందు చిరంజీవి,కుంచే మోహన్,కుంచే రాజేష్,గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు నేరేడుమెల్లి శ్రీను,పరమట రాజేష్,విప్పర్తి రమేష్,పోలినాటి భీమేష్ పాల్గొన్నారు

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి



ఎన్డీయే ప్రభుత్వం రైతన్నకు ఇచ్చిన హామీ మేరకు అకౌంట్ లో డబ్బులు పడ్డాయి లేదా అన్న విషయాన్ని స్వయంగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రైతులను కలిసి వారి క్షేమాన్ని తెలుసుకుంటున్న ట్లు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. దీనిలో భాగంగా రైతన్న నీకోసం కార్యక్రమం లో భాగంగా తాళ్లపూడి లో నిర్వహించిన రైతన్న సేవలో పాల్గొని వారి బాగోగులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నామన పరమేష్, మండల టీడీపి నాయకులు సిద్దా దుర్గాప్రసాద్, గ్రామ టీడీపీ అద్యక్షులు కేదారేశ్వర్, యువగళం కాకర్ల సత్యేంద్ర, కొప్పాక కోట్నీస్, కూచిపూడి గణపతి, అన్నమరెడ్డి రమణ, బిషప్ గెడ్డం విలియమ్స్, నిరుకొండ రమేష్, మైగాపుల సంపత్, గుండు బోగుల ప్రసాద్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీమన్నారాయణీయ పారాయణంతో ఆలయంలో భక్తి వాతావరణం



ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి
ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలోని నెక్కలం గొల్లగూడెం అడ్డరోడ్లో గల శ్రీశ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం భక్తి శ్రద్ధలతో సంపూర్ణ శ్రీమన్నారాయణీయ పారాయణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విష్ణుమూర్తి కీర్తనలు, శ్లోకాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు.ఈ సందర్భంగా వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు చలవాది శైలజ కుమారి, గౌరవాధ్యక్షురాలు వైభవాని, సిహెచ్ మహాలక్ష్మి ఎం జయ, ఎం కల్పన, ఎం జ్యోతి, వాణి మరియు మండలి సభ్యులు పాల్గొని పారాయణంలో భాగమయ్యారు.

**శ్రీమన్నారాయణీయ పారాయణం అంటే:**

శ్రీమన్నారాయణీయం అనేది మహావిష్ణువు మహిమలను, అవతారాలను వివరించే పవిత్ర గ్రంథం. దీనిని పారాయణం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక శక్తి పెరుగుతాయని, ఆరోగ్యం చేకూరుతుందని భక్తులు నమ్మకం. కష్టాలు తొలగి శుభఫలితాలు కలుగుతాయని విశ్వాసం ఉంది.

## నీటినిల్వలు సంరక్షణ, బాధ్యతాయుత వినియోగం ప్రతి ఒక్కరి బాధ్యత

–ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాదు




ప్రజా భూమి ప్రతినిధి –ఏలూరు
ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఏలూరు మరియు ఏపీ కాలుష్య నివారణ బోర్డు సంయుక్తంగా సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాదు మాట్లాడుతూ, "2026 సంవత్సరానికి 'నీటి ప్రవాహం ఎక్కడో సమానత్వం అక్కడే' అనే నినాదంతో ప్రపంచ నీటి దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. సురక్షితమైన నీటి సంరక్షణ, బాధ్యతాయుత వినియోగం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.కర్మాగారాల నుండి వచ్చే వ్యర్థాలను శుద్ధి చేసి తిరిగి వినియోగించుకోవడం, చెరువులను పునరుద్ధరించడం, వర్షపు నీటిని ఇంకుడు గుంటల ద్వారా భద్రపరచడం వంటి చర్యలతో భూగర్భ జలాలను పెంచవచ్చని సూచించారు.ఏపీ కాలుష్య నివారణ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మూర్తి మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో నీటి మరియు వాతావరణ కాలుష్యం పెరుగుతోందని చెప్పారు. చెట్లను విరివిగా నాటడం, భవనాలపై పడే వర్షపు నీటిని ఇంకుడు గుంటల్లోకి మళ్లించే చర్యలు తీసుకోవడం ద్వారా నీటి కొరతను కొంతవరకు తగ్గించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి డి. రామతులసి,స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు జి. నరసింహారావు,యు. రాజారావు, స్థానిక ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.


## షాహిదీ దివాస్ సందర్భంగా 'నా దేశం నా బాధ్యత' పాదయాత్ర




ప్రజా భూమి ప్రతినిధి –ఏలూరు
మేరా యువ భారత్ – మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో "నా దేశం నా బాధ్యత" కార్యక్రమం భాగంగా షాహిదీ దివాస్‌ను ఏలూరులోని శ్రీ ఆదిత్య డిగ్రీ కాలేజ్, అగ్రహారం వద్ద సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ జి. చంద్రరావు మాట్లాడుతూ మహనీయుల జీవితాలు ఎంతో ఆదర్శప్రాయమని, అలాంటి మహనీయులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.అనంతరం జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు.కళాశాల వద్ద నుంచి ప్రారంభమైన పాదయాత్ర "నా దేశం నా బాధ్యత" నినాదాలతో మారుమోగుతూ రామకోటి ప్రాంగణం మీదుగా మెయిన్ బజార్ వరకు కొనసాగింది. షాహిదీ దివాస్ సందర్భంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్, కళాశాల సిబ్బంది అనిల్, దుర్గారావు, రాజశేఖర్, మై భారత్ వాలంటీర్ చేతన, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ముద్రబోయిన పుట్టినరోజు వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి



తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ముద్రబోయిన వెంకటేశ్వరరావు తన పుట్టినరోజు సందర్భంగా ఆగిరిపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆయనకు పలువురు నాయకులు ఘన సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకల్లో భాగం గా ఆగిరిపల్లి గ్రామానికి చెందిన బీసీ నాయకుడు కొండ మంగయ్య, శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను వెంకటేశ్వరరావుకు అందజేశారు. కార్యక్రమంలో జలసూత్రం ఏడుకొండలు, మల్లవల్లి కన్నయ్య, నల్లూరి బాబురావు, పసుమర్తి నాగమల్లేశ్వరరావు, గండికోట రంగారావు, తాళం వెంకటేశ్వరరావు, బత్తుల సామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలాగే అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై వెంకటేశ్వరరావుకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజాభూమి

జనరల్ 14

మంగళవారం 24, మార్చి 2026


## ములగలమెట్ట నివాసులకు రహదారి సమస్యపై ఆందోళన



ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం పరిధిలోని లింగంపర్తి గ్రామ శివారు ములగల మెట్ట ప్రాంత నివాసులు రహదారి సౌకర్యం లేక ఎంతో కాలము నుండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత యాభై సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో నివసిస్తున్నప్పటికీ, ఇప్పటికీ సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ ఆందోళనకు ఏలేశ్వరం మాజీ నగర పంచాయతీ చైర్మన్ అలమండ చలమయ్య మద్దతు తెలిపారు. అలాగే సీపీఐ (ఎంఎల్) మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు మాట్లాడుతూ, ప్రజలకు సరైన రహదారి కల్పించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఆందోళనకారులు ఆందోళన అనంతరం ఏలేశ్వరం తహసీల్దార్ కే.కుసరాజుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బూరెల సత్తిబాబు, కడియం శెట్టి వాసు, తొండారపు రాంబాబు, తదితరులతో పాటు ములగల మెట్ట ప్రాంత నివాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రజల దీర్ఘకాల సమస్యను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు




ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

శెట్టిబలిజ జాతిపిత, ప్రముఖ విద్యావేత్త, సామాజిక సంస్కర్త దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాలు ప్రతి ఒక్కరికీ అనుసరణీయమని కొత్తపేట టీడీపీ యువనాయకుడు బండారు సంజీవ్ పేర్కొన్నారు. సోమవారం రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండారు సంజీవ్ తో పాటు రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కేతా శ్రీనివాస్ పాల్గొని దొమ్మేటి వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండారు సంజీవ్, దొమ్మేటి వెంకటరెడ్డి శెట్టిబలిజ సామాజిక వర్గంలో ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. కోనసీమ ప్రాంతంలో విద్యాభివృద్ధి కోసం అనేక పాఠశాలలు స్థాపించి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అలాగే, దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని "రాష్ట్ర పండుగ"గా ప్రకటించిన కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లు తీసుకున్న నిర్ణయం గొప్పదని అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో ఉత్తమ సేవలకు పురస్కారం.

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం



రామచంద్రపురంలో గల ఏరియా ఆసుపత్రిలో క్షయ రోగులకు సేవలు అందించినందుకు గాను ఉత్తమ సేవా పురస్కారం దక్కింది. ఈమేరకు ఈ పురస్కారాన్ని విజయవాడలో జేడీ క్షయవ్యాధి విభాగం నుండి రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి చెందిన టీబీ సూపర్వైజర్ లీలావతి ఈ పురస్కారాన్ని అందుకున్నారు. దీంతో ఉత్తం పరిష్కారం దక్కినందుకుగాను ఏరి యా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ప్రవీణ్, రామచంద్రపురం పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు , ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకులు గొల్లపల్లి కృష్ణ, ఏరియా ఆసుపత్రి సిబ్బంది తదితరులు సందర్భంగా ప్రశంసలతో పాటు అభినందనలు తెలియజేశారు.

## ఐటీ, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ను కలిసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

రాష్ట్రంలో భారీ పారిశ్రామిక ప్రాజెక్టుల అభివృద్ధికి మరో ముందడుగు పడుతున్న నేపథ్యంలో, నక్కపల్లిలో ఏర్పాటు చేయనున్న ఆర్మలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంపై కీలక చర్చలు జరిగాయి. ఈ క్రమంలో కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్‌ను విశాఖపట్నంలోని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నక్కపల్లి లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై ఈ సందర్భంగా వారు చర్చించినట్లు సమాచారం. ఈ భారీ ప్రాజెక్టు ద్వారా ప్రాంతీయ ఆర్థికాభివృద్ధి వేగవంతం కావడంతో పాటు, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించనున్నాయని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పారిశ్రామికీకరణను మరింత బలోపేతం చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి నారా లోకేష్ ఈ సందర్భంగా స్పష్టం చేసినట్లు తెలిసింది.

# లోకేశ్ గారూ. మాకేసులు కూడా రెడ్ బుక్‌లో పెట్టండి

- కుందాలపల్లి దోషులను జైల్లో పెట్టండి..
- విదసం నేత డాక్టర్ బూసి డిమాండ్




ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

లోకేశ్ గారూ అట్రాసిటీ కేసులు కూడా రెడ్ బుక్ లో పెట్టండి.. కుందాలపల్లి కాటికెళ్ళే దళితుడి అంతిమ యాత్ర పై దాడికి తెగబడ్డ దోషులను జైల్లో పెట్టాలని విదసం (విస్తృత దళిత సంఘాల) ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు డిమాండు చేసారు. కుందాలపల్లి అట్రాసిటీ దోషులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం బాధితులు అంబేద్కర్ కోనసీమ జిల్లా దళిత సంఘాల ఛలో అమలాపురం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట రావు మాట్లాడుతూ కుల రక్కసి నీ కూకటివేళ్లతో పెకిలించాలంటే తక్షణ అరెస్టుల కఠిన శిక్షలే మందు. కుందాలపల్లి దోషులను తక్షణమే జైల్లో పెట్టాలన్నారు. 7 ఏళ్ల లోపు శిక్షా కాలం వర్తించే వ్యక్తిత్వ హననం చేసిన వారిని జైల్లో పెట్టే పోలీసులు అంతకంటే తీవ్ర మైన కుల హననం ఎస్సీలపై అట్రాసిటీ దాడులు చేసే దురహంకా రులకు స్టేషన్ బెయిల్ ఇచ్చి మర్యాదలు చేస్తున్నారని అందుకే అంబేద్కర్ స్ఫూర్తి పొందిన కోనసీమ లో కూడా పదేపదే కుల దాడులు జరుగుతున్నాయన్నారు. ఇటీవల వ్యక్తిత్వం హననం , పబ్లిక్ కు ఇబ్బంది కల్పించారన్న నెరంతో అంబటి రాంబాబు ను ప్రభుత్వం జైల్లో పెట్టిన సంగతి గుర్తు చేస్తూ అంబటి మీద పెట్టిన 126(2), 351(2) సెక్షన్లతో పాటు అట్రాసిటీ చట్టం వర్తించే కుందాలపల్లి దోషులను అరెస్టు చేయడంలో పోలీసులు ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు . బొంతు రమణ మాట్లాడుతూ ఎస్సీలపై దాడులు జరుగుతున్నప్పుడు ముఖ్య మంత్రి, ఉప ముఖ్యమంత్రి సీరియస్ గా స్పందించక పోవడం వల్లే మూకలు రెచ్చి పోయి దాడులకు తెగబడుతున్నారని విమర్శించారు.. కుందాలపల్లిని కలెక్టరు ఎస్పీసందర్శించలేదన్నారు .కొంకి రాజమణి మాట్లాడుతూ ఘటన జరిగిన 3 రోజులకు కాని కేసు కట్టకుండా పోలీసులు నిర్లక్ష్యం వహించడం చట్టరీత్యా నేరం అన్నారు.అట్రాసిటీ నిందితులనుకూడా రెడ్ బుక్ లో చేర్చాలని డిమాండ్ చేశారు.బీఎస్పీ మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రేవు తిరుపతి రావు, గిడ్ల వెంకటేశ్వర రావు, మందా సత్య నారా యణ, ఎస్ తులసి, బాబురావు, గుడివాడ ప్రసాద్, నాగరాజు, గోడి వెంకటేశ్వర రావు, సన్యాసి రావు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర ఉద్యమ కారులు భగత్ సింగ్, రాజ్గురు,సుఖదేవ్ 95 వ వర్ధంతి

ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

స్థానిక వినోద్ మిత్రా నగర్లో సి.పి.ఐ ఎం.ఎల్ వినోద్ బావే పార్టీ నాయకత్వంలో స్వాతంత్ర ఉద్యమ విప్లవకారుడు భగత్ సింగ్ 95వ వర్ధంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. విప్లవ జ్యోతి ఉరి కంబాన్ని ముద్దాడిన వీరుడు భగత్ సింగ్ అని సిపిఐ ఎంఎల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరావు అన్నారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ భగత్ సింగ్,రాజు గురు సుఖదేవ్ ల కు జోహార్ జోహార్లు అర్పిస్తూన్నారు. దేశం కోసం అతి చిన్న వయసు లో భగత్ సింగ్ బ్రిటిష్ మూక లను గడగడ లాడించి వారికీ కంటి మీద కునుకు లేకుండా చేసిన గొప్ప యువ కిషోర్ భగత్ సింగ్ అన్నారు.అతన్ని ఏదో విధంగా ఉరి తీయాలని కుట్ర పన్నిన బ్రిటిష్ తెల్లదొల్లకు సీక్రెట్ గా మద్దతు ఇచ్చిన మన మహాత్మాగాంధీ చేసిన దేశద్రోహం వ్యాఖ్యనించారు.ఆయన్ని ఒక అరాచక వ్యక్తిగా ఉద్యమానికి పనికిరాని వ్యక్తిగా తప్పుడు ప్రసారం చేసిన గాంధీ వాదులు కారణంగానే ఆయనకు ఉరి కాంభం ఎక్కించారని అన్నారు. ఆనాడు భగత్ సింగ్– రాజు గురు, సుఖదేవుల– అల్లూరి సీతారామరాజు వంటి గొప్ప వీరులు లేకపోతే ఈరోజు దేశ స్వాతంత్రం మనకు ఉండేది కాదని అన్నారు. నేటికీ మనకు నిజమైన స్వేచ్ఛ స్వాతంత్రం పూర్తిగా రాలేదనికారణంభూస్వాములు పారిశ్రామిక వేత్తలు పెట్టు బడిదారులు దోపిడి పాలకవర్గాల చేతుల్లోనేఉందన్నారు.వారి వల్ల పేద ప్రజలు మధ్యతరగతి వర్గం నలిగిపోతున్నారు.మన దేశానికి ఇంకా స్వతంత్ర యం రాలేదని సిపిఐ ఎంఎల్ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేష్



రావు అన్నారు. మన దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి నాయకులు ఆరోజు బ్రిటిష్ పాలకులకు అనుకూలంగా ఉన్న వారే అని నేటికీ మనదేశంలో నీతి నిజాయితీని మంట కలిపి విదేశీ పెట్టుబడిదారులతో కొమ్మక్కే దేశానికి నష్టం తీస్తున్నారని అన్నారు యువతరం ఆనాటి భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవుల ఆశయాలతో ఆ స్ఫూర్తితో నేటి యువతరం నడవాలని కానిపక్షంలో మనలను దేశ పాలకులు బానిస వైపు మన జీవితాలను నడిపిస్తారని నేటికీ ఓటుకు నోటుగా జరుగుతున్న దుర్మార్గపు విధానాలను ఎండగట్టాలని గణేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ పార్టీ కి చెందిన కోసిరెడ్డి గణేశ్వరరావు గునాపు సాయి కందుల వరలక్ష్మి గుమ్మడి పాదాలమ్మ గూనాపూ వరలక్ష్మి అక్కా రెడ్డి భవాని పిల్లకాంతం,వంశీ పచ్చిమళ్ళ సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామగిరి ఆలయానికి గోటి తలంబ్రాలు అందించిన కోరుకొండ భక్తులు

- గత ఆరు ఏళ్ల క్రితం శ్రీరామగిరి దేవాలయానికి గోటి తలంబ్రాలను అందించారు.
- భద్రాచల రామాలయానికి గత14 సంవత్సరాలుగా తలంబ్రాలను అందిస్తున్న కోరుకొండ భక్తులు.
- తమకువున్న రామ భక్తిని చాటుతున్న కోరుకొండకు చెందిన శ్రీ కృష్ణ చైతన్య సంఘం.

ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం

రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన మండలంలోని శ్రీరామగిరి గ్రామం వద్ద కొండపై వెలసియున్న శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణానికి సోమవారం కోరుకొండ కల్యాణ అప్పారావు బృందం స్వయంగా వచ్చి రాముల వారి గుడిలోకి వచ్చి స్వామివారిని దర్శించుకొని



గోటి తలంబ్రాలను అందజేసి వెళ్లారు. గతంలో ఆరు సంవత్సరాల క్రితం ఈ బృందం శ్రీరామగిరి దేవాలయానికి గోటి తలంబ్రాలను అందించారు, మళ్ళీ గత ఏడాది ఈ సంవత్సరం ఆలయ చైర్మెన్ పెందుర్తి సుదర్శనరావు చొరవతో కోరుకొండ కల్యాణ అప్పారావు బృందం ఈ గోటి తలంబ్రాలను వారే స్వయంగా వచ్చి అందించి వెళ్లారు. శ్రీ కృష్ణ చైతన్య సంఘం ఆధ్వర్యంలో గత14 సంవత్సరాలుగా భద్రాచల రామాలయానికి గోటి తలంబ్రాలను అందిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు కల్యాణ అప్పారావు తెలిపారు. ఈ గోటి తలంబ్రాల కోసం వరి పంటను ప్రత్యేకంగా పండించి, వాటిని మా మహిళా భక్తులతో వలిపించి తాయారు చేస్తామని అన్నారు. తలంబ్రాలకోసం మేము పండించే పంట విధానం ఎలా ఉంటుందంటే దేవతామూర్తుల వేషధారణలతో వడ్లను నాటి పంటను పండించి, వరి కోత కోసిన అనంతరం ఆ ధాన్యాన్ని ఐదు రాష్ట్రాలకు చెందిన 4 వేల మంది మహిళా భక్తులకు పంపిణీ చేశామని తెలిపారు. వారు నిష్ఠతో వొలిచిన గోటి తలంబ్రాలను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. శ్రీరామగిరి ఆలయానికి దాదాపు 15 కిలోల తలంబ్రాలను శ్రీ కృష్ణ చైతన్య సంఘం అందించినట్లు ఆలయ చైర్మెన్ పెందుర్తి సుదర్శనరావు తెలిపారు.

## నేడు ఎర్రవరం విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమత్తులు నిమిత్తం విద్యుత్ నిలుపుదల

ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

మంగళవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 2 గంటల వరకు ఎర్రవరం విద్యుత్ సబ్‌స్టేషన్లో లో ఆర్.డి .ఎస్ ఎస్ వర్కు నిమిత్తం కొరకు తిరుమలి గ్రామములో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని జగ్గంపేట విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి వీరభద్రరావు సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.ఆ గ్రామములో ఇంటి సర్వీసులకు, వ్యవసాయ బోరు సర్వీసులకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గ్రహించి డిపార్ట్మెంట్ వారికి సహకరించవలసిందిగా అయన కోరారు.

# యువత భగత్ సింగ్ అడుగుజాడల్లో పయనించాలి

### సీనియర్ జర్నలిస్ట్ ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకుడు ఎండి అధికార్

ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

యువత భగత్ సింగ్ అడుగుజాడల్లో పయనించాలని సీనియర్ జర్నలిస్ట్ ఏ పీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర నాయకులు ఎండి అధికార్ సోమవారం పిలుపు నిచ్చారు. ఈ మేరకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాకలపాటి సోమ రాజు ఆధ్వర్యంలో ఏలేశ్వరం వెంగళరావు కాలనీ లో భగత్ సింగ్ 95 వ వర్ధంతి వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.డి అధికారి మాట్లాడుతూ దేశంలోని ప్రజలకు వాక్ స్వాతంత్రమే కాకుండా, ఆర్థిక సామాజిక రాజకీయ స్వాతంత్ర్యంతో కూడిన సమానత్వం రావాలని భగత్ సింగ్ కోరుకున్నాడన్నారు. ఆయన రచనలు నేటి యువతరం అధ్యయనం చేయాలని పేర్కొన్నారు.స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న రాజగురు, సుఖదేవ్ లాంటి యువతరాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత అవినీతి రహితమైన రాజకీయాల్లోకి రావాలన్నారు. భారత స్వతంత్ర ఉద్యమంలో 23 సంవత్సరాల వయసులోనే సాయుధపడటం చేసి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదంతో యువతని




ఉత్తేజపరిచి ఉరితాన్ని ముద్దాడిన మహా మనిషి భగత్ సింగ్ అన్నారు. నేటి యువత ఆయన ఆశయాలను పూర్తిగా తీసుకొని నేడు సమాజంలో జరుగుతున్న అన్యాయ అక్రమాలపై అన్యాయాలు అక్రమాలపై పోరాటం సరుపాలని కోరారు. అలాగే సోమరాజు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సమాజంలో యువత బానిసత్వం వేపు అడుగులు వేయకుండా. పోరాటం వైపు అడుగులు వేసి పోరాటం చేయాలని సమస్యల సాధనకు అడుగులు వేయాలని అన్నారు. ప్రశ్నించేవారు లేకపోతే పాలించేవారు ఇష్ట రాజ్యాంగ వ్యవహరించి ప్రజలను బానిసత్వంలోకి నేడుతున్నారంటూ ఆయన అన్నారు. ప్రతి సమస్య సాధనకు సిపిఎం అండగా ఉంటుందన్నారు.అలాగే ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు పిల్ల రాంబాబు, గండి వెంకట్రావు ,దేగల సుబ్బయ్యమ్మ ,జామ్ యాకూబ్ ,కొల్లి సుశీల ,టీ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రావులపాలెం పంచాయతీకి ఐఎస్ఓ దిశగా కీలక అడుగు

### కేరళ ఆడిట్ బృందం పరిశీలన – రాష్ట్రంలో తొలి గ్రామపంచాయతీగా అవతరించే అవకాశం

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

కోనసీమ ముఖద్వారంగా పేరుగాంచిన రావులపాలెం గ్రామపంచాయతీ ప్రతిష్టాత్మక ఐఎస్ఓ సర్టిఫికెట్ సాధన దిశగా కీలక దశకు చేరుకుంది. ఇప్పటికే అన్ని ప్రమాణాలకు దగ్గరగా నిలిచిన ఈ పంచాయతీ, రాష్ట్రంలో ఐఎస్ఓ సర్టిఫికెట్ పొందనున్న తొలి గ్రామపంచాయతీగా గుర్తింపు పొందే అవకాశాన్ని సొంతం చేసుకుంటోంది.ఈ నేపథ్యంలో సోమవారం కేరళ రాష్ట్రానికి చెందిన ఆడిట్ బృందం రావులపాలెంను సందర్శించింది. బృంద సభ్యులు ప్రేమానంద్ సిఎం, సీలం కెఎమ్, రాష్ట్ర పంచాయతీ రాజ్ కోఆర్డినేటర్ ఇమామ్ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, పాలన విధానాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్రంలో గ్రామపంచాయతీలను ఐఎస్ఓ ప్రమాణాలకు తీసుకెళ్లే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



ఆధ్వర్యంలో ఏడాదిన్నర క్రితం ప్రత్యేక కార్యక్రమం ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఎంపిక చేసిన 56 పంచాయతీలలో నుంచి ప్రస్తుతం 24 పంచాయతీలు పోటీలో నిలిచాయి. వాటిలో రావులపాలెం కూడా ముందంజలో నిలవడం విశేషం.

**ప్రమాణాల పరంగా ముందంజ**

ఐఎస్ఓ సర్టిఫికేషన్ కోసం గ్రామంలో పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, వీధిలైట్లు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాలతో పాటు పన్నుల వసూళ్లు, రికార్డు నిర్వహణ, ప్రజా సేవల అమలు వంటి అంశాలను పరిశీలిస్తారు. సుమారు 35 వేల జనాభా కలిగిన రావులపాలెం ఈ ప్రమాణాలను సమర్థంగా అందుకోవడం ప్రత్యేకంగా నిలుస్తోంది.

**అభివృద్ధికి ఐక్యతే బలం**

నాలుగు లైన్ల జాతీయ రహదారి, ఉపాధి అవకాశాలు, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల విస్తరణ వంటి అంశాల్లో రావులపాలెం ముందంజలో ఉంది. రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి నాయకులు, ప్రజలు కలిసికట్టుగా పనిచేయడం ఈ పురోగతికి ప్రధాన కారణంగా నిలిచింది. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపడం కూడా అభివృద్ధికి దోహదపడింది.

**ఆడిట్ బృందం ప్రశంసలు**

సర్పంచ్ తాడేపల్లి నాగమణి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో గ్రామ పాలకవర్గం, అధికారులు, సిబ్బందితో బృందం చర్చించింది. అనంతరం పంచాయతీ రికార్డులను పరిశీలించిన ఆడిట్ బృందం, స్వతంత్రానికి ముందు నుంచే రికార్డులను భద్రపరిచిన తీరును ప్రశంసించింది. "స్వర్ణ పంచాయతీ" ద్వారా అందిస్తున్న పౌర సేవలు కూడా బృందాన్ని ఆకట్టుకున్నాయి. మరొక రోజు పాటు పరిశీలనలు కొనసాగించనున్న ఆడిట్ బృందం, అనంతరం తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది. ఆ నివేదిక ఆధారంగా రావులపాలెం పంచాయతీకి ఐఎస్ఓ సర్టిఫికెట్ మంజూరు చేసే అవకాశం ఉంది. మొత్తం మీద, అన్ని ప్రమాణాలను విజయవంతంగా పూర్తి చేసిన రావులపాలెం, రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచే గ్రామపంచాయతీగా నిలవబోతోంది.